Pubilshed from Tirupathi

PRGI NO : APTEL/25/A2316

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




తిరుపతి TIRUPATHI | సంపుటి : 01 | సంచిక : 249 | గురువారం | మే 28, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No : 01 | Issue No : 249 | Thursday | 28 MAY 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana


## ఆధిపత్యం కోసం అల్లర్లు..

- తన్నులాటల్లో తెలుగు తమ్ములు
- ఒకటే పార్టీ..విభిన్నమైన భావాలు.
- జెండా ఒకటే..అజెండాలే అనేకం..
- రచ్చ కెక్కిన ప్రొద్దుటూరు రాజకీయాలు..
- భగ్గుమంటున్న వర్గ విభేదాలు..
- రెండేళ్ల పాలనలో రెండు వర్గాల్లో ఆగని రచ్చలు..
- శాంతి కాముకుడికే అంతా అశాంతి ఎదురు అవుతుందా..
- తనయుడితో నే ఈ తంటాలు తప్పడం లేదా..
- ప్రతిపక్షమూ సరే స్వపక్షములో కూడా వ్యతిరేకమేనా..
- మూడు ముక్కలాటలో సైకిల్‌కు ముప్పతిప్పలేనా..
- ఇక కూటమికి కష్ట కాలం తప్పదా..
- ఉక్కు ప్రవీణ్ ఉడుం పట్టు వీడేది లేదా.
- ఎస్ఎస్ షాపింగ్ మాల్‌లో అవినీతి జరిగిందా..
- అధికారులు నిర్లక్ష్యం,అవినీతే కారణమా..
- రసకందాయంలో ప్రొద్దుటూరు రాజకీయాలు..

# పసిడిపురిలో పదవుల పందేరం..!













(రామమోహన్ రెడ్డి) : పసిడి పురిగా పేరొందిన ప్రొద్దుటూరు లో పార్టీ విభేదాలు, కుర్చీలాటలు, ఆధిపత్య పోరుతో పరువు పెన్నానదిలో కలిసి పోతుందా అంటే అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. అవినీతి అధికారుల నిర్లక్ష్యం, అలక్ష్యం అడ్డగోలు విధానాల తో ఒకే పార్టీ అందులోనూ అధికార పార్టీ నేతల మధ్య తన్నులాటలకు తాంబులాలు ఇచ్చిన చందంగా పరిస్థితి తయారు చేసారని అనడంలో సందేహం అక్కర్లేదు.ఒక సంఘటన అనేక రకాల సమస్యలకు కారణం కావడమే కాకుండా విభిన్నమైన పరిస్థితులను,ప్రతికూల వాతావరణం ఏర్పడి భవిష్యత్ పరిణామాలు మరింత దుర్లభం అయ్యే అవకాశాలు ఖచ్చితంగా తలెత్తడం ఖాయమనేది నిత్య సత్యంగా నిలుస్తుందనేది యాదార్థం. రాయలసీమ ప్రాంతం అసలే ఫ్యాక్షన్ పగలతో తడిసి ముద్దయి ఇప్పుడిప్పుడే శాంతి కపోతాలు మొలసి పెద్దదిగా అవుతున్న సందర్భంలో ప్రతి సంఘటన కూడా ఒక దుర్ఘటన కాకుండ చూడాల్సిన నైతిక బాధ్యత రాజకీయ పార్టీలతో పాటు అటు ప్రభుత్వ అధికారులపై కూడా ఉందనేది కూడా వాస్తవం.

అధికారం అనేది రాజకీయ పార్టీలకు ప్రతి ఐదు సంవత్సరాల కొక్కసారి మారుతూ ఉంటుంది.కానీ ప్రభుత్వ అధికారుల ప్రస్థానం వారి సర్వీస్ ఉన్నంత వరకు ఉంటుంది. కాబట్టి ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కూడా తన ఉద్యోగ ధర్మం లో ఎంతో కొంత నీతి నిజాయితీ అనేది పాటించాల్సిన నైతిక బాధ్యత ఎంతయిన ఉంది. ప్రబుత్వం లో ఉండే స్థానిక ఎమ్మెల్యే కావచ్చు ఇతర నేతల ఒత్తిడి ఉండచ్చు కానీ నిబంధనల సడలింపు అనేది చూసి చూడనట్లు,కనిపించి కనిపించ నట్లు, తెలిసి తెలియనట్లు ఉండాలే కానీ పూర్తి నిర్లక్ష్యం, అశ్రద్ధ ,లాభాపేక్ష ఉందనేది సామాన్య ప్రజలకు కూడా కళ్ళకు కట్టినట్లు కనపడే విధంగా ఎప్పుడయితే బహిర్గతం

2 లో..




మమతా బెనర్జీపై

## ఎఫ్ఐఆర్

కోల్ కతా : మతపరమైన మనోభావాలను దెబ్బతీశారంటూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై ఎఫ్ ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు బుధవారం తెలిపారు. న్యాయవాది రింకీ చటోపాధ్యాయ సింగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిలిగురి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో ఈ నెల 20వ తేదీన ఎఫ్ఐఆర్ నమోదు చేశామని అన్నారు.

- మిగతా 2లో..



ఇజ్రాయెల్ దాడిలో హమాస్ సైనికాధిపతి

## ఒడెహ్ మృతి

గాజా : మంగళవారం రాత్రి గాజా నగరంలోని రిమల్ ప్రాంతంపై ఇజ్రాయిల్ సైన్యం జరిపిన వైమానిక దాడిలో హమాస్ సైనికాధిపతి మొహ్మద్ ఒడెహ్ మృతి చెందారని ఇజ్రాయిల్ రక్షణ శాఖా మంత్రి ఇజ్రాయిల్ కాట్జ్ బుధవారం ధృవీకరించారు. 2023 అక్టోబర్7న ప్రారంభమై.. ఇప్పటివరకు కొనసాగుతున్న ఇజ్రాయిల్ దాడుల్లో ఇప్పటివరకు నలుగురు హమాస్ ఆర్మీ కమాండర్‌లు చనిపోయారు.

- మిగతా 2లో..

ప్రధాని మోడీతో తమిళనాడు

## సీఎం విజయ్ భేటీ

- రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి ప్రధానికి సీఎం వినతి
- పలు అంశాలపై ప్రకటన విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం



న్యూఢిల్లీ : తమిళనాడు ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్ ఢిల్లీలో తొలిసారి జరుపుతున్న అధికారిక పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సేవతీర్థ్‌లో బుధవారంనాడు కలుసు కున్నారు. ఉభయులూ 25 నిమిషాల సేపు సమావేశమయ్యారు. తమిళనాడు సీఎం విజయ్ బుధవారం ప్రధాని మోదీతో భేటీలో పలు అంశాలు చర్చించారని సమాచారం. తొలుత దిల్లీలోని తమిళనాడు భవన్‌కు చేరుకున్న విజయ్.. అనంతరం ప్రధాని కార్యాలయానికి వెళ్లి మోదీని మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం అయ్యాక ఆయన తొలిసారి ప్రధానితో సమావేశమయ్యారు. దాదాపు 25 నిమిషాలపాటు సాగిన ఈ భేటీలో.. తమిళనాడుకు సంబంధించిన పలు అంశాలపై వారు చర్చించినట్లు తెలుస్తోంది.

2 లో



రక్తచరిత్ర రాసేవాళ్లు స్వర్ణాంధ్ర చరిత్ర

## రాయలేరు

గొడ్డలి పార్టీకి గోల్ లేదు..అదొక అడ్డగోల్ బ్యాచ్

- టీడీపీ పనిచేసేది ఎన్నికల కోసం కాదు..నెక్స్ జెనరేషన్ కోసం
- జెన్ జీ, జెన్ ఆల్ఫాకు విస్తృత అవకాశాలు..అందిపుచ్చుకోండి
- రాష్ట్రాన్ని 5 ఏళ్లు విధ్వంసం చేస్తే..రెండేళ్లలో గట్టెక్కించాం
- మహానాడు సభలో టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

వివరాలు 2లో..

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : ఎన్నికల కోసం కాదు, భవిష్యత్ తరాల కోసం పనిచేస్తోన్న పార్టీ తెలుగుదేశం అని... గత పాలకులు రాష్ట్రాన్ని ధ్వంసం చేస్తే... రెండేళ్లలో రాష్ట్రాన్ని గట్టెక్కించి, వ్యవస్థలను గాడిలో పెట్టి, ఏపీ బ్రాండ్ ఇమేజ్ తిరిగి తీసుకువచ్చామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని తిరిగి నిలబెట్టేలా రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పనిచేసిందని చెప్పారు.



స్థానిక సంస్థల ఎన్నికలొస్తున్నాయ్..

## దీటుగా నిలబడాలి

వైసిపి అధినేత వైఎస్ జగన్

ప్రజాభూమి ప్రతినిధి, తాడేపల్లి : ఎపిలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి. ఈ ఎన్నికల్లో చంద్రబాబు కుట్రలను ఎదుర్కొంటూ దీటుగా నిలబడాలని వైసిపి అధినేత వైఎస్ జగన్.. పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే వైసిపి కార్యకర్తకు కచ్చితంగా తోడుగా ఉండాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి స్థానంలో వైసిపి జెండా ఎగరాలని, చంద్రబాబు వైఫల్యాలపై చర్చ జరిగేలా చూడాలని సూచించారు.

బుధవారం వైఎస్ జగన్ ఆధ్వర్యంలో తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాల యంలో కీలక సమావేశం జరిగింది. ఈ విస్తృత స్థాయి సమావేశానికి కీలక నేతలు, పార్టీ రీజనల్ కో--ఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు, ఎంపి లు, పార్లమెంట్ కో--ఆర్డినేటర్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అసెంబ్లీ కో--ఆర్డినేటర్లు హాజరయ్యారు.

2 - పేజీలో..

మహిళలకు టిడిపి

## పెద్దపీట



- పార్టీ పరంగా 33 శాతం రిజర్వేషన్లకు శ్రీకారం
- తీర్మానం ప్రతిపాదించిన వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేశ్

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : మహానాడు వేదికగా టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ సంచలన ప్రతిపాదన చేశారు. పార్టీ పరంగా 33 శాతం మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రతిపాదిస్తూ కీలక చర్చకు శ్రీకారం చుట్టారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత లోకేశ్ చేసిన ఈ ప్రతిపాదన రాష్ట్ర రాజకీయాల్లోనే కాక జాతీయస్థాయిలో కూడా ఆసక్తికర చర్చకు దారితీసింది. 2026 మహానాడును 'స్త్రీ శక్తి' థీమ్‌తో నిర్వహించాలని టీడీపీ తీసుకున్న నిర్ణయానికి ఈ ప్రతిపాదన మరింత ప్రాధాన్యాన్ని తీసుకువచ్చింది. మహిళల రాజకీయ భాగస్వామ్యాన్ని పెంచడం, నిర్ణయాత్మక స్థానాల్లో వారికి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా ఈ నిర్ణయం ఉందని నాయకులు చెబుతున్నారు.

2 పేజీలో..

నిషేధిత జంతువుల వధ, అక్రమ రవాణాపై

## కఠిన చర్యలు



- బక్రీదు సందర్భంగా చట్టాలను పాటించాలి
- జంతు హింసకు పాల్పడితే క్రిమినల్ కేసులు తప్పవు
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హెచ్చరిక

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : బక్రీదు పండుగ సందర్భంగా జంతువుల వధ, రవాణా, సంరక్షణకు సంబంధించిన ప్రభుత్వ చట్టాలు, నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని రాష్ట్ర వ్యవసాయ పశు సంవర్ధక శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా జంతువుల రవాణా, సంరక్షణ , వధకు సంబంధించి ప్రత్యేక చట్టాలు అమలులో ఉన్నాయని, ఇవి జాతీయ స్థాయిలో రూపొందించబడినప్పటికీ, అనుమతులు , నిషేధాలు రాష్ట్రానికొక విధంగా ఉంటాయని మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాంసాహార అవసరాల కోసం మేకలు, గొర్రెలు, పందులు, కోళ్లు, బాతులు, చేపలు , పునరుత్పత్తికి వినియోగించని గేదెలను మాత్రమే వధించేందుకు

2 లో



తెలంగాణలో పలుచోట్ల

## ఇడి సోదాలు

తెలంగాణ : తెలంగాణలో పలు చోట్ల ఇడి సోదాలు చేపట్టింది. హైదరాబాద్, కరీంనగర్‌లో ఇసుక, గ్రానైట్ వ్యాపారుల ఇళ్లు, కార్యాలయాల్లో ఇడి తనిఖీలు కొనసాగుతున్నాయి. నాలుగు కంపెనీలకు సంబంధించి 8 చోట్ల ఈ సోదాలు జరుగుతున్నాయి. కీలక పత్రాలను అధికారులు పరిశీలిస్తున్నారు.



ప్రభుత్వ సమాచారాన్ని ప్రజలకు మరింత

## సమర్థవంతంగా చేరవేస్తా

- ప్రతి బాధ్యత తనకు ఒక కొత్త అనుభవాన్ని నేర్పింది
- అదనపు సంచాలకులు (ఇంచార్జి) గా నియమితులైన పోతుల కిరణ్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ : అధికారులు తనకు కల్పించిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగానని, సమాచార శాఖలో నిర్వర్తించిన ప్రతి

2 లో..

ప్రజాభూమి
గురువారం, మే 28, 2026


# పసిడి పురిలో పదవుల పందేరం..!

అవుతుందో అక్కడే స్వపక్షములో విపక్షాలకు సమస్యలు సృష్టించే విస్తృతమైన అవకాశాలు పొందడానికి దారిని చూపించిన వారు అవుతారన్నది సహజం.ఇక్కడ అదే జరిగి ఒకే పార్టీ ఒకే జెండా ఒకే పాలనలో ఉంటున్న ఇరువురు నేతల మధ్య ఈర్ష ద్వేషాలు ఎక్కువై చివరికి శాంతి భద్రతల కు విఘాతం కలిగే అవకాశాలు ఏర్పడ్డాయి. ఇదంతా కేవలము ప్రభుత్వ ఉద్యోగులు తప్పిదం వల్లే ఇలా జరిగిందనేది ప్రజల్లో బాగా ప్రచారం జరుగుతోంది.

ఇదంతా ఏమిటీ ఎక్కడ ఎలా ఎందుకు 6ఎప్పుడు జరిగిందనే వివరాలలోకి వెళ్తే...కడప జిల్లా ప్రొద్దుటూరు నియోజకవర్గం మూడు దశాబ్దాల క్రితం రక్తపు మడుగులో తడిసి ముద్దవుతూ ఉండేది. అలాంటి పరిస్థితి నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి రాజకీయ ప్రస్తానం మొదలై ఎమ్మెల్యే గా గెలిచిన తరువాత నుంచి ఒక్కొక్క అడుగు వేస్తూ ఐదు పర్యాయాలలో పూర్తిగా ఫ్యాక్షన్ తుదముట్టించి ప్రొద్దుటూరు లో శాంతి కపోతాలు ఎగురవేసి ప్రశాంత వాతావరణం సృష్టించారు.ఆ తరువాత జరిగిన పరిణామాల నేపథ్యంలో వరద వర్గీయులు గా ఉన్న లింగారెడ్డి ,రాచమల్లు శివప్రసాద్ రెడ్డి లు కూడా ఎమ్మెల్యేలు అయ్యారు.అయితే గత ఎన్నికల్లో వరదకు అత్యంత సన్నిహితంగా ఉన్న మైనారిటీ నాయకుడు వివిఎస్ ముక్తియార్,ఈవీ సుధాకర్ రెడ్డి ఇంకా పలువురు ద్వితియ శ్రేణి నాయకులు దూరం కావడం,టిడిపి పార్టీలో నే మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి తనకు టికెట్





ఇవ్వకపోవడం ఇలా వివిధ కారణాలతో వరద ఓటమి చెందడం జరిగింది.ఈ నేపథ్యంలో ఉక్కు సంకల్ప దీక్ష తో అరంగేట్రం చేసి ఉక్కు ప్రవీణ్ గా తెరమీదికి వచ్చిన గత వైసీపీ ప్రభుత్వం లో ప్రొద్దుటూరు టిడిపి ఇంచార్జ్ గా సీనియర్ నాయకులుగా ఉన్న వరదను ,లింగారెడ్డి ని ప్రక్కన పెట్టి అధిష్టానంతో పూర్తి స్థాయి నేతగా ప్రొద్దుటూరు రాజకీయాలలో తవ ప్రస్థానం ప్రారంభించి చివరికి జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యే సీటు మళ్ళీ వరదకే వరించిన పార్టీ హైకమాండ్ సూచన మేరకు పార్టీ కోసం పనిచేయడం జరిగింది. అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నా నేతల మధ్య అంతర్గత కలహాలు తారాస్థాయికి చేరాయి. సాధారణంగా కూటమిలో భాగస్వామ్యం గా ఉన్న జనసేన, బీజేపీ టిడిపి నేతల మధ్య విభేదాలు వస్తున్న సంఘటనలు చూస్తూ ఉన్నాము. కానీ స్వపక్షము లోనే సమస్యలు తారాస్థాయికి చేరి రోడ్డెక్కి రాళ్లు రువ్వుకుని శాంతిభద్రతల కు విఘాతం కలిగించేంత దౌర్భాగ్య పరిస్థితి కేవలం ఒక ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలోనే చోటు చేసుకుంటున్నాయని చెప్పడం సిగ్గుపడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇది టిడిపి పార్టీ అధినాయకత్వం నిర్లక్ష్యం అశ్రద్ధ కూడా ఉందనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తోంది. ఇలా ఎందుకు అనాల్సి వస్తుందయ్యా అంటే ఇక్కడ ఈ రోజు ప్రొద్దుటూరు లో అటు ఎమ్మెల్యే వర్గీయులు ఇటు టీడీపీ నేత ప్రవీణ్ కుమార్ రెడ్డి వర్గీయుల మధ్య ఒక షాపింగ్ మాల్ అనుమతుల వ్యవవహారం లో విభేదాలు తలెత్తి ఇరువురు నేతల ఇళ్ల మధ్య ఖాకీలు కాపల ఉండాల్సిన దుస్థితి రావడం ఎంత నీచమో అర్థం చేసుకోవచ్చు. ప్రొద్దుటూరు 3 వ పట్టణ సమీపంలో నిర్మించిన ఎస్ ఎస్ షాపింగ్ మాల్ లో ఎమ్మెల్యే వరద తనయుడికి భాగస్వామ్యం ఉందని ప్రవీణ్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులకు పిర్యాదు చేయడం ఆ మేరకు అధికారులు విచారణ నిమిత్తం అక్కడికి రావడం అందులో భాగంగా ఇరువర్గాల నేతలు వారి అనుచర వర్గం ఆక్కడ రావడం ఆందోళన చేపట్టడం ఇరు వర్గాలు రాళ్లు రువ్వుకునెంత స్థాయికి పరిస్థితి వచ్చాయంటే ఒకటే ప్రభుత్వం లో ఉన్న రెండు వర్గాల మధ్య సమస్య కు కారణం అధికారులు నిర్లక్ష్య,నీతిలేని విధానాలు కాదా అన్నది స్పష్టంగా కనిపిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో అటు పార్టీ పరిస్థితి ఇటు ప్రొద్దుటూరు పరువు పెన్నానది పాలు కాక ఇంకేముందన్న ప్రశ్న ప్రజల్లో నుంచి వినిపిస్తోంది. ఇలాంటి దుస్థితి నుంచి ప్రొద్దుటూరు ను కాపాడాలని పలువురు ప్రముఖులు అటు ప్రభుత్వాన్నీ ఇటు ప్రభుత్వ అధికారులను కోరుకుంటున్నారు.

## ప్రధాని మోడీతో తమిళనాడు సిఎం విజయ్ భేటీ

తమిళనాడుకు కేంద్రం నుంచి రావాల్సిన ఆర్థిక సాయంతో పాటు పలు అంశాలు చర్చించినట్లు తెలుస్తోంది. అనంతరం ఇరువురు నేతలు కలిసిన సందర్భంగా తీసిన ఫొటోలను పీఎంవో 'ఎక్స్' వేదికగా పోస్టు చేసింది. ఇటీవల నెదర్లాండ్స్ పర్యటన సందర్భంగా 'అనైమంగళం' రాగి శాసనాలను తిరిగి భారత్‌కు రప్పించడంలో ప్రధాని మోదీ చేసిన కృషికి సీఎం విజయ్ కృతజ్ఞతలు తెలిపారని పేర్కొంటూ తమిళనాడు ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. మేకెదాటు డ్యామ్ వివాదం అంశంపైనా ప్రధానితో చర్చించినట్లు పేర్కొంది. తమిళనాడు మత్స్యకారులను శ్రీలంక నౌకాదళం అరెస్టు చేయడం, వేధించడం వంటి ఘటనలు పెరుగుతుండటంపై సీఎం ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలిపింది. ఈ ఏడాదిలోనే 12 అరెస్టులు నమోదయ్యాయని, ప్రస్తుతం 58 మంది మత్స్యకారులు శ్రీలంక నిర్బంధంలో ఉన్నారని ప్రధాని దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించింది. మత్స్యకారులను, వారి పడవలను తక్షణమే విడుదల చేయాలని శ్రీలంక ప్రభుత్వాన్ని కోరాల్సిందిగా అభ్యర్థించినట్లు పేర్కొంది. అనంతరం ఆయన నేరుగా తమిళనాడు హౌస్‌కు చేరుకోవడంతో గౌరవ వందనంతో ఆయనకు సాదర స్వాగతం లభించింది. తమిళనాడు సీఎంగా విజయ్ అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత ఢిల్లీకి రావడం ఇదే ప్రథమం. విజయ్ తన పర్యటనలో భాగంగా ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్ర మంత్రి అమిత్‌షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కూడా కలుసుకోనున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలను 10 జన్‌పథ్‌లో కలుసుకోనున్నారు. విజయ్ సమావేశం నేపథ్యంలో జన్‌పథ్ వెలుపల రాహుల్-విజయ్ పోస్టర్లు వెలిసాయి. కాగా, వామపక్షాలు, ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ పార్టీల నేతలు కూడా తమిళనాడు హౌస్‌లో విజయ్‌ను కలుసుకోనున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలొస్తున్నాయ్..
# దీటుగా నిలబడాలి

ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ .... " చంద్రబాబు ఎలాంటి కుట్రలు చేస్తాడో మన అందరికీ తెలిసిందే. స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో చంద్రబాబు అధికార దుర్వినియోగాన్ని చూశాం. పోలీసులను అడ్డుపెట్టుకుని దౌర్జన్యాలు చేయడం చూశాం. బరితెగించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. ఇన్ని ఉన్నా, స్థానిక సంస్థల ఎన్నికలను మనం ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి. చంద్రబాబు కుట్రలను ఎదుర్కొంటూ దీటుగా నిలబడాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే మన కార్యకర్తకు కచ్చితంగా తోడుగా ఉండాలి. విజయమైనా, పరాజయమైనా.. తన ఎమ్మెల్యే కేండిడేట్ తనకు అండగా ఉన్నాడు అని ప్రతి కార్యకర్తకూ కలగాలి. చంద్రబాబు కుట్రలను ఎదుర్కొంటూ అండగా నిలబడ్డారని కార్యకర్తకు అనిపించాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలకు తోడుగా ఉంటే, వాళ్లే మీకు జనరల్ ఎన్నికల్లో బలగంగా నిలబడతారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి స్థానంలో పార్టీ జెండా ఎగరాలి. ఎక్కడైనా ఏకగ్రీవం జరిగితే.. దాన్ని సీరియస్‌గా తీసుకుంటాను. అలా జరిగితే దాన్ని నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఫెయిల్యూర్‌గానే భావిస్తాను. ప్రజల్లో నిరంతరం ఎవరు ఉన్నారు ? పార్టీ కార్యక్రమాల్లో ఎవరు చురుగ్గా పాల్గొంటున్నారో, ఇప్పటికే మీకందరికీ అవగాహనకు వచ్చి ఉంటుంది. అలాంటి వారిని గుర్తించి, పోటీకి సన్నద్ధం చేయండి. స్థానిక ఎన్నికల సమయం వచ్చే సరికి, చంద్రబాబు పరిపాలనా వైఫల్యాలను వైసిపి పార్టీ గ్రామ, వార్డు స్థాయి యంత్రాంగం ద్వారా, ప్రతి ఇంటికీ ఈ బుక్‌లెట్ మెటీరియల్ ద్వారా ప్రజలను జాగృత పరచాలి. రెండేళ్లలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేశాం. కమిటీ సభ్యులు అందరికీ కూడా వెన్నుపోటు రెండేళ్లు కాపీలు అందేలా చూడండి. ఈ బుక్‌లెట్ ప్రతీ ఇంటికీ చేరేలా చూడాలి. చంద్రబాబు వైఫల్యాలపై చర్చ జరిగేలా చూడాలి. చంద్రబాబు మోసాలు, వెన్నుపోట్లపై ప్రజలు తిరగబడతారు " అని వైఎస్.జగన్ పార్టీ శ్రేణులకు సూచనలిచ్చారు.

## మమతా బెనర్జీపై ఎఫ్ఐఆర్

2025లో జరిగిన ఒక మతపరమైన కార్యక్రమానికి సంబంధించి, మరొకటి అసెంబ్లీ ఎన్నికలకు ముందు ధర్మతలాలో జరిగిన నిరసన కార్యక్రమంలో భారతదేశం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది హిందువుల మనోభావాలను, విశ్వాసాలను తీవ్రంగా దెబ్బతీశారని ఫిర్యాదులో ఆమె పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధమైనవని, రెచ్చగొట్టేవని ఆరోపించారు. ఒక నిర్దిష్ట వర్గం తలచుకుంటే కేవలం ఐదు నిమిషాల్లోనే చంపేయగలదని మమతా బెనర్జీ వ్యాఖ్యానించారని, రాజ్యాంగ బద్ధంగా సిఎం పదవిలో ఉన్న వ్యక్తి నుండి ఇటువంటి వ్యాఖ్యలు తగవని ఎఫ్ ఐఆర్ లో పేర్కొన్నారు. 351, 352, 353, 354, 356 , మరియు 299 సెక్షన్ల కింద ఎఫ్ ఐఆర్ నమోదైందని పోలీసులు తెలిపారు. తమకు ఫిర్యాదు అందిందని, నిబంధనల ప్రకారం కేసు నమోదైందని, ప్రస్తుతం దర్యాప్తు చేపడుతున్నామని సిలిగురి సీనియర్ పోలీస్ అధికారి ఒకరు స్పష్టం చేశారు.

## ఇజ్రాయెల్ దాడిలో హమాస్ సైనికాధిపతి ఒడెహ్ మృతి

మే 15న హత్యకు గురైన హమాస్ కమాండర్ ఇజ్ అల్ దిన్ అల్ హద్దాద్ స్థానంలో ఒడెహ్ బాధ్యతలు స్వీకరించారు. అయితే ఈయన బాధ్యతలు స్వీకరించిన 11 రోజులకే ఇజ్రాయిల్ దాడులు చేసి ఒడెహ్‌ని హతమార్చడం గమనార్హం. కాగా, పాలస్తీనా గ్రూపు సాయుధ విభాగమైన ఖస్సాం బ్రిగేడ్స్ అధిపతిగా అతని స్థానంలో హమాస్ మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ అయిన ఒడెహ్ నియమితులయ్యారని వార్తలొస్తున్నాయి. అయితే హమాస్ ఈ నియామకాన్ని అధికారికంగా ధృవీకరించలేదు. గాజా సిటీకి పశ్చిమాన రెమల్ ప్రాంతంలో మంగళవారం రాత్రి 9.30 గంటల సయమంలో ఇజ్రాయిల్ సైన్యం జరిపిన వైమానిక దాడుల్లో ఆరుగురు మృతి చెందారు. 20 మందికి గాయాలయ్యాయని అల్ షిఫా ఆసుపత్రి వర్గాలు మీడియాకు వెల్లడించారు. ఈద్ పండుగ సందర్భంగా రెమల్ మధ్యలో రద్దీగా ఉండే ప్రాంతంలో షాపింగ్ చేస్తున్న ప్రజల్ని లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ మూడుచోట్ల దాడులు చేసిట్లు అల్ జజీరా విలేకరి హింద్ ఖౌదరి వెల్లడించారు. ఈ దాడుల్లో భారీ విధ్వంసం జరిగిందని ఆయన తెలిపారు.

## మహిళలకు టిడిపి పెద్దపీట



మహిళా రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించే అంశంతో సంబంధం లేకుండా పార్టీ అంతర్గత వ్యవస్థలోనే 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని లోకేశ్ ప్రతిపాదించడం విశేషంగా మారింది. రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా లోకేశ్ ప్రస్తావించారు. టీడీపీ భవిష్యత్తు కార్యాచరణలో మహిళలకు మరింత ప్రాధాన్యం కల్పించేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. మహానాడు వేదికగా వచ్చిన ఈ ప్రతిపాదనపై రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చ కొనసాగుతోంది.

# రక్తచరిత్ర రాసేవాళ్లు స్వర్ణాంధ్ర చరిత్ర రాయలేరు

పాలనలో అగ్రెసివ్‌గా, ప్రోగ్రెసివ్‌గా ముందుకు వెళ్తున్నామన్నారు. మహిళల సాధికారత, రాష్ట్రానికి పెట్టుబడులు - యువతకు అవకాశాలు, ప్రతీ ఎకరానికి సాగునీరు, అద్భుత రాజధానిగా అమరావతి నిర్మాణం, పేదవారికి సైతం అత్యుత్తమ వైద్యం, అందరికీ చదువు, అసమానతలు రూపుమాపడం, స్వర్ణాంధ్రను సాధించడమే టీడీపీ లక్ష్యమని... ప్రజలు ఇచ్చిన అఖండ విజయానికి సంక్షేమం-అభివృద్ధి-సుపరిపాలనతో రుణం తీర్చుకుంటున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయం వేదికగా బుధవారం జరిగిన మహానాడు సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం సాధించిన విజయాలు, పార్టీకి దిశా నిర్దేశంతో సీఎం ప్రసంగం సాగింది. రెండు రోజుల పాటు సాగే వర్చువల్ మహానాడుకు భారీ స్పందన వచ్చింది. మహానాడు ప్రారంభ సమయంలోనే భారీగా రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. 1,864 క్లస్టర్ల నుంచి దాదాపు 2.23 లక్షల మంది మహానాడు కార్యక్రమానికి హాజరయ్యారు. వర్చ్యువల్ మీటింగ్‌పైన కార్యకర్తలు ఎంతో ఆసక్తి కనబరిచారు.

**కార్యకర్తల్లో జోష్ తగ్గలేదు :**
జై తెలుగుదేశం నినాదంతో ప్రసంగాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి... వర్చువల్ మహానాడు కారణంగా వాహనాల హోరు తగ్గిందేమో కానీ, కార్యకర్తల్లో జోష్ తగ్గలేదన్నారు. అన్ని క్లస్టర్లను అనుసంధానించి మహానాడును నిర్వహించుకుంటున్నామని, పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం కారణంగా మహానాడును ఈసారి హైబ్రీడ్ పద్ధతిలో జరుపుతున్నామని చెప్పారు. మీటింగ్ మోడల్ మారిందే తప్ప... మహానాడు విధానం మారలేదన్నారు. కూడు, గూడు, గుడ్డ నినాదంతో ఆవిర్భవించిన టీడీపీ... విజన్ పాలిటిక్స్‌కు రూపం ఇచ్చిందన్నారు. జాతీయ జెండా దేశానికి గౌరవం, పసుపు జెండా తెలుగువారికి ఆత్మ గౌరవం, ఆత్మవిశ్వాసంగా సీఎం చంద్రబాబు అభివర్ణించారు. ప్రతీ ఒక్కరికీ తెలుగుదేశం జెండా చూస్తేనే నమ్మకం, ధైర్యం, భరోసా కలుగుతుందన్నారు. నాటికి, నేటికి తెలుగుదేశం పార్టీపై ప్రజల్లో ఆదరణ మాత్రం చెక్కు చెదరలేదన్నారు. దాడులు, హింస, హత్యా రాజకీయాలు, అక్రమ కేసులు, వేధింపులు ఎదురైనా ప్రజల కోసం 45 ఏళ్లుగా టీడీపీ పోరాటం చేస్తూనే ఉందన్నారు. నరహంతకులు పీకలు కోస్తున్నా.. టీడీపీ కార్యకర్తలు తెలుగు దేశం జెండాను మాత్రం వదలకుండా అభిమానం చూపారన్నారు. చంద్రయ్య లాంటి కార్యకర్తను ప్రత్యర్థి పార్టీల వారు నరుకుతున్నా జై చంద్రబాబు, జై తెలుగుదేశం అంటూ నినదించి అమరుడయ్యారని గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తి కలకాలం నిలుస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో తనను కూడా అక్రమంగా జైల్లో పెట్టారని, లోకేష్ యువగళాన్ని అడ్డుకున్నారని, ఎంతోమంది పార్టీ నేతల్ని, కార్యకర్తలపై అన్యాయంగా కేసులు పెట్టి అరెస్టు చేశారని వివరించారు. బాధితుల్నే నిందితులుగా చేసినా ఏ టీడీపీ నాయకుడూ, కార్యకర్తా వెనకడుగు వేయలేదని కొనియాడారు. ప్రజాస్వామ్యాన్ని బతికించేందుకు 2024 ఎన్నికల్లో బీజేపీ, జనసేనతో కలిసి కూటమిగా ఏర్పడ్డామని... ప్రజలు ఆదరించి, ఆశీర్వదించారని చెప్పారు.

**మొన్నటి విజయంలో మహిళలదే కీలక పాత్ర**
'మహిళా సాధికారిత కోసం, సామాజిక, ఆర్థిక రాజకీయ గౌరవం కోసం ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. ఆస్తి హక్కు నుంచి నేడు తల్లికి వందనం వరకూ అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టింది. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించటంతో పాటు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు సాధించే వరకూ టీడీపీ వారి వెనుక నిలబడుతుంది. విద్య, ఉద్యోగం, ఉపాధికి ఆర్థికంగా మహిళలకు వెసులుబాటు ఇచ్చేలా కార్యక్రమాలు చేపడుతున్నాం. స్త్రీ శక్తి ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. దీపం 2.0 పథకం ద్వారా ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలెండర్లు ఇస్తున్నాం. గత ఏడాది లక్ష మంది మహిళల్ని ఎంట్రప్రెన్యూర్‌లుగా తీర్చిదిద్దాం. మరో 5 లక్షల మంది మహిళల్ని ఎంట్రప్రెన్యూర్లుగా మార్చేలా కార్యాచరణ చేపట్టాం. స్వయం ఏపీ పేరుతో డ్వాక్రా మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పిస్తున్నాం.మొన్నటి విజయంలో మహిళలదే కీలక పాత్ర. ప్రజా క్షేత్రంలో పోరాడి పార్టీని గెలిపించారు. అందుకే ఈ మహానాడును ఆడబిడ్డలకు అంకితం చేసేలా మహిళా మహనాడుగా ప్రకటిస్తున్నాం.' అని ముఖ్యమంత్రి అన్నారు.

**వైసీపీకి రాజధానిపై విజన్ లేదు..విషం కక్కడమే తెలుసు**
'రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి సంపద సృష్టించలేని వారికి సంక్షేమం గురించి మాట్లాడే అర్హత లేదు. వైసీపీకి రాజధానిపై ఓ విజన్ లేదు. విషం కక్కడమే తెలుసు. ప్రతిపక్షంలో అమరావతికి మద్దతన్నారు. అధికారపక్షంలో మూడు రాజధానులు అన్నారు. ఇప్పుడు ప్రతిపక్ష హోదా కూడా పోయాక మావిగన్ అంటున్నారు. వీళ్లను ఏమననాలో తెలీటం లేదు. పార్లమెంటులో చట్టం చేసినా మావిగన్ అంటూ వ్యాఖ్యలు చేస్తున్నారు. వాళ్లకు గోల్ అంటూ లేదు.... వాళ్లదో అడ్డగోలు బ్యాచ్. విశాఖలో రైల్వే జోన్ కోసం 52 ఎకరాల భూమిని కూడా గత ప్రభుత్వం ఇవ్వలేకపోయింది. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే విశాఖ రైల్వే జోన్ సాధించాం. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను తిరిగి నిలబెట్టాం, లాభాల బాట పట్టించాం. వైసీపీ ఓ బ్లఫ్ బ్యాచ్ -- ఫేక్ న్యూస్ బ్యాచ్. వాళ్లు గుంతలు పెట్టి వదిలి పోయిన రోడ్లను, మన ప్రభుత్వంలో మరమ్మత్తులు చేయటంతో పాటు కొత్త రోడ్లను నిర్మిస్తున్నాం. గత పాలకులు రూ.32 వేల కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై వేశారు. రూ.1.35 లక్షల కోట్ల మేర డిస్కమ్‌లను అప్పుల్లో ముంచారు. విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని చెప్పాం. తొలిసారి ట్రూ డౌన్ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే. గత పాలకులు 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వదిలి వెళ్తే దానిని తొలగించాం. రెవెన్యూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నాం. రికార్డులు సరిచేయడానికి 2 ఏళ్లు పట్టింది. ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేశాం. నాలా యాక్టును కూడా రద్దు చేశాం. రాజముద్రతో ఇప్పుడు పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తున్నాం. రికార్డులు ట్యాంపర్ చేయకుండా చర్యలు చేపట్టాం. పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో గ్యాస్, ఇంధన కొరత వచ్చింది. ఆక్వా ధరలు పడిపోయాయి. ఈ సంక్షోభాన్ని పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నాం. మహానాడు ఓ పసుపు పండుగ, ప్రజలకు, కార్యకర్తలకు భరోసా ఇచ్చే ఓ వేదిక. గొడ్డలి పార్టీ డైవర్ట్ చేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఎన్ని కుయుక్తులు పన్నినా టీడీపీని అడ్డుకోలేరు. పేదలకు కావాల్సింది సంక్షేమం... గొడ్డలివేట్లు కాదు. యువతకు కావాల్సింది ఉద్యోగాలు... కత్తి పోట్లు కాదు. రక్తాభిషేకాలు చేసే వారు స్వర్ణాంధ్ర చరిత్రను లిఖించలేరు. అందుకే గొడ్డలి పార్టీ నెవర్ అగైన్. వేట కొడవళ్ల నుంచి గొడ్డలి పార్టీగా మారటం వారి విధానం. ఐటీ నుంచి క్వాంటం దిశగా ఎదగటం మన విధానం... బోత్ ఆర్ నాట్ సేమ్.' అని సీఎం అన్నారు.

**క్రమశిక్షణ, కమిట్మెంట్‌తో కష్టపడే క్యాడర్**
'దేశంలో ఏ పార్టీకి లేని బలమైన కేడర్ మనకు ఉంది. క్రమశిక్షణ, కమిట్మెంట్‌తో కష్టపడే క్యాడర్ టీడీపీ సొంతం. మన బలం బలగం కేడర్. ఏదైనా పార్టీ ఫస్ట్, క్యాడర్ బెస్ట్. నాయకులను తయారు చేసే విశ్వవిద్యాలయం తెలుగు దేశం పార్టీ. ఇక్కడ చదువుకున్న, శిక్షణ పొందిన నాయకులే అన్ని చోట్లా రాణిస్తున్నారు. సోషల్ రీ ఇంజినీరింగ్ చేయటమే పార్టీ విధానం. అందరికీ అవకాశాలు కల్పించటమే పార్టీ లక్ష్యం. కార్యకర్తల సంక్షేమం కోసం రూ.160 కోట్లు ఖర్చు చేశాం. ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ కోసం కూడా ఆదుకునేలా పార్టీ చర్యలు తీసుకుంటోంది. మై హెల్త్ యాప్ ద్వారా కార్యకర్తలు, వారి కుటుంబం ఆరోగ్యం కాపాడే బాధ్యత పార్టీ తీసుకుంది. ఎథికల్, ఎకనామికల్, ఎంపవర్‌మెంట్ నినాదంతో ముందుకు వెళ్తున్నాం. పార్టీ అధినేతగా నా పార్టీ కుటుంబ సభ్యులైన కార్యకర్తల ఎంపవర్మెంట్ కోసం నిరంతరం పనిచేస్తాం. స్థానిక ఎన్నికల కోసం సిద్ధం కావాలని అందరికీ పిలుపిస్తున్నా. ఏ ఎన్నికలైనా గెలుపే ప్రజాభిప్రాయానికి కొలమానం. గెలుపే ధ్యేయంగా నేతలు, కార్యకర్తలు పనిచేయాలి, ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తూ ముందుకుసాగాలి. మనం చేసిన పని ప్రజలకు తెలియచేస్తూ వారిని ఆకట్టుకోవాలి. ఓటు నమోదు చేయించే కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలి. 'సర్'లో భాగంగా ఓట్ల నమోదు విషయంలో లీడర్లు, కేడర్ జాగ్రత్తగా ఉండాలి. మిత్ర పక్షాలతో సఖ్యతగా, సమన్వయంతో ముందుకు వెళ్దాం. 2024 ఎన్నికల్లో సాధించిన విజయం మళ్లీ రిపీట్ అయ్యేలా అందరం మమేకం అవుదాం. ఎవరూ ఇగోలకు వెళ్లొద్దని హితవు పలుకుతున్నాను. ప్రతీ నేతా జనంతో కార్యకర్తలతో మమేకం కావాలి. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ మన లక్ష్యం. మహానాడు సాక్షిగా తెలుగు జాతి కోసం పునరంకితం అవుదామని అందరికీ పిలుపునిస్తున్నాను. వచ్చిన అవకాశాలను నిలబెట్టుకోవాలని అందరికీ తెలియచేస్తున్నాను.' అని ముఖ్యమంత్రి తన ప్రసంగంలో స్పష్టం చేశారు.

## ప్రభుత్వ సమాచారాన్ని ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరవేస్తా

బాధ్యత తనకు కొత్త అనుభవాన్ని, విలువైన పాఠాలను నేర్పిందని అదనపు సంచాలకులు (ఇంచార్జి) గా నియమితులైన పోతుల కిరణ్ కుమార్ తెలిపారు. ప్రస్తుతం జాయింట్ డైరెక్టర్‌గా సేవలందిస్తున్న పి.కిరణ్ కుమార్ సేవలను గుర్తించిన ప్రభుత్వం, ఆయనకు అడిషనల్ డైరెక్టర్ (ఇంచార్జి) గా పదోన్నతి కల్పించిన నేపథ్యంలో బుధవారం విజయవాడలోని ఎన్టీఆర్ పరిపాలనా భవనంలో ఉన్న కమిషనర్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు.

**అనుభవమే నాకు పాఠం :** ఈ సందర్భంగా అదనపు సంచాలకులు (అదనపు సంచాలకులు (ఇంచార్జి) గా నియమితులైన పోతుల కిరణ్ కుమార్ మాట్లాడుతూ... సమాచార శాఖలో సుదీర్ఘకాలంగా వివిధ హోదాల్లో పనిచేయడం నాకు ఎంతో విలువైన అనుభవాన్ని ఇచ్చిందన్నారు. ప్రతి బాధ్యత నాకు కొత్త పాఠాన్ని నేర్పిందన్నారు. సహచర ఉద్యోగులు, అధికారుల సహకారం వల్లే నేను ఈ స్థాయికి చేరుకోగలిగానని కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగులందరినీ ఒక కుటుంబంగా భావించి, పరస్పర సమన్వయంతో శాఖాభివృద్ధికి పాటుపడుతానని ఆయన స్పష్టం చేశారు.

ప్రజాహితమే లక్ష్యం: ప్రభుత్వ సమాచారాన్ని మీడియా ద్వారా ప్రజలకు చేరువ చేయడంలో సమాచార శాఖ కీలక పాత్ర పోషిస్తోందని, ఈ బాధ్యతను మరింత మెరుగ్గా, అంకితభావంతో నిర్వహిస్తానని పి. కిరణ్ కుమార్ వెల్లడించారు.

**అభినందనలు తెలిపిన అధికారులు :**
అభినంధనలు తెలియజేసినవారిలో జాయింట్ డైరెక్టర్లు ఐ. సూర్యచంద్రరావు, సీఐఈ ఓ. మధుసూధన, ఆర్ఐఈ డాక్టర్ టి. నాగరాజ, డిప్యూటీ డైరెక్టర్లు పి. వెంకట్రాజ్ గౌడ్, డి. రమేశ్, అసిస్టెంట్ డైరెక్టర్లు ఏఎస్ వీరభద్రరావు, కే. నారాయణ రెడ్డి, పి. రాజశేఖర్, డాక్టర్ కె. తిరుపాలయ్య, ఎస్వీ మోహన్ రావు, గణాంక విభాగం నుంచి నాగరాజు, తదితర అధికారులు, సిబ్బంది పాల్గొని ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

## నిషేధిత జంతువుల వధ, అక్రమ రవాణాపై కఠిన చర్యలు



అనుమతి ఉందన్నారు. అయితే ఆవులు, దూడలు , ఒంటెల వధను రాష్ట్రంలో పూర్తిగా నిషేధించినట్లు స్పష్టం చేశారు. పశువులను రవాణా చేసే సమయంలో వాటికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జంతు సంరక్షణ చట్టాలకు అనుగుణంగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరిమితికి మించి వాహనాల్లో పశువులను తరలించడం, నిషేధిత జంతువులను వధించడం వంటి చర్యలు చట్టవిరుద్ధమని హెచ్చరించారు. ఎవరైనా ఆవులు, దూడలు, ఒంటెలను వధించినా లేదా నిబంధనలకు విరుద్ధంగా రవాణా చేసినా, జంతు హింస నివారణ చట్టం, ఆంధ్రప్రదేశ్ గోవధ నిషేధం , పశుసంరక్షణ చట్టం ప్రకారం కఠిన క్రిమినల్ చర్యలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు. బక్రీదు సందర్భంగా క్షేత్రస్థాయిలోని పశువైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలతో సమన్వయం చేసుకుని అనధికార పశువుల వధను అరికట్టాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ చట్టాలు, నిబంధనలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం సమీప పోలీస్ అధికారులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. జంతు సంరక్షణ, గోవధ నిషేధ చట్టాలను ప్రతి ఒక్కరూ గౌరవించి, చట్టబద్ధంగా వ్యవహరించాలని రాష్ట్ర ప్రజలకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు.

ప్రజాభూమి
ఎన్టీఆర్, కృష్ణా
గురువారం, మే 28, 2026


# ఇంటింటికీ సురక్షిత జలాలు అందించడమే లక్ష్యం : జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

## పామర్రు నియోజకవర్గంలో 'జల జీవన్ మిషన్' పనుల ఆకస్మిక తనిఖీ పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవు అధికారులకు హెచ్చరిక






ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

పామర్రు నియోజకవర్గ పరిధిలో ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ స్పష్టం చేశారు. బుధవారం ఆయన నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పర్యటించి, 'జల జీవన్ మిషన్' (JJM) కింద రూపుదిద్దుకుంటున్న తాగునీటి సరఫరా పనులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించారు.

మొవ్వ మండలం నిడుమోలు, పామర్రు మండలం జుజ్జువరం, పసుమర్రు, అలాగే పెదపారుపూడి మండలం ఎలమర్రు గ్రామాల్లో కలెక్టర్ పర్యటించి, పనుల పురోగతిపై గ్రామీణ నీటి సరఫరా విభాగం (RWS) ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షిం చారు. కలెక్టర్ పర్యటనలోని ముఖ్యాంశాలు:సమగ్ర పరిశీలన: గ్రామాల్లో ప్రస్తుతం ఎన్ని కొళాయిల ద్వారా నీటి సరఫరా జరుగుతోంది? నీటి వనరులు (సోర్సులు) ఎలా ఉన్నాయి? డిస్ట్రిబ్యూషన్ పైప్‌లైన్ల నెట్‌వర్క్ ఎలా ఉందనే అంశాలపై కలెక్టర్ స్వయంగా ఆరా తీశారు.

100% కనెక్షన్లు ఉండాలి: జల జీవన్ మిషన్ 2.0 నిబంధనల ప్రకారం... నీటి వనరు (సోర్స్), ఓవర్ హెడ్ ట్యాంక్, డిస్ట్రిబ్యూషన్ పైప్ లైన్, ఇంటింటికీ కొళాయి కనెక్షన్ వంటి మౌలిక సదుపాయాలు పక్కాగా ఉండాలని ఆదేశిం చారు. గ్రామాల్లో నూటికి నూరు శాతం ఇళ్లకు కనెక్షన్లు అందేలా చూడాలన్నారు.

నిధుల వినియో గంపై ఆరా: ప్రాజెక్టులకు మంజూరైన నిధులు ఎంత? ఆ నిధులతో చేపడుతున్న కాంపోనెంట్లు (భాగాలు) ఏమిటనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

స్థానిక సమస్యల పరిష్కారం: గ్రామాల్లో ఏవైనా స్థానిక తాగునీటి సమస్యలు ఉంటే, అవసరమైతే ఇతర గ్రాంట్ల (ఫండ్స్) ద్వారా వాటిని తక్షణమే పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.కలెక్టర్ ఆదేశం:"తాగునీటి పనుల్లో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదు. పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, ప్రజలకు నిరంతరాయంగా సురక్షిత తాగునీరు అందేలా చర్యలు తీసుకోండి.

"పర్యటనలో పాల్గొన్న అధికారులు:ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో కలెక్టర్ వెంట ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీఈ (SE) సోమశేఖర్, డీఈ (DE) వి. సత్యనారాయణ, అసిస్టెంట్ ఇంజినీర్లు (AEs) శివరామకృష్ణ ప్రసాద్, హేమా స్రవంతి, షహనాజ్ మరియు ఇతర శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా మహానాడు తొలి రోజు వేడుకలు

## మచిలీపట్నం పార్లమెంట్ కేంద్రంగా పండుగ వాతావరణం 11 క్లస్టర్లలో భారీ స్క్రీన్ల ఏర్పాటు.. వర్చువల్ విధానంలో నిర్వహణ సైకిల్‌పై పర్యటించి కార్యకర్తల్లో ఉత్సాహం నింపిన జిల్లా అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి





ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'మహానాడు-2026' తొలి రోజు వేడుకలు మచిలీపట్నం పార్లమెంట్ కేంద్రంగా అంగరంగ వైభవంగా, పండుగ వాతావరణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా హైబ్రిడ్ విధానంలో జరుగుతున్న ఈ మహానాడు కార్యక్రమంలో భాగంగా, మచిలీపట్నంలోని 11 క్లస్టర్లలో భారీ ఎత్తున స్క్రీన్లను ఏర్పాటు చేశారు. పార్టీ శ్రేణుల సమక్షంలో వర్చువల్ విధానంలో ఈ వేడుకలను అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు.సైకిల్‌పై జిల్లా అధ్యక్షుడి పర్యటన ఈ వేడుకల్లో తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షులు, గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తొలుత ఆయన బస్టాండ్ సెంటర్ లోని స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పార్టీ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్ తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ ఎన్నికల గుర్తు అయిన సైకిల్‌పై మచిలీపట్నం పరిధిలోని 5 క్లస్టర్లలో పర్యటించి కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపారు.

పార్టీ శ్రేణులతో మమేకమై మహానాడు నిర్వహణ, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.అదేవిధంగా అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలోని 9 క్లస్టర్లలో కూడా పర్యటించి, అక్కడి పార్టీ నాయ కులు, కార్యకర్తలతో సమావేశమై మహానాడు కార్యక్రమాల నిర్వహణపై సమీక్షించారు. ప్రతి క్లస్టర్‌లో కార్యకర్తల ఉత్సాహం, ప్రజల ఆదరణ పార్టీకి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ప్రజల కోసమే టీడీపీ సిద్ధాంతం వీరంకి గురుమూర్తిఅనంతరం వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ..సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లు అనే సిద్ధాం తంతో స్వర్గీయ ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ ప్రజల కోసం నిరంతరం పోరాడే ఉద్యమ పార్టీ. మహానాడు అనేది కేవలం పార్టీ సమావేశం మాత్రమే కాదు.. పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి దిశానిర్దేశం చేసే ఒక మహోత్సవం.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువతకు సరైన దిశానిర్దేశం చేస్తున్నారని కొనియాడారు. మహానాడు ద్వారా పార్టీ శ్రేణులకు మరింత ఉత్సాహం, ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.పసుపుమయమైన బందరు.. విజయవంతమైన వేడుకలు మహానాడు తొలి రోజు కార్యక్రమాలు మచిలీ పట్నం పార్లమెంట్ పరిధిలో పసుపు పండుగను తలపించేలా ఉత్సాహంగా సాగాయి. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, కృష్ణా జిల్లా టీడీపీ ఉప అధ్యక్షుడు మొటమర్రి బాబా ప్రసాద్, కార్యాల య కార్యదర్శి బత్తిన దాస్, జిల్లా అధికార ప్రతినిధి కోస్తా మురళి కృష్ణ, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పి.వి. ఫణి కుమార్, క్లస్టర్ ఇంచార్జిలు పల్లపాటి సుబ్రహ్మణ్యం, వంకా వెంకటేశ్వరరావు, తలారి సోమశేఖర్, తలారి రాంబాబు, పుప్పాల ప్రసాద్ మరియు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు.

# సమాజాభివృద్ధికి పచ్చదనం, పరిశుభ్రతే మూలస్తంభాలు

## మచిలీపట్నం నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ ఎం. గోపాలరావు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్లీన్ స్వీప్ 45వ డివిజన్‌లో ముమ్మరంగా సాగిన పారిశుధ్య పనులు




మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

మన సమాజం సుభిక్షంగా, ఆరోగ్యకరంగా అభివృద్ధి చెందాలంటే పచ్చదనం మరియు పరిశుభ్రత ఎంతో ముఖ్యం అని మచిలీపట్నం నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ ఎం. గోపాలరావు పేర్కొన్నారు. బుధవారం మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ పరిధిలో క్లీన్ స్వీప్ కార్యక్రమం రెండవ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే ఈడేపల్లి ప్రధాన రహదారి, బాల భాను స్కూల్ ఎదురుగా ఉన్న రోడ్లు మరియు డ్రైనేజీలను ముమ్మరంగా శుభ్రపరిచారు.బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పి.వి. ఫణి కుమార్, అసిస్టెంట్ కమిషనర్ ఎం. గోపాలరావు, డివిజన్ సచివాలయ శానిటేషన్ సెక్రెటరీ మాచవరపు మానస, సచివాలయ సిబ్బంది మరియు డివిజన్ శానిటేషన్ సిబ్బంది ఈ పనుల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. స్వచ్ఛ సైనికులు గంజాల రవికుమార్, కోమటి వెంకటేశ్వరరావు, మురాల నాగేంద్రం తదితరులతో కలిసి వారు రోడ్లను శుభ్రం చేసి, స్థానిక ప్రజలకు పచ్చదనం-పరిశుభ్రతపై విస్తృత అవగాహన కల్పించారు.ప్రకృతి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత ఏసీ ఎం. గోపాలరావుఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ ఎం. గోపాలరావు మాట్లాడుతూ.. పచ్చదనం అంటే కేవలం చెట్లు నాటడం మాత్రమే కాదని, ప్రకృతిని సంరక్షించడం అని స్పష్టం చేశారు. చెట్లు మనకు ప్రాణాధారమైన ఆక్సిజన్‌ను అందిస్తూ గాలి కాలుష్యాన్ని అదుపు చేస్తాయని చెప్పారు. వాతావరణ సమతుల్యతను కాపాడి, మానవాళికి ఆరోగ్యకరమైన జీవనాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కనైనా నాటి, దాన్ని బాధ్యతగా సంరక్షించాలని ఆయన పిలుపునిచ్చారు.

మంత్రి, ఎంపీల మార్గదర్శకత్వంలో పచ్చని బందరు పి.వి. ఫణి కుమార్కార్యక్రమంలో పాల్గొన్న బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ పి.వి. ఫణి కుమార్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం 'క్లీన్ స్వీప్' కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని కొనియాడారు.మచిలీపట్నం నగరాన్ని పచ్చదనం, పరిశుభ్రతతో ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి చక్కటి ప్రణాళిక లు రూపొందించారని ఆయన తెలిపారు. అధికారులను, స్వచ్ఛ సైనికులను సమన్వయం చేస్తూ నగరాన్ని ముందుకు నడిపిస్తున్నారని చెప్పారు. ఈ మహా యజ్ఞంలో ప్రజలందరూ భాగస్వాములై తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజానికి పునాది వేయాలని కోరారు. నగర అభివృద్ధిలో పాలకుల, అధికారుల శ్రమతో పాటు ప్రజల సహకారం కూడా అంతే కీలకమని ఆయన స్పష్టం చేశారు.

మచిలీపట్నం 45వ డివిజన్ ఈడేపల్లి ప్రధాన రహదారిపై 'క్లీన్ స్వీప్' కార్యక్రమంలో పాల్గొన్న ఏసీ ఎం. గోపాలరావు, టిడిపి ఇంచార్జ్ పి.వి. ఫణి కుమార్ మరియు శానిటేషన్ సిబ్బంది

# మచిలీపట్నాన్ని స్వచ్ఛ మచిలీపట్నంగా మార్చుకుందాం

## రామానాయుడుపేటలో చీపుర్లు పట్టిన చైతన్య కళాశాల ప్రిన్సిపాల్ హరీష్, టిడిపి టౌన్ పార్టీ అధ్యక్షులు లోగిశెట్టి వెంకటస్వామి ఘనంగా సాగిన 'ఆపరేషన్ క్లీన్' కార్యక్రమం కలిసికట్టుగా కదిలిన మానవతావాదులు, పారిశుధ్య కార్మికులు





మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

మన మచిలీపట్నాన్ని స్వచ్ఛ మచిలీపట్నంగా రూపొందించుకునేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కలిసి రావాలని టిడిపి నగరాధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ లోగిశెట్టి వెంకటస్వామి పిలుపునిచ్చారు.బుధవారం రామానాయుడుపేట షేక్ ఇమామ్ రెండో వీధిలో ఆపరేషన్ క్లీన్ కార్యక్రమాన్ని స్థానికులతో కలిసి ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆయుధాలైన చీపుర్లు పట్టుకొని వీధులను శుభ్రం చేశారు. పర్యావరణం శుభ్రంగా ఉంటేనే రోగాలు దరికి చేరవు. గౌరవ మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీల పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ ఈ ఆపరేషన్ క్లీన్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలి.— లోగిశెట్టి వెంకటస్వామి, టిడిపి నగరాధ్యక్షుడుయువత పర్యావరణ పరిరక్షణకు ముందుకు రావాలి,ప్రిన్సిపాల్ హరీష్ఈ కార్యక్ర మంలో ప్రత్యేకంగా పాల్గొన్న చైతన్య కళాశాల ప్రిన్సిపాల్ హరీష్ మాట్లాడుతూ.. యువత తమ తమ ప్రాంతాలలో పర్యావరణాన్ని పరిరక్షించేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు పచ్చదనం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు.కలిసికట్టుగా శ్రమదానం..ఈ కార్యక్ర మంలో పారిశుధ్య కార్మికులతో పాటు మాన వతా స్వచ్ఛంద సేవా సంస్థ కో-కన్వీనర్ ముదిగొండ శాస్త్రి, ప్రముఖ నాయకులు పి. సుబ్రమణ్యం, మరియు పలువురు డివిజన్ వాసులు, మానవతావాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని వీధులను శుభ్రం చేశారు. పర్యావరణ పరిరక్షణపై స్థానికులకు అవగాహన కల్పించారు.

# మహానాడులో కోటి యాభై లక్షల విరాళం అందించిన రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి



తెలుగుదేశం పార్టీ మహానాడు వేడుకల్లో తొలి రోజు విరాళాలు అందించిన నేతలు, అభిమానుల జాబితాను పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభలో స్వ యంగా ప్రకటించారు.పార్టీ బలోపేతానికి సహకరించిన వారిని అభినందిస్తూ, మరింత మందికి స్ఫూర్తి కలిగించాలనే ఉద్దేశంతో విరాళదాతల పేర్లను సభా వేదికపై వెల్లడించినట్లు తెలిపారు.ఈ సంద ర్భంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పార్టీకి రూ.1.5 కోట్లు విరాళంగా అందిం చిన ట్లు చంద్రబాబు నాయుడు ప్రకటించారు.సానా సతీష్ బాబు పార్టీ అభివృద్ధి, కార్యకర్తల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ ముందుండి సహకరిస్తున్నారని ఆయన ప్రశంసించారు. విరాళదాతల పేర్ల ప్రకట న తో మహానాడు సభ ప్రాంగణంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. పార్టీ కోసం సేవాభావంతో ముందుకు వస్తున్న నాయకులు, వ్యాపారవేత్తలు, అభిమానులను చంద్రబాబు అభినందించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తరించేందుకు, సంస్థాగతంగా మరింత బలోపేతం చేసేందుకు ఇటువంటి సహకారం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.

# జూనియర్ ఆడిటర్ నవచైతన్య అకాల మరణం తీరని లోటు

## ఘనంగా సంతాప సభ(జ్ఞాపకార్థ కూడిక) చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రముఖులు, జర్నలిస్టులు చిన్న వయసులోనే అనంత లోకాలకు.. దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాజకీయ, ఉద్యోగ సంఘాల నేతలు



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

కృష్ణాజిల్లా ఆడిట్ కార్యాలయంలో జూనియర్ ఆడిటర్ గా విధులు నిర్వహిస్తూ, ఇటీవల గుండె సంబంధిత సమస్యతో అకాల మరణం చెందిన తూము నవచైతన్య మృతి ఆయన కుటుంబానికి, ఆడిట్ శాఖకు తీరని లోటని పలువురు రాజకీయ, ఉద్యోగ సంఘాల నాయకులు పేర్కొన్నారు. బుధవారం సర్కార్ తోటలోని నవచైతన్య స్వగృహంలో ఆయన సంతాప సభ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు చైతన్య చిత్రపటానికి పూలమాలలు వేసి అశ్రునయనాలతో ఘన నివాళులర్పించారు.మంచి క్రికెట్ క్రీడాకారుడు – బండి రామకృష్ణ (జనసేన బందరు నియోజకవర్గ ఇన్చార్జి( కృష్ణాజిల్లా డీసీఎంఎస్ చైర్మన్)నవచైతన్య ఉద్యోగితో పాటు మంచి క్రికెట్ క్రీడాకారునిగా కూడా ఖ్యాతి గడించారు. అంతటి ప్రతిభ గల యువ కుడు అతి చిన్న వయసులోనే మరణించడం అత్యంత బాధాకరం. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను.



ఉన్నతమైన వ్యక్తిత్వం కలవాడు – బూరగ రామారావు (వైయస్సార్ సీపీ దళిత సంఘ నాయకుడు నవచైతన్య ఎంతో ఉన్నతమైన వ్యక్తి త్వం కలిగిన వ్యక్తి. ఆయన అకాల మరణం అటు కుటుంబానికి, ఇటు ఆడిట్ శాఖకు పెద్ద లోటు.అధికారుల మన్ననలు పొందిన ప్రతిభావంతుడు – లింగం ఫిలిప్ (సిఐటియు రాష్ట్ర నాయకుడు)అతి చిన్న వయసులోనే జూనియర్ ఆడిటర్ గా ఉద్యోగం సాధించిన నవచైతన్య, వృత్తిపరంగా అనతికాలంలోనే ఉన్నతాధికారులందరి మన్ననలు అందుకుని ఆదర్శంగా నిలిచారు.అరుదైన యువకుడు సూర్యప్రకాశరావు (జిల్లా ఆడిట్ అధికారి)వ్యక్తిత్వపరంగా చూసుకుంటే తూము నవచైతన్య వంటి యువకులు సమాజంలో చాలా అరుదుగా ఉంటారు. చైతన్య కుటుంబానికి ఆడిట్ శాఖ తరపున మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం. వారి కుటుంబానికి శాఖ పరంగా తోడ్పాటు ఉంటుంది.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు ఈ సంతాప సభలో జనసేన నాయకులు మాదివాడ రాము, కొట్టే వెంకట్రావు, కృష్ణాజిల్లా పోలీస్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జయపాల్‌తో పాటు వివిధ ఉద్యోగ సంఘాల యూనియన్ల నాయకులు, పలువురు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని నవచైతన్యకు ఘన నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

# విద్యార్థుల భద్రత కోసం మరమ్మత్తు పనులు

ప్రజాభూమి పెడన

పట్టణంలోని బట్ట జ్ఞాన కోటయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మరమ్మత్తులు చేపట్టారు. పాఠశాల భవనంలోని పాడైన గదులు, పైకప్పులు, కిటికీలు, తలుపులు మరమ్మత్తు చేయడంతో పాటు విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఇటీవల వర్షాల కారణంగా దెబ్బతిన్న తరగతి గదులను అధికారులు పరిశీలించి వెంటనే పనులు ప్రారంభించారు. పాఠశాలలో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సదుపాయాల మెరుగుదలకు కూడా చర్యలు తీసుకుంటున్నారు.

విద్యార్థుల భద్రత దృష్ట్యా పగుళ్లు వచ్చిన గోడలను సరిచేసి, ప్రాంగణాన్ని శుభ్రపరిచే పనులు కొనసాగుతున్నాయి. పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో ఈ పనులు వేగంగా జరుగుతున్నాయని అధికారులు తెలిపారు.మరమ్మత్తుల పనులు పూర్తయితే విద్యార్థులు మెరుగైన వాతావరణంలో విద్యను అభ్యసించే అవకాశం కలుగుతుందని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు.



## క్లస్టర్లలో పసుపుమయం.. ఉత్సాహంగా టీడీపీ హైబ్రిడ్ మహానాడు



ప్రజాభూమి - ఏలూరు

తెలుగుదేశం పార్టీకి క్షేత్రస్థాయి కార్యకర్తలే కంచుకోట అని టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. పార్టీ అధినేతల ఆదేశాలను ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో అమలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హైబ్రిడ్ మహానాడు కార్యక్రమాన్ని ఏలూరు నియోజకవర్గంలోని 11 క్లస్టర్లలో బుధవారం పండుగ వాతావరణంలో ప్రారంభించారు. 4వ క్లస్టర్ పరిధిలో అమీనా పేటలోని పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పాల్గొన్నారు. ముందుగా ఫైర్ స్టేషన్ సెంటర్‌లోని టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేసి మహానాడు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కార్యకర్తల సమిష్టి కృషి ఎంతో అవసరమని పేర్కొన్నారు. మేయర్ నూర్జహాన్ మహానాడు వేడుకలు ఉత్సాహభరితంగా సాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏలూరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఉత్సాహంగా సమ్మర్ క్యాంప్

ప్రజాభూమి - ఏలూరుజిల్లా



గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిక్షణా శిబిరం బుధవారం ఎంతో ఉత్సాహభరితంగా సాగింది. కార్యక్రమంలో భాగంగా ముందుగా చిన్నారులతో పుస్తక పఠనం నిర్వహించారు. అనంతరం ప్రముఖ ఆంధ్రా డైరీ పత్రిక స్టాఫ్ రిపోర్టర్ చలసాని వెంకట సురేంద్ర (పెప్సి) పాల్గొని చిన్నారులతో సరదా ఆటలు ఆడించి సందడి చేశారు. తదుపరి సీహెచ్ పద్మావతి చిన్నారులకు తెలుగు పద్యాలపై శిక్షణ అందించ దంతో పాటు వారిచేత పద్యాలు పాడించారు. సర్ సి ఆర్ ఆర్ కళాశాల లెక్చరర్ తేజోమూర్తి మెడిటేషన్ ప్రాముఖ్యతను వివరించి, ఒత్తిడిని ఎలా తగ్గించుకోవాలో తెలియజేశారు. అలాగే కథలు చెప్పి వాటిలోని నీతిని చిన్నారులను అడిగి, సరైన సమాధానాలు చెప్పిన వారికి భాస్కర నరసింహం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఉద్యోగి చటారీ ఉదయ భాస్కర్ భార్య చటారీ శిరీష జ్ఞాపకార్థంగా వారి కుమారుడు ఫ్రాంక్ చేతుల మీదుగా చిన్నారులకు స్నాక్స్ పంపిణీ చేశారు. అలాగే సమ్మర్ క్యాంప్ విద్యార్థి దరహాస్ పుట్టినరోజు సందర్భంగా చిన్నారులకు చాక్లెట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర ఉపగ్రంథపాలకులు ఎ. నారాయణరావు, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విఆర్ పురంలో బీఎల్ఏ 2 ప్రక్రియ పూర్తి చేసిన మండల బీజేపీ నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి - వి.ఆర్.పురం.

రాష్ట్ర, కేంద్ర బీజేపీ పార్టీ కమిటీల ఆదేశాల మేరకు పోలవరం, వి.ఆర్.పురం మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో, మండల పరిధిలోని పోలింగ్ బూత్‌లకు సంబంధించిన బూత్ లెవెల్ ఏజెంట్ 2 నియామకాల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు. ?ఈ సందర్భంగా మండల పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఓటర్ల జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియలో మరియు క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ఈ బిఎల్ఎ 2 ఏజెంట్లు ఎంతో కీలకంగా వ్యవహరిస్తారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రతి బూత్ స్థాయిలో పార్టీ పట్టు సాధించడమే లక్ష్యంగా ఈ నియామకాలు చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్.పురం మండల బీజేపీ అధ్యక్షులు ముత్యాల రాంబాబు, డివిజన్ నాయకులు ఉయిక రత్తయ్య, మండల కార్యదర్శి సొంది నాగేశ్వరావు, యువమోర్చా అధ్యక్షులు ఉయిక శంకర్ పాల్గొన్నారు.

## శ్రీ తలుపులమ్మ అమ్మవారి హుండీ ఆదాయం రూ. 54.44 లక్షలు


ప్రజాభూమి ప్రతినిధి - తుని



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ తలుపులమ్మ అమ్మవారి దేవస్థానం హుండీల లెక్కింపు బుధవారం నిర్వహించారు. గత 58 రోజులకు గాను భక్తులు అమ్మవారికి సమర్పించిన కానుకల ద్వారా మొత్తం రూ. 54,44,339 ఆదాయం సమకూరినట్లు దేవస్థాన ఉప కమిషనర్, కార్యనిర్వహణాధికారి పెన్మెత్స విశ్వనాథ రాజు తెలిపారు. ఇందులో నగదు రూపేణా రూ. 50,98,031 రాగా, నాణేల రూపేణా రూ. 3,46,308 వచ్చినట్లు ఆయన వెల్లడించారు. కాకినాడ జిల్లా దేవాదాయ శాఖ అధికారి శ్రీ వి. వెంకటేశ్వరరావు, గ్రేడ్-1 కార్యనిర్వహణా ధికారి ఎం. మురళివీరభద్రరావుల పర్యవేక్షణలో ఈ లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఈ హుండీ లెక్కింపులో శ్రీవారి సేవకులు, బ్యాంకు సిబ్బంది, నాయి బ్రాహ్మణులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏలూరులో విద్యుత్ అంతరాయం - ప్రత్యామ్నాయ సరఫరాతో పరిస్థితి సాధారణం

ప్రజాభూమి - ఏలూరు



ఏలూరు పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో మంగళవారం రాత్రి విద్యుత్ సరఫరాలో తాత్కాలిక అంతరాయం ఏర్పడిందని ఏపీఈపీడీసీఎల్ ఆపరేషన్ సర్కిల్ పర్యవేక్షక ఇంజనీర్ పి. సాల్మన్ రాజు తెలిపారు. 400 కెవి సబ్‌స్టేషన్‌లోని 315 ఎంవిఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో గ్రిడ్‌పై అధిక లోడ్ ఏర్పడి, దాని ప్రభావం 132/33 కెవి వంగాయగూడెం సబ్‌స్టేషన్ పరిధిలోని ప్రాంతాలపై పడిందన్నారు. సమాచారం అందుకున్న వెంటనే విద్యుత్ శాఖ అధికారులు అత్యవసర చర్యలు చేపట్టి, ట్రాక్షన్ లోడ్లను 132/33 కెవి పెదతాడేపల్లి సబ్‌స్టేషన్‌కు మళ్లించడం ద్వారా ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం విద్యుత్ సరఫరాను సాధారణ స్థితికి తీసుకువచ్చామని పేర్కొన్నారు. ఈ అనివార్య పరిస్థితుల వల్ల ప్రజలకు కలిగిన అసౌకర్యానికి విద్యుత్ శాఖ విచారం వ్యక్తం చేస్తూ, వినియోగదారులు చూపిన సహనానికి కృతజ్ఞతలు తెలిపింది. వేసవి కాలంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడం, లోడ్ బ్యాలెన్సింగ్ చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. విద్యుత్ సంబంధిత సమస్యలు ఎదురైతే వెంటనే 1912 టోల్ ఫ్రీ నంబర్ లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

## పోలవరం ప్రాజెక్ట్ భూసేకరణ, నిర్వాసితులకు పరిహారంలలో అవినీతికి పాల్పడే వారిపై క్రిమినల్ చర్యలు

### అధికారులతో కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్

ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా

పోలవరం ప్రాజెక్ట్ భూ సేకరణ, నిర్వాసితులకు పరిహారం, తదితర అంశాలలో అవినీతికి పాల్పడేవారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు. స్థానిక కలెక్టరేట్ నుండి బుధవారం పోలవరం ప్రాజెక్ట్ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి, భూసేకరణ, రహదారులు, ప్రభుత్వ ప్రాజెక్ట్ ల భూసేకరణపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన పోలవరం ప్రాజెక్ట్‌ను త్వరితగతిన పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని, ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి సహకరించిన అర్హులైన నిర్వాసితులందరికీ పునరావాస పరిహారం పూర్తి స్థాయిలో అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పోలవరం ప్రాజెక్ట్ భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ పరిహారం అందించడం, నిర్వాసితుల గుర్తింపు, నిర్వాసితులకు గృహాల నిర్మాణం, తదితర పనులలో కొందరు అవినీతికు పాల్పడుతున్నట్లు తనకు ఫిర్యాదులు అందుతున్నాయని, ఇది తీవ్రమైన విషయమన్నారు. అవినీతికి పాల్పడే వారి వివరాలను ఆధారాలతో సహా 9491041188, 18002331077, 08812224519 నెంబర్ల కు ఫిర్యాదు చేసిన వెంటనే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. ఫిర్యాదీదారుల వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఫిర్యాదును విచారణ చేసి, బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్



చెప్పారు. నిర్వాసితులు ఫిర్యాదు చేయవలసిన నెంబర్ పై ఆయా గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించాలని, తహసీల్దార్ కార్యాలయాలతోపాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన కూడళ్ల వద్ద ఫోన్ నెంబర్ తో ఫ్లెక్స్ లు ఏర్పాటుచేయాలన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు భూసేకరణ పూర్తి అయి చేపట్టిన 1443 ఇళ్ళలో జూన్, రెండవ వారానికి 50 శాతం ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా గృహ నిర్మాణ అధికారి సత్యనారాయణ ను కలెక్టర్ ఆదేశించారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబందించి పునరావాస ప్యాకేజి అందవలసిన అర్హులైన నిర్వాసితుల వివరాలను వెంటనే అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో చేపట్టిన రహదారుల పనులు, రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, సెల్‌టవర్లకు సంబంధించి భూ సేకరణ పనులను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ అభిషేక్, ఐటిడిఆ పిఓ రాములు నాయక్, ఆర్డీఓ లు కె. లక్ష్మి ప్రసన్న, రమణ, తహసీల్దార్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డిజిటల్ మహానాడు ప్రారంభించిన టిడిపి మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి సీనియర్ నాయకులు ఆళ్ల అంజయ్య

ప్రజా భూమి ప్రతినిధి - జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండల కేంద్రంలో మొదటిరోజు డిజిటల్ పద్ధతిలో నిర్వహిస్తున్న మహానాడు కు కార్యక్రమాన్ని టిడిపి వ్యవస్థాపకులు 103వ జయంతి నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కార్యదర్శి సుంకవల్లి సాయి, టిడిపి సీనియర్ నాయకులు ఆళ్ల అంజయ్య నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు నినాదంతో అన్న నందమూరి తారక రామా రావు పార్టీ పెట్టి 9 నెలలోనే ప్రజలకు రెండు రూపాయల కిలో బియ్యాన్ని అందించిన మహానీడని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ 45 వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంలో జాతీయ



అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నారా లోకేష్ పిలుపులో భాగంగా డిజిటల్ మహానాడు కార్యక్రమానికి పిలిపించారు. జీలుగుమిల్లిలోని క్లస్టర్ ఫైవ్ మహానాడు కార్యక్రమాన్ని బుధవారం మొదటి రోజు ఘనంగా ప్రారంభమైంది 27 ,28 ,తేదీల్లో జరిగే మహానాడు మండలంలోని 12 పంచాయతీలోని నాయకులు మహానాడు కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కార్యదర్శి అక్కిరెడ్డి ప్రసాద్ ఎంపిటిసి నాలి శ్రీనివాస్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ గూడపాటి అరుణ్ కుమార్ ,గూడెల్లి లక్ష్మీనారాయణ, తోట బాలరాజు, గారపాటి శ్రీనివాస్, మరీదు పండు, అక్కిశెట్టి బలరామకృష్ణ, చిలకా పండు, గన్నమనేని సతీష్ ,చీమకుర్తి శ్రీనివాస్, పిన్నమనేని శ్రీనివాస్, జాస్తి సత్యనారాయణ, పులిమోలు శివాజీ పేరు బోయిన దామోదర్, పుసం ఉదయ్ కుమార్, ఉండవల్లి కిరణ్ ,సుంకవల్లి రాజేష్ చౌదరి, బలగాని వంశీ, సుంకవల్లి జస్వంత్, సుంకవల్లి వరుణ్ చౌదరి, దొంగ మురళి, వెలగల అజయ్ ,ఉండవల్లి రామకృష్ణ, అలవాల రాము ,పంపన వెంకటేశ్వరరావు, పీతల వెంకటేశ్వరరావు, జుజ్జువరపు నరసింహమూర్తి ,కొప్పుల నాగేశ్వరరావు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర మహాసభలు జులైకి వాయిదా



ప్రజాభూమి - ఏలూరు

ఎండల తీవ్రత కారణంగా జూన్ 3,4,5 తేదీల్లో ఏలూరులో జరగాల్సిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభలను జులై 3,4,5 తేదీలకు వాయిదా వేసినట్లు రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య తెలిపారు. ఏలూరులోని డీసీఎంఎస్ ఫంక్షన్ హాలులో మహాసభలు నిర్వహించనున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలకు వ్యతిరేకంగా మే 28,29,30 తేదీల్లో గ్రామాల్లో నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అలాగే వర్జీనియా పొగాకు రైతుల సమస్యలపై జూన్ 1న గుంటూరులోని పొగాకు బోర్డుకార్యాలయం ముందు “ఛలో గుంటూరు” కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అమెరికా-భారత్ వాణిజ్య ఒప్పందం రైతాంగానికి నష్టదాయకమని విమర్శించారు. ఆక్వా రంగాన్ని ఆదుకోవాలని, రొయ్యలకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

## సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజా భూమి ప్రతినిధి - జీలుగుమిల్లి

సీఎం సహాయనిధి పథకం నిరుపేద కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తోందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. బుధవారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 23 మంది లబ్ధిదారులకు సుమారు రూ.14.81 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స పొందలేని పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం సహాయనిధి ఒక భరోసాగా మారిందన్నారు. పోలవరం నియోజ



కవర్గ ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

## ఘనంగా కామ్రేడ్ సున్నం రాధ19వ వర్ధంతి



ప్రజాభూమి ప్రతినిధి - వీ.ఆర్.పురం.

మండలంలోని గుల్లేట్ వాడ గ్రామంలో 19 సంవత్సరాల క్రితం పోలీసుల ఎన్కౌంటర్లో మృతి చెందిన కామ్రేడ్ సున్నం రాధ 19వ వర్ధంతిని ఘనంగా బుధవారం న్యూ డెమోక్రసీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నాయకులు, రైతు కూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజా దూలన్న ఆధ్వర్యంలో వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా కుంజా దూలయ్య మాట్లాడుతూ సున్నం రాధ, రేవుల సుధాకర్ ఆశయాలను సాధిద్దామని పేర్కొన్నారు. సమావేశంలో న్యూ డెమోక్రసీ నాయకులు గొర్రె సత్యనారాయణ, వంజం మూర్తి, సున్నం రంగమ్మ, గుట్టప్ప, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన మహానాడు ఉత్సవాలు



ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గం లో పసుపు పండుగ అయిన మొదటి రోజు మహానాడు ఉత్సవాలు బుధవారం అట్టహాసంగా అయ్యాయి. చరిత్రలో తొలిసారిగా క్లస్టర్ల వారీగా అత్యంత వైభవంగా మహానాడు నిర్వహించారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ పిలుపునందుకొని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు సారథ్యంలో ఏర్పాట్లు పూర్తి స్థాయిలలో ముస్తాబయ్యాయి. నియోజకవర్గంలోని పలు మండలాల్లో క్లస్టర్ల వారీగా మహానాడు కార్యక్రమాలు జరిగాయి. పోడూరు మండలం పరిధిలో క్లస్టర్-1లోని ఏడు గ్రామాలకు కవిటం గ్రామంలో కెనాల్ రోడ్డు పక్కనున్న ఖాళీ స్థలంలో జరిగింది. యలమంచిలి మండలంలో క్లస్టర్-2లోని 18 గ్రామాలకు దొడ్డిపట్ల గ్రామ కళ్యాణమండపంలో, క్లస్టర్--3లోని 14 గ్రామాలకు యలమంచిలి గ్రామంలోని తమ్మినేడి నరసింహారావు లేఔట్‌లో నిర్వహించడం జరిగింది. పాలకొల్లు పట్టణంలో క్లస్టర్-4లో 1 నుంచి 16 వార్డుల వరకు బ్రాడీపేట బైపాస్‌లోని రామచంద్ర గార్డెన్‌లో, క్లస్టర్-5లో 17 నుంచి 31 వార్డులు, టిడ్కో వార్డులకు లైన్స్ కమిటీ హాల్‌లో కార్యక్రమాలు జరిగాయి. పాలకొల్లు మండలంలో క్లస్టర్-6లో ఏడు గ్రామాలకు బగేశ్వరం సూర్య తేజ కళ్యాణ మండపంలో, మరో 12 గ్రామాలకు చందపరు రోడ్డులోని ఎస్ఎస్ఎస్ కళ్యాణ మండపంలో జరిగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగి న ఈ మహానాడు కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గన్నారు. కార్యక్రమ స్థలాలు పసుపు జెండాలు, పసుపు తోరణాలతో పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్ పండుగలకన్నా మహానాడు మరింత పెద్ద పండుగగా నిర్వహించారు. పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మహిళలు పసుపు చీరలు, పురుషులు పసుపు చొక్కాలు ధరించి రావడంతో ప్రాంగణమంతా పసుపు మయంగా మారింది.

## వేలేరుపాడులో ఘనంగా వర్చువల్ మహానాడు కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి - వేలేరుపాడు

తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒర్చువల్ మహానాడు కార్యక్రమం మండల కేంద్రమైన వేలేరుపాడులోని తెలుగుదేశం కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు అమరవరపు అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వందలాదిగా తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విరివిగా పాల్గొని ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటలకు స్క్రీన్‌పై తిలకించారు. మంగళగిరిలో జరిగే లైవ్ కార్యక్రమాన్ని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్క్రీన్ పై తెలుగుదేశం శ్రేణులు నిర్విరామంగా తిలకించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్రంలో కొనసాగిస్తున్న సూపర్ సిక్స్ పథకాలు గురించి వక్తలు ప్రసంగాలను స్వయంగా వింటూ ఎంతో సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ విధంగా వర్చువల్ కార్యక్రమాన్ని తిలకించేందుకు వచ్చిన పార్టీ శ్రేణులకు మండల పార్టీ ఆధ్వర్యంలో భోజన వసతి చలువ పానీయాలు వంటివన్నీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో ముందుగా స్వర్గీయ ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన మండల పార్టీ ఉపాధ్యక్షుడు సుధాకర్‌కి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కట్టం రాంబాబు, ఎక్స్ జెడ్పిటిసి శాఖమూరి సంజీవులు, సీనియర్ నాయకులు కొమ్మన వెంకటేశ్వర్లు,



కరుటూరి రాధాకృష్ణ కుక్కునూరు సత్తిబాబు, బేతి శ్రీను, రామారావు, శెట్టిపల్లి శ్రీను, కురుమళ్ళ కృష్ణ,ఛాపర్ల శ్రీనివాసరావు, అమరవరపు వెంకన్న,తదితరులతో పాటు అన్ని గ్రామాల నుంచి గ్రామ కమిటీ అధ్యక్షులు కార్యకర్తలు అభిమానులు విరివిగా పాల్గొన్నారు.

## భూగర్భ జలాలను పెంచవలసిన బాధ్యత మనందరిపై ఉంది : కలెక్టరు కె.వెట్రిసెల్వి

ప్రజా భూమి ప్రతినిధి - పెదవేగి

పెదవేగి మండలం జగన్నాధపురం గ్రామంలో బుధవారం రెండు ఇంజక్షన్ రీఛార్జీ వెల్స్‌ను, ఒక ఫిజియో మీటరును పరిశీలించి, ఫిజియో మీటరు నుండి టెలిమీటరు ద్వారా భూగర్భ జలాలు మట్టములను స్వయంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పరిశీలించారు. అనంతరం స్వర్ణవార్డు సచివాలయంలో అధికారులు, రైతులతో సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టరు నిర్వహించారు. రైతులు కోరిక మేరకు జగన్నాధపురం గ్రామంలో చింతగుంట నుండి పొడూరు చెరువు వరకూ, రావులగుంట చెరువు నుండి చింతలగుంట చెరువు వరకూ ఫీడర్ ఛానల్ పనులకు రూ 50 వేలు రూపా



యలను జిల్లా కలెక్టరు తక్షణం మంజూరు చేశారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో భూగర్భజలాలు స్థాయిని శాస్త్రీయంగా అంచనాను స్వయంగా పరిశీలించామని తెలిపారు. భూగర్భజలాలు స్థాయి నిరంతరం తగ్గిపోతున్న నేపథ్యంలో వాటిని కాపాడుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. జిల్లాలో 72 ఫిజోమీటర్ల నుండి టెలిమీటర్ల ద్వారా భూగర్భ జలమట్టాన్ని ఎప్పటికప్పుడు కొలవడం జరుగుతుందని తెలిపారు. ఏప్రిల్ మాసంలో జిల్లాలో భూగర్భజలాలు మట్టములు సరాసరి 21.28 మీటర్లు, పెదవేగి మండలంలో 27.92 మీటర్లు ఉందని తెలిపారు. ఈ రోజు జగన్నాధపురంలో పిజో మీటర్ల నుండి టెలిమీటర్ల ద్వారా కొలవగా 25.26 మీటర్లు ఉందని, 3-6 మీటర్లు వాటరు లెవెల్స్‌ను పెంచుటకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించామని తెలిపారు. జలమట్టాన్ని క్రమం తప్పకుండా పరిశీలించడం ద్వారా భవిష్యత్తు నీటినిర్వహణకు సమగ్రప్రణాళికలు రూపొందించ వచ్చునని పేర్కొన్నారు. జిల్లాలో గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పిజియో మీటర్లను నిరంతరం పర్యవేక్షించాలని, సేకరించిన డేటా అనుగుణంగా భూగర్భజలాలు స్థాయిని పెంచుటకు చర్యలు చేపట్టాలని ఇందుకు నిధులు కొరతలేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రౌండు వాటరు డిడి పైలా కోదండరామ్, సహాయ హైడ్రోజియాలజిస్ట్ యు. చిరంజీవి, ఇరిగేషన్ సహాయక ఇంజనీరు కె.లాజరుబాబు, టెక్నికల్ సిబ్బంది, సీనియరు రైతు పర్వతనేని బాలగంగాధర్ (బాబ్జీ), స్థానిక రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
కాకినాడ, తూర్పుగోదావరి 5
గురువారం 28, మే 2026

ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించే లక్ష్యంతో అధికారులు

# జల్ జీవన్ మిషన్ పనులు వేగవంతం చేయాలి



జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ

జిల్లాలో జల్‌జీవన్‌మిషన్ కింద చేపట్టిన పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేందిర ప్రసాద్ అధ్యక్షతన జిల్లా నీరు, పారిశుధ్య మిషన్ (డీబ్ల్యూఎస్ఎం) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్.. పంచాయతీ, ఇరిగేషన్, వ్యవసాయం, డ్వామా, గ్రౌండ్ వాటర్, ఐసీడీఎస్, డీఆర్డీఏ తదితర శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. జల్ జీవన్ మిషన్ పనులు, ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం, నీటి వనరుల పరిరక్షణ, భూగర్భ జలాల అభివృద్ధి, మంచినీటి ట్యాంకులకు క్లోరినేషన్, పారిశుధ్య పనులు, వ్యక్తి గత మరుగు దొడ్ల నిర్మాణాల పురోగతి, తాగు నీటి ట్యాంకులకు స్థల సేకరణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగు నీరు సరఫరా వంటి అంశాల ప్రగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రతి నెల గ్రామ స్థాయిలో నీరు, పారిశుధ్య మిషన్ (డీబ్ల్యూఎస్ఎం) సమావేశాలు నిర్వహించేందుకు కమిటీలను పునరుద్ధించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా నిరంతరంగా అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. జల్ జీవన్ మిషన్ కింద శుద్ధమైన తాగునీటిని ప్రతి గ్రామానికి అందించి 2028 నాటికి జిల్లాలోని ప్రతి గ్రామాన్ని "హర్ ఘర్ జల్" గ్రామంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 14 గ్రామాలను హర్ ఘర్ జల్ కింద సర్టిఫై చేయాలని ఆదేశించారు. జిల్లాలో జలజీవన్ మిషన్ కింద 1007 పనులను రూ.49859.42 లక్షలఅంచనా వ్యయంతో చేపట్టగా ఇప్పటివరకు 576 పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. 431పనులు వివిధ దశలలో ఉన్నాయని ఆయన తెలిపారు. అదేవిధంగా 3,79,185 గృహాలకు గాను ఇప్పటివరకు 2,96,777 గృహాలకు తాగునీరు అందించడం జరిగిందన్నారు. జెజెఎం పనుల్లో నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రణాళిక ప్రకారం నిర్దేశించిన గడవులోగ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. రౌతులపూడి మండలంలో రూ.356 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న 18 పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడా తాగునీరు కలుషితం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. గ్రామస్థాయిలో భవిష్యత్తు తాగునీరు అవసరాలు దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామానికి తాగునీరు సెక్యూరిటీ ప్లాన్ ను జూన్ 10 నాటికి తయారు చేయాలన్నారు. ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు ఉండేలా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో మంజూరైన 16 ఓహెచ్ఎస్ఆర్ నిర్మాణాలకు అవసరమైన స్థల సేకరణ ప్రక్రియ పూర్తి చేసి, నిర్మాణ పనులు ప్రారంభించేలా చూడాలన్నారు. పనులు పూర్తయిన 120 ట్యాంకులను ఉపయోగంలోకి తీసుకొని రావాలని ఆదేశించారు. స్వచ్ఛభారత్ మిషన్ కింద జిల్లాలో చేపట్టిన కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. వివిధ దశల్లో ఉన్న 10 కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ ల పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య వ్యవస్థ మెరుగుపరిచేందుకు క్షేత్రస్థాయిలోని గ్రామీణ నీటి సరఫరా అధికారులు భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ సందర్భంగా తెలిపారు. సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎండీ మతిన్, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, డీఈవో పి.రమేశ్, డ్వామా పీడీ ఎన్. మధుసూదన్, గ్రౌండ్ వాటర్ డీడీ రాధాకృష్ణ, డీటీడబ్ల్యూవో ఎన్. నాగేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ డీఈ ఏఈలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృషితో పిఠాపురం, కాకినాడలో వర్కింగ్ ఉమెన్ హాస్టల్స్ ఏర్పాటు

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ

ఉద్యోగ, ఉన్నత చదువుల కోసం ఇతర ప్రాంతాల నుంచి పట్టణాలకు వచ్చే మహిళలకు సురక్షితమైన, భద్రమైన వసతి సౌకర్యం అందించే లక్ష్యంతో కేంద్రం సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం కాకినాడ జిల్లాలో పిఠాపురం, కాకినాడ నగరాల్లో వర్కింగ్ ఉమెన్ హాస్టల్స్ ఏర్పాటు చేయనుందని ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ 'సఖి నివాస్' పథకం ద్వారా కాకినాడ జిల్లాలో పిఠాపురం, కాకినాడ తో పాటు ఇతర పట్టణాల్లో మహిళల సంక్షేమం కోసం అన్ని వసతులతో కూడిన వర్కింగ్ ఉమెన్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలని గత ఏడాది డిసెంబర్ లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖలు రాయడంతో పాటు, ఢిల్లీలో కేంద్ర మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రిని ప్రత్యేకంగా కలిసి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు, దీంతో పాటు గడిచిన పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తడంతో కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించి వర్కింగ్ ఉమెన్ హాస్టల్స్ ఏర్పాటుకు హామీ ఇచ్చారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో నిరంతరం సంప్రదింపులు జరపడంతో రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తొలి దశలో జిల్లాలో రెండు వర్కింగ్ ఉమెన్ హాస్టల్స్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. ఒక్కో వసతి గృహంలో 30 మంది మహిళలకు వసతి కల్పించ నుండగా ప్రతి హాస్టల్లో మహిళా ఉద్యోగుల పిల్లలు సంరక్షణ కోసం క్రెచ్ సౌకర్యం, మహిళల భద్రత, రక్షణ కోసం సెక్యూరిటీ గార్డులు, వార్డెన్లు, కేర్ టేకర్లు ను నియమించడం జరుగుతుం దన్నారు. కాకినాడ జిల్లాలో మహిళల భద్రత, సంక్షేమం, ఉపాధి అవకాశాల పెంపునకు సఖి నివాస్ కేంద్రాలు ఎంతగానో దోహదం చేస్తాయని, రాబోయే రోజుల్లో జిల్లాలో మరిన్ని పట్టణాల్లో వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లు ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

## ఆయిల్ పామ్ సాగుపై రాయలసీమ రైతులు కాకినాడ జిల్లా పర్యటన

- మే 26 నుంచి 27 వరకు రెండు రోజులపాటు గొల్లప్రోలు
- పిఠాపురం మండలాల్లో పర్యటించిన కర్నూలు, నంద్యాల జిల్లాల రైతులు

ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ

కాకినాడ జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విధానాలను అధ్యయనం చేసేందుకు రైతుల విజ్ఞాన యాత్రలో భాగంగా మే 26 నుంచి 27 వరకు రెండు రోజులు పాటు పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో కర్నూలు, నంద్యాల జిల్లాలకు చెందిన రైతులు పిఠాపురం- గొల్లప్రోలులో పర్యటించారని క్లస్టర్ అధికారి కామేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాకినాడ జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో రాయలసీమ ప్రాంత రైతులు ఆయిల్ ఫామ్ పంటపై విశేష ఆసక్తి కనబరుస్తున్నార న్నారు. కర్నూలు నంద్యాల జిల్లాలకు చెందిన సుమారు 50 మంది ఆసక్తి గల రైతులు రెండు రోజులు గొల్లప్రోలు పిఠాపురం మండలాల్లో విస్తృతంగా సాగుచేస్తున్న ఆయిల్ పామ్ తోటలను సందర్శించి పంట సాగు విధానాలను ప్రత్యక్షంగా పరిశీలించారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్న నేపథ్యంలో రాయలసీమ రైతులు ఆయిల్ పామ్ నాటే విధానం, నీటి నిర్వహణ, ఎరువుల వినియోగం, తెగుళ్ల నివారణ, దిగుబడి పెంపు చర్యలు, ఫ్రెష్ ఫ్రూట్ బంచ్ (ఎఫ్ఎఫ్బీ) నాణ్యత నిర్వహణ, సరైన హార్వెస్టింగ్ పద్ధతులపై సమగ్ర అవగాహన పెంపొందించడం జరిగిందన్నారు. పర్యటనలో పాల్గొన్న రైతు లు శాస్త్రీయ పద్ధతులతో సాగు చేస్తున్న ఆయి ల్ పామ్ తోటలు, అధిక దిగుబడులు, కం పెనీ అందిస్తున్న సాంకేతిక సహకారం చూసి ఆకర్షితులయ్యారని ఆయన తెలిపారు. ఆయి ల్ పామ్ భవిష్యత్తులో స్థిరమైన ఆదాయ వన రుగా మారుతుందని వారు అభిప్రాయపడ్డా రని క్లస్టర్ అధికారి కామేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పతంజలి గొల్లప్రోలు, పిఠాపురం ఫీల్డ్ సిబ్బంది మరియు స్థానిక ఆయిల్ పామ్ రైతులు కూడా పాల్గొన్నారు.

## మహానాడు కార్యక్రమాన్ని ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రత్యక్ష ప్రసారంను తిలకించిన టీడీపీ బృందం

ప్రజాభూమి ప్రతినిధి - వి.ఆర్.పురం.



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు నారా లోకేష్ , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ ఆదేశాల మేరకు, రంపచోడవరం నియోజక వర్గ శాసనసభ్యులు, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఛైర్‌పర్సన్ మిరియాల శిరిషదేవి భాస్కర్ సూచనల మేరకు, బొర్రా నరేష్ కుమార్ వి ఆర్ పురం మండల అధ్యక్షుల పర్యవేక్షణలో మండలంలోని రేఖపల్లి గ్రామంలో స్థానిక ఏ ఎస్‌డిఎస్ ఆఫీస్, నందు వి ఆర్ పురం మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ వాళ్ళ రంగారెడ్డి అధ్యక్షతన బుధవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు, పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మహానాడును ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రత్యక్ష ప్రసారంను తిలకించారు. పార్టీ ప్రతిష్టాత్మకంగా భావించే ఈ వార్షిక మహోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలో భారీ 'భారతన సభ'ను ఏర్పాటు చేశారు. ఈ సభకు నియోజకవర్గ, మండల స్థాయి ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలతో పాటు గ్రామీణ ప్రాంతాల నుండి సామాన్య కార్యకర్తలు, మహిళలు, యువకులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారీ లైవ్ స్క్రీనింగ్ ద్వారా మహానాడు వేదికపై ప్రవేశపెట్టిన ముసాయిదా తీర్మానాలు, పార్టీ భవిష్యత్తు కార్యాచరణను శ్రేణులు నిశితంగా వీక్షించి, అనేక కీలక విషయాలను తెలుసుకున్నారు. సభ ప్రారంభంలో తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తం చేసిన యుగపురుషుడు, స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా అక్షర నివాళులర్పించారు. "రాజకీయాలంటే వ్యాపారం కాదు.. ప్రజాసేవ ఒక యజ్ఞం" అని చాటిచెప్పిన అన్న ఎన్టీఆర్ ఆశయాలే నేటికీ పార్టీకి మార్గదర్శకమని నేతలు కొనియాడారు. రెండు రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పక్కా గృహాల వంటి విప్లవాత్మక పథకాలతో పేదల గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్న మహానాయకుడి స్ఫూర్తితో నారా చంద్రబాబు నాయుడు విజన్, నారా లోకేష్ నూతన ఆలోచనలతో పార్టీ అంకితభావంతో ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. లైవ్ స్క్రీనింగ్ ద్వారా ప్రసారమైన మహానాడు ముసాయిదా తీర్మానాల్లో మహిళల సంక్షేమానికి సంబంధించి ప్రకటించిన గణాంకాలు కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపాయి. తల్లికి వందనం, దీపం-2 పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళల రక్షణ కోసం 13 ప్రత్యేక ఫీచర్లతో కూడిన "శక్తి యాప్"ను ప్రవేశపెట్టిన, వితంతువులకు నెలవారీ పెన్షన్ 4వేలకు పెంచడం, అంగన్‌వాడీల జీతాలు, ఆశా వర్కర్ల జీతాలు పెంచడం వంటి చారిత్రాత్మక నిర్ణయాలను గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల రామారావు, వాళ్ల వెంకటేశ్వరరెడ్డి, ఆచంట శ్రీనివాసరావు, పెందుర్తి సుదర్శనరావు, పాయం రామారావు, గొంది చంద్రయ్య, బురఖా కన్నారావు, బిరపు ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సేవలపై ప్రజల్లో సంతృప్తి స్థాయి పెంచే లక్ష్యంగా అధికారులు పనిచేయాలి

కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ



ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ రెవిన్యూ సేవలపై ప్రజల్లో పూర్తి నమ్మకాన్ని, సానుకూల దృక్పథాన్ని పెంచడమే ప్రధాన లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్.. జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ తో కలిసి ఆర్డీఓలు, అన్ని మండలాల తహశీల్దార్లతో కలిసి "రెవిన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయి సిబ్బంది వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైన ఈ సమావేశంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ అర్జీల పరిష్కార పురోగతి, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, రీ సర్వే, మ్యూటిషన్, 22ఏ, రెవిన్యూ రికార్డ్స్ డిజిటలికరణ వంటి అంశాలపై జిల్లా కలెక్టర్.. రెవిన్యూ అధికారులతో క్షుణ్ణంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, రెవిన్యూ క్లినిక్ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించి, ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు. ఒక నెల-ఒక గ్రామం-నాలుగు సందర్శనలు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా అంతట సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అందిన దరఖాస్తులకు వేగవంతమైన పరిష్కారం ఇవ్వాలన్నారు. జిల్లా కలెక్టర్ గా తాను నియోజకవర్గ స్థాయిలో ఈ నెల తునిలో పాల్గొన్నట్లు ఆయన పేర్కొన్నారు. రీ ఓపెన్ అయ్యే అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, సరైన పరిష్కారం ఇవ్వాలన్నారు. ప్రధానంగా రెవిన్యూ సేవలపట్ల ప్రజల సంతృప్తి స్థాయిని పెంచాలన్నారు. ఇందుకు అధికారులు చిత్తశుద్ధితో ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. భూముల మ్యుటేషన్లు, రీసర్వే పనులను వేగవంతం చేయడంతో పాటు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, 22ఏ నిషిద్ధ భూముల పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రెవిన్యూ రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని చెరువులు, నీటి వనరుల ఆక్రమణలపై గట్టి నిఘా ఉంచాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి డా.టి.తిప్పే నాయక్, కాకినాడ, పెద్దాపురం ఆర్డీఓలు ఎస్ మల్లి బాబు, ఎన్.శ్రీధర్, కేఆర్ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణి, అన్ని మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## బడి పిలుస్తోంది కార్యక్రమంలో ఎన్రోల్మెంట్ డ్రైవ్

ఇంటింటా ప్రచారం నిర్వహించిన రావులపాలెం మండల విద్యాశాఖ అధికారి



ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట

మండలంలోని గోపాలపురం గ్రామంలో బుధవారం "బడి పిలుస్తోంది" కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల నమోదు (ఎన్రోల్మెంట్) డ్రైవ్ నిర్వహించారు. ఐదు సంవత్సరాలు నిండిన బడి ఈడు పిల్లలను సమీప ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే లక్ష్యంతో ఉపాధ్యా యులు, విద్యాశాఖ సిబ్బంది ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మండల విద్యా శాఖ అధికారి బి. శ్రీనివాసరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా అందిస్తున్నామని తెలిపారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న "తల్లికి వందనం", మధ్యాహ్న భోజన పథకం, "సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర" వంటి పథకాల ద్వారా విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, స్కూల్ బ్యాగు లు, నోట్ పుస్తకాలు, షూస్ ఉచితంగా అందజేస్తున్నట్లు వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ను ప్రభుత్వ పాఠశా లలో చేర్పించి ప్రభుత్వ విద్యా సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు వి. శేష్ కుమార్, పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎం. శీతాలత, సిహెచ్. పద్మజ, టీ.రాముడు, సిఆర్ఎంటి ఎం.నాగరాజు ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

## డిజిటల్ మహానాడుతో కొత్తపేటలో టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం

- 10 క్లస్టర్లలో ఘనంగా నిర్వహణ
- కార్యకర్తలే పార్టీకి అసలైన బలం: ఎమ్మెల్యే బండారు.

ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట



కొత్తపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ 44వ మహానాడును డిజిటల్ విధానంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు బండారు సత్యానందరావు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా క్లస్టర్ల వారీగా జరుగుతున్న మహానాడు లో భాగంగా నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లో 10 క్లస్టర్లలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు. మహానాడు కార్యక్రమాలకు ప్రత్యేకతను చాటిచెప్పేలా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఈవీ వాహనంపై వాడపాలెంలోని తన నివాసం నుంచి బయలుదేరి కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన 6వ క్లస్టర్ సమావేశానికి హాజరయ్యారు. అక్కడ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మహానాడు రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమ ప్రారంభంలో పార్టీ గీతాన్ని ఆలపిస్తూ కార్యకర్తల్లో ఉత్తేజం నింపారు. మహానాడు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే, పార్టీ ఆవిర్భావం నుంచి కార్యకర్తలకు ఎన్టీఆర్ అందించిన ప్రేరణను గుర్తు చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తే టీడీపీకి అసలైన బలం అని పేర్కొన్నారు. ఎల్ఈడి స్క్రీన్‌ల ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ప్రసంగాలను కార్యకర్తలతో కలిసి వీక్షించిన ఎమ్మెల్యే, రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సమర్థంగా పనిచేస్తోందన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని వివరించారు. మీడియాతో మాట్లాడిన ఆయన, ఇంధన పొదుపు, సాంకేతిక వినియోగాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో ఈసారి మహానాడును డిజిటల్ రూపంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు క్లస్టర్ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించడం వల్ల గ్రామస్థాయి కార్యకర్తల్లోనూ పాల్గొనాలనే ఆసక్తి పెరిగిందన్నారు. మహానాడు కేవలం రాజకీయ సమావేశం మాత్రమే కాదని, పార్టీ సిద్ధాంతాలు, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలపై చర్చించే మహా వేదిక అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల పక్షాన నిలబడటం టీడీపీ ప్రత్యేకత అని అన్నారు. అనంతరం ఆవిడి శ్యామల గార్డెన్‌లో నిర్వహించిన 8వ క్లస్టర్ మహానాడు, వానపల్లి సొసైటీలో జరిగిన 7వ క్లస్టర్ సమావేశాల్లో కూడా ఎమ్మెల్యే పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. "స్త్రీ శక్తి" ప్రధాన థీమ్‌గా నిర్వహించిన కార్యక్రమాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషంగా నిలిచింది. మహిళా సాధికారతకు టీడీపీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. దేవరపల్లి, గోపాలపురం, రావులపాలెం, ర్యాలీ గ్రామాల్లో నిర్వహించిన మహానాడు కార్యక్రమాల్లో కూడా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. రావులపాలెంలో జరిగిన మహానాడులో గంటి హరీష్ మధుర్ పాల్గొని పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచారు. పార్టీ భవిష్యత్ విజయాలకు కార్యకర్తల సమిష్టి కృషి ఎంతో అవసరమని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ వెల్ఫేర్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహభరితంగా డిజిటల్ మహానాడు



- టీడీపీ కార్యకర్తలకు మహానాడు పసుపు పండుగ
- రెండు క్లస్టర్లలో పసుపు జెండాల రెపరెపలు

ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మహానేత ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తోందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరావు పేర్కొన్నారు. తాళ్లపూడి మండలంలోని రెండు క్లస్టర్లలో బుధవారం డిజిటల్ విధానంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమాలు ఉత్సాహభరితంగా సాగాయి. మండల టీడీపీ అధ్యక్షుడు సిద్దా దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టగా, క్లస్టర్-1 ఇంచార్జి కూచిపూడి గణపతి ఆధ్వర్యంలో తాళ్లపూడి సాయితేజ థియేటర్‌లో, క్లస్టర్-2 ఇంచార్జి గెడ్డం జగన్ ఆధ్వర్యంలో బల్లిపాడు కాకర్ల కళ్యాణ మండపంలో మహానాడు సమావేశాలు నిర్వహించారు. టీడీపీ కార్యకర్తలకు మహానాడు పెద్ద పండుగలతో సమానమని యువగళం నాయకుడు కాకర్ల సత్యేంద్ర ప్రసాద్ తెలిపారు. పార్టీ కుటుంబ సభ్యులంతా ఒకేచోట చేరి ఆనందాన్ని పంచుకునే వేదిక మహానాడని పేర్కొన్నారు. మహిళలకు రాజకీయాల్లో గుర్తింపు, అవకాశాలు కల్పించిన పార్టీ టీడీపీ అని ఏఎంసీ వైస్ చైర్మన్ రేకపల్లి మంగామణి అన్నారు. కార్యక్రమానికి ముందు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ ఇంచార్జి శివప్రసాద్, ద్విసభ్య కమిటీ నాయకులు జొన్నలగడ్డ వెంకటసుబ్బరాయ చౌదరి, కంటమని రామకృష్ణ, మండల టీడీపీ అధ్యక్షులు సిద్దా దుర్గాప్రసాద్, టీడీపీ యువనాయ కుడు అల్లూరి విక్రమాదిత్య, సీనియర్ నాయకులు కోటా రు వెంకట్రావు, రాజమండ్రి పార్లమెంటరీ అధికార ప్రతి నిధి నామన పరమేశ్వరరావు, ఉడతా వీరేంద్ర, పైడిమెట్ట ఎత్తిపోతల పథకం అధ్యక్షులు ముళ్లపూడి శ్రీ రామచంద్రం మూర్తి, సింహాద్రి జనార్దన్, మాజీ ఎంపీటీసీ పెదపాటి కృష్ణమోహన్, అన్నంరెడ్డి సత్తిబాబు, మద్దుకురి శంకరం, చలపాటి ప్రకాష్, ఏ ఎం సి వైస్ చైర్మన్ రేకపల్లి మంగామణి, రాకపల్లి ముత్యాలరావు, బాడపాటి గంగరాజు, కాకర్ల సత్యేంద్ర, కైగాల శ్రీను, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎంపీ అంబిక




ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ నగరంలోని క్లస్టర్-6, బుధవారం అర్బన్ ఎమ్మెల్యే కార్యాలయం, రాంనగర్‌లో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ హైబ్రిడ్ మహానాడు-2026 కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఎంపీ అంబికా మాట్లాడుతూ ఈ సందర్భంగా తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక, టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జిల్లా టిడిపి అధ్యక్షులు పూల నాగరాజు, టిడిపి జోనల్ కో ఆర్డినేటర్ రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి, టిడిపి ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. పసుపు పండుగ మహానాడును ఈసారి మరింత వైభవంగా, పండుగ వాతావరణంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారన్నారు. రాష్ట్రమంతా పసుపు జెండా రెపరెపలాడుతోంది. దేశం ఔరా అనేలా... తెలుగుజాతి మురిసేలా... హైబ్రిడ్ విధానంలో ఈసారి మహానాడు-2026 నిర్వహించడం గర్వకారణం. మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు నారా లోకేష్ తో కలిసి పార్టీ జెండా ఆవిష్కరణతో మహానాడు-2026 పండుగ ఘనంగా ప్రారంభమైందన్నారు. ఈ సందర్భం గా టీడీపీ వ్యవస్థాపకులు అన్న ఎన్టీఆర్ కి నివాళులు అర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి ఎన్టీఆర్ అభిమానులు, తెలుగు దేశం పార్టీ అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనా రాయణ డి.హీరేహాళ్ మండలంలోని శ్రీ ఆంజనేయ స్వామి టెంపుల్ కళ్యాణ మండపంలో నిర్వహించిన డిజిటల్ మహానాడు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమ ప్రారంభంలో జ్యోతి ప్రజ్వలన అనంతరం అన్న నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ శ్రీ బోయ గంగాధర్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు నాగరాజు, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు రెడ్డి, మండల కన్వీనర్ మోహన్ రెడ్డి, ఎంపీటీసీ మొందు మల్లికార్జున, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మహానాడు - 2026ను పసుపు పండుగలా విజయవంతం చేయాలనే ఉత్సాహంతో కార్యకర్తలు ముందుకు రావడం ఎంతో ఆనందంగా అనిపించింది. "నా తెలుగుదేశం - నా బాధ్యత" అనే భావంతో ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయడం అభినందనీయం అని అన్నారు.

## నీలకంఠాపురంలో నూతన లైబ్రరీ భవనానికి ఘనంగా భూమి పూజ చేసిన మాజీ మంత్రి ఎన్. రఘువీరారెడ్డి



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు, యువతకు జ్ఞాన సంపదను అందించేందుకు నీలకంఠాపురం గ్రామంలో నూతన లైబ్రరీ భవన నిర్మాణానికి బుధవారం ఘనంగా భూమి పూజ నిర్వహించారు. నీలకంఠాపురం దేవస్థానం కమిటీ చైర్మన్, మాజీ మంత్రి ఎన్. రఘువీరారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఈ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎన్. రఘువీరారెడ్డి మాట్లాడుతూ.. నీలకంఠాపురం గ్రంథాలయానికి ఎంతో ఘనమైన చరిత్ర ఉందన్నారు. సుమారు 46 సంవత్సరాల క్రితమే గంగలవాయిపాళ్యం, గోవిందపురం పంచాయతీలకు చెందిన గ్రామాల పెద్దలు చందాలు వసూలు చేసి, ఎంతో కష్టపడి ఈ లైబ్రరీని నిర్మించారని ఆయన గుర్తు చేసుకున్నారు. నాటి తరం జ్ఞాపకాలకు, చదువుల ప్రాముఖ్యతకు సజీవ సాక్ష్యంగా నిలిచిన ఈ గ్రంథాలయాన్ని నేటి తరానికి అనుగుణంగా, ఆధునిక వసతులతో పునర్నిర్మించేందుకు తన సోదరులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ శాంతా జయరాంముందుకు రావడంఎంతో అభినందనీయమని రఘువీరారెడ్డి కొనియాడారు. ఈ నూతన లైబ్రరీ భవనం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతకు ఎంతో ప్రయోజనకరంగా మారనుందని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పెద్దలు, దేవస్థానం కమిటీ సభ్యులు, వైద్యాధికారులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గం లో అట్టహాసంగా ప్రారంభమైన వర్చువల్ మహానాడు

**అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన ఎమ్మెల్యే అమిలినేని**



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

పసుపు సైనికులతో కలసి వర్చువల్ మహానాడులో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తెలుగుదేశం పార్టీ పసుపు సైనికుల ప్రధాన పండుగ పసుపు పండుగ మహానాడు కార్యక్రమాన్ని ఈ ఏడాది ఇందన పొదుపులో భాగంగా వర్చువల్ విధానంలో అది కూడా ప్రతి క్లస్టర్ పరిధిలో నిర్వహిస్తుండగా బుధవారం కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని సిరి కన్వెన్షన్‌లో జరుగుతున్న వర్చువల్ మహానాడుకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ స్థానిక నాయకులతో కలసి పాల్గొని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసి వర్చువల్ గా జరుగుతున్న మహానాడులో జాతీయ నాయకుల ప్రసంగాలను వినడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళ్యాణ్ దుర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పవర్ గేర్ కార్మికుల నిరసన విరమణ

**-బకాయి వేతనాల చెల్లింపుకు యాజమాన్యం హామీ**




ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం రూరల్ మండల పరిధిలోని తూమకుంట పారిశ్రామిక వాడలో ఉన్న పవర్ గేర్ పరిశ్రమ కార్మికులు తమ ఉద్యమానికి విరామం ప్రకటించారు. బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ గత 13 రోజులుగా పారిశ్రామిక వాడ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో యాజమాన్యం వేతనాల చెల్లింపుకు కార్మిక శాఖకు లేక రాయడంతో తాత్కాలికంగా ఉద్యమానికి విరామం ఇచ్చినట్లు కార్మిక సంఘం అధ్యక్షులు రవికుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తూమకుంట పారిశ్రామిక వాడలోని పవర్ గేర్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు తమకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ 13 రోజులుగా నిరసనలు తెలపడం జరిగిందని తెలిపారు. ఇందుకు స్పందించిన యాజమాన్యం జూన్ 10వ తేదీ లోపు కార్మికుల బకాయిలు చెల్లిస్తామని హామీ ఇస్తూ కార్మిక శాఖ డిప్యూటీ లేబర్ కమిషనర్ కు లేఖ రాయడం జరిగిందని, దీంతో డిప్యూటీ లేబర్ కమిషనర్ సూచనల మేరకు, యాజమాన్యం మాటను గౌరవిస్తూ తాత్కాలిక నిరసనలను విరమిస్తున్నట్టు తెలిపారు. కార్మికుల నిరసనలకు మద్దతు తెలిపిన సిపిఐ, ఏఐటియుసి, ఎస్.యు.సి.ఐ, ఏఐటియూసి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు శివప్ప, నాయకులు ఆనంద్, సోమశేఖర్, శ్రీనాథ్, మారుతీ రెడ్డి, నరసింహులు దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో ఘనంగా వర్చువల్ మహానాడు

**ఎన్టీఆర్‌కు నివాళులర్పించిన డాలర్స్ దివాకర్ రెడ్డి, పనబాక లక్ష్మి**



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి పార్లమెంట్ 4వ క్లస్టర్ ఇన్‌చార్జ్ శ్రీధర్ వర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన "వర్చువల్ మహానాడు" కార్యక్రమం తిరుపతిలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్, టీడీపీ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు అనబాక లక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమ ప్రారంభంలో డాలర్స్ దివాకర్ రెడ్డి, పనబాక లక్ష్మి, శ్రీధర్ వర్మ పార్టీ శ్రేణుల సమక్షంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ సిద్ధాంతాలే ప్రతి కార్యకర్తకు స్ఫూర్తి కావాలని అన్నారు. బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలబడి ప్రతి కార్యకర్త సైనికుడిలా పార్టీ కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే పార్టీ జాతీయ అధ్యక్షుడు ఎన్ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ సారథ్యంలో పార్టీని మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ సమావేశంలో తిరుపతి పార్లమెంట్ 4వ క్లస్టర్ పరిధిలోని వార్డు అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా.. యం. పి. వై. కె. పురస్కారాల మహాసభ





ప్రజాభూమి ప్రతినిధి,హైదరాబాద్:

హైదరాబాద్ రవీంద్రభారతిలో యం. పి. వై. కె. ఎంపిక అవార్డుల మహాసభ అంగరంగ వైభవంగా జరిగింది.కళారత్న డా. బిక్కి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ప్రముఖ కవులు పి. శ్రీనివాస్ గౌడ్, ప్రొఫెసర్ జి. వి. రత్నాకర్ లు వివిధ సాహిత్య ప్రక్రియల్లో విశేషకృషి చేసిన రచయితలకు మద్దూరి నగేష్ బాబు, పైడి తెరేష్ బాబు,కలేకూరి ప్రసాద్,ఏటూరి వెంకయ్యానాయుడు శకుంతల పేరుతో నగదు పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ మహాసభలో పద్మశ్రీ కొలకలూరి ఇనాక్, గోరేటి వెంకన్న, డా. నాళేశ్వరం శంకరం,ఏనుగు నరసింహారెడ్డి, డా. జెల్ది విద్యాధర్, యాకూబ్, డా. కోయి కోటేశ్వరావ్,చినవీరభద్రుడు,మౌనశ్రీ మల్లిక్,శీలా సుభద్రాదేవి,చిన్ని నారాయణరావు, ఏటూరి నాగేంద్ర, కలిమిశ్రీ తదితరులు పాల్గొన్నారు. దళితనాయకులు మల్లెల వెంకట్రావు, నీలం నాగేంద్రరావు, యల్లయ్యలు దళిత కవిత్రయం గురించి అద్భుతంగా ప్రసంగించారు.వీరితో పాటు గోరేటి వెంకన్న చారిత్రాత్మక ప్రసంగం చేశారు.ఈ సందర్భంగా సుబ్బరావమ్మ గోపాలస్వామి ఫౌండేషన్ తరపున స్మారక పురస్కారాలను బండ్ల మాధవరావ్, పెద్దింటి అశోక్ కుమార్ లకు అందజేశారు.ప్రధాన పురస్కారాలను డా. కోయి కోటేశ్వరావు,నక్కా విజయరామరాజు,పలమనేరు బాలాజీ,హిమజలు అందుకున్నారు. మిగిలిన అవార్డులను కంఠ బంగారాజు,జాజుల గౌరి,సుధాము రళి, చిన్ని నారాయణ తదితరులకు ప్రదానం చేశారు.ఇదే వేదికపై పైడి తెరేశ్ బాబు స్మారక సంచికతో పాటు చిన్ని నారాయణరావు రాసిన"వెలుగుపూల వసంతం" ఏటూరి నాగేంద్రరావు కవితాసంపుటి"ఒక అశాంతుడి స్వప్నం "పుస్తకాలను ఆవిష్కరించారు.ఏనుగు నరసింహారెడ్డి, ప్రొ. జి. వి. రత్నాకర్, పి. శ్రీనివాసగౌడ్, మౌనశ్రీ మల్లిక్, ప్రొ. డి.వెంకటేశ్వర్లు పుస్తక సమీక్షలు అద్భుతంగా చేశారు.తెలుగు సాహితీ చరిత్రను మలుపు తిప్పిన ఈ మహా పురస్కారాల సభలో రెండు రాష్ట్రాల కవులు, సాహితీవేత్తలు, దళిత, బహుజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.దళిత కవిత్రయం మద్దూరి నగేష్ బాబు, పైడి తెరేశ్ బాబు, కలేకూరి ప్రసాద్ లు దళిత సాహిత్యమే.. అసలు సిసలైన సాహిత్యంగా ఎలా నిరూపించారో.. వక్తలు తెలియజేశారు. దళిత ఈస్తటిక్స్ ను, దళిత భాషను, దళిత అభివ్యక్తిని, దళితజాతికి జరిగిన అన్యాయాలను, చారిత్రక విద్రోహాలను తమ రచనలలో తీవ్రస్వరంతో.. ఎండగట్టిన..వైనాన్ని, విధానాలను వక్తలు అనేకకోణాల్లో వివరించి, విశ్లేషించి సభికులను ఆలోచింపజేశారు.ఇంతటి చారిత్రాత్మకత సంతరించుకున్న పురస్కారాలసభను ఎన్నో వ్యయప్రయాసాలకోర్చి ఏర్పాటు చేసిన నిర్వాహకులు పి. శ్రీనివాస్ గౌడ్, డా. జి. వి. రత్నాకర్ సాహితీ సేవలను వక్తలు వేనోళ్ళ కొనియాడారు.

## శెట్టిపల్లి భూ బాధితులకు వెంటనే న్యాయం చేయాలి

- **ప్రొసీడింగ్స్ జారీ చేయకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరిక**
- **కలెక్టరేట్ వద్ద భారీ ధర్నా నిర్వహించిన శెట్టిపల్లి భూ బాధితుల కమిటీ**





ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి రూరల్

శెట్టిపల్లి భూ బాధిత కుటుంబాలకు వెంటనే ప్రొసీడింగ్స్ జారీ చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శెట్టిపల్లి భూ బాధితుల కమిటీ ఆధ్వర్యంలో తిరుపతి కలెక్టరేట్ వద్ద భారీ ధర్నా నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో మహిళలు, యువకులు, వృద్ధులు, బాధిత కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్నా సందర్భంగా శెట్టిపల్లి భూ బాధితుల కమిటీ నాయకుడు జి. చిన్నబాబు మాట్లాడుతూ శెట్టిపల్లి గ్రామ పరిధిలోని సర్వే నెంబర్లు 387, 388, 402, 403, 409, 410, 411, 425, 426, 475లకు చెందిన సుమారు 450 కుటుంబాలు 2008 సంవత్సరంలోనే చట్టబద్ధంగా ప్లాట్లు కొనుగోలు చేసి ఇళ్ల నిర్మాణం చేపట్టాయని తెలిపారు. అయితే ఇంతకాలం గడిచినా సంబంధిత అధికారులు ప్రొసీడింగ్స్ జారీ చేయకపోవడంతో బాధిత కుటుంబాలు తీవ్ర ఆందోళన, అనిశ్చితి, మానసిక వేదనలో జీవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సొంతింటి కలను నిజం చేసుకోవడానికి జీవితాంతం కష్టపడి కూడబెట్టిన డబ్బుతో స్థలాలు కొనుగోలు చేసిన పేద, మధ్యతరగతి కుటుంబాలు నేడు అధికారుల నిర్లక్ష్యం కారణంగా కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు. ప్రొసీడింగ్స్ లేకపోవడంతో విద్యుత్ కనెక్షన్లు, బ్యాంకు రుణాలు, మున్సిపల్ అనుమతులు, ఆస్తి హక్కులు, రిజిస్ట్రేషన్ సంబంధిత సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ముందుగా అర్హులైన బాధిత కుటుంబాలకు వెంటనే ప్రొసీడింగ్స్ జారీ చేసి న్యాయం చేయాలని, అనంతరం ఎక్కడైనా డబుల్ రిజిస్ట్రేషన్లు లేదా ఇతర సాంకేతిక సమస్యలు ఉంటే వాటిపై సమగ్ర విచారణ నిర్వహించాలని కమిటీ డిమాండ్ చేసింది. బాధితులను అనవసరంగా ఇబ్బందులకు గురిచేయకుండా మానవతా దృక్పథంతో అధికారులు స్పందించాలని కోరారు. జిల్లా కలెక్టర్ స్వయంగా జోక్యం చేసుకొని ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నో సంవత్సరాలుగా న్యాయం కోసం ఎదురు చూస్తున్న కుటుంబాలకు ఇకపై మరింత ఆలస్యం చేయడం అన్యాయమని పేర్కొన్నారు. వెంటనే చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం మీడియా ప్రతినిధులకు సమస్య వివరాలు తెలియజేస్తూ, బాధితుల న్యాయ పోరాటానికి మద్దతు ఇవ్వాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో శెట్టిపల్లి భూ బాధితులకమిటీ నాయకులు, మహిళలు, యువకులు,కుటుంబసభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శాంతియుతంగా బక్రీద్ జరుపుకోవాలి

### -జిల్లాలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు -శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

శాంతియుత వాతావరణంలో బక్రీద్ పర్వదినాన్ని జరుపుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. బక్రీద్ పండుగ నేపథ్యంలో జిల్లా ఎస్పీ కార్యాలయం నుండి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా విస్తృత భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయబ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని ప్రధాన మసీదులు, మదరసాలు, ఈద్గాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని, సున్నిత ప్రాంతాల్లో నిఘాను మరింత బలోపేతం చేయాలని ఎస్పీ ఆదేశించారు. బీట్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు మొబైల్ పెట్రోలింగ్‌ను ముమ్మరం చేసి ప్రజల్లో భద్రతాభావం కల్పించాలని పేర్కొన్నారు. అపోహలు, ఉద్రిక్తతలకు తావివ్వకుండా స్థానిక స్థాయిలో సమన్వయం కొనసాగించాలని సూచించారు. సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగుతోందని తెలిపారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ తదితర వేదికల్లో అభ్యంతరకర పోస్టులు, విద్వేషపూరిత సందేశాలు పంపిణీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసులు 24 గంటలు సోషల్ మీడియా గ్రూపులను పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు. పండుగ సందర్భంగా రద్దీ అధికంగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా వాహన రాకపోకలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. జంతు వధశాలల వద్ద పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల్లో ఎలాంటి అంతరాయం లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. త్యాగం, సహనం, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పర్వదినాన్ని జిల్లా ప్రజలు శాంతి సామరస్యాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## ఆగని పారిశుద్ధ్య కార్మికుల ఆందోళన

**-సమస్యల పరిష్కారంపై తొమ్మిది రోజులుగా నిరసన**




ప్రజాభూమి, హిందూపురం టౌన్

మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని గత తొమ్మిది రోజులుగా చేపడుతున్న నిరసన బుధవారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ, మృతి చెందిన, విశ్రాంతి పొందిన 20 మంది కుటుంబ సభ్యులకు వెంటనే పని కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని జిల్లా వ్యాప్త ఉధృతం చేస్తామన్నారు. ఆప్కాస్ కార్మికులకు మద్దతుగా మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు బాబా, రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వర్ గౌడ్ మద్దతు తెలియజేసి మాట్లాడుతూ, కార్మికుల న్యాయబద్ధమైన సమస్యల పరిష్కారానికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి విఆర్ రాము, హిందూపురం మున్సిపల్ యూనియన్ కార్యదర్శి మురళి, అధ్యక్షులు నరసింహమూర్తి, కోశాధికారి మల్లయ్య, ఉపాధ్యక్షులు శ్రీరాములు, రామాంజనప్ప, రంగనాథ్, సహాయ కార్యదర్శి చంద్రశేఖర్, మంజు, ప్రదీప్ మహిళ లీడర్స్ మహేశ్వరమ్మ, కవితమ్మ, ఈశ్వరమ్మ, గంగ రత్నమ్మ, బాధితులు శివానంద్, సుబ్బలమ్మ, గంగమ్మ, జయమ్మ, ఓబులమ్మ, నాగమ్మ, మాలక్క, హనుమంతు, నరసప్ప, ఓబులేసు వెంకటరమణ సిపిఐ కాలనీ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రీసర్వే పనులను వేగవంతం చేయాలి

**- : నార్పల మండలం చామలూరు గ్రామంలో రీసర్వే పనులను తనిఖీ చేసిన జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణు చరణ్**



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

రీసర్వే పనులను వేగవంతం చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణు చరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం నార్పల మండలం చామలూరు గ్రామంలో రీసర్వే పనులను జిల్లా ఇంచార్జి కలెక్టర్ తనిఖీ చేశారు. రీసర్వే కింద చేపట్టిన గ్రౌండ్ ట్రూ థింగ్, ఇతర ప్రక్రియల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వే పనులను సజావుగా చేపట్టడం లేదని, సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. గ్రామంలో ఎక్కువ టీములను ఏర్పాటు చేసి వేగవంతంగా రీసర్వే చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇబ్బందులు లేకుండా రీసర్వే చేయాలని సూచించారు. ఇందులో రైతులతో మాట్లాడి రీసర్వే ఎలా జరుగుతోంది, తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చామలూరు గ్రామంలో స్వర్ణ గ్రామ సచివాలయాన్ని జిల్లా ఇంచార్జి కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బిఎల్‌ఓలతో ఇంటరాక్ట్ అయ్యారు. బిఎల్ఓ మొబైల్ అప్లికేషన్ లో ఫ్యామిలీ మ్యాపింగ్ ఎంత శాతం పూర్తయిందని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్ మూర్తి, మండల సర్వేయర్ బ్రహ్మానందం, సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7
గురువారం 28 మే 2026

# క్రైస్తవులకు షెడ్యూల్డ్ కులాల హోదా పునరుద్ధరణ అంశంపై కే జీ బాలకృష్ణకు వినతి

## దళిత క్రైస్తవుల ఎస్సీ హోదాపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టమైన వైఖరి ఇవ్వాలి

## దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్

ప్రజాభూమి,పులివెందుల



దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షు డు డాక్టర్ కోలా ప్రసాద్ న్యూఢిల్లీలో కే జీ బాలకృష్ణను కలసి దళిత క్రైస్తవులకు, షెడ్యూల్ కులాల వారికి ఎస్సీ హోదా పునరుద్ధరణ అంశంపై ఆయనకు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మతం మారినంత మాత్రాన దళితులపై కొనసాగుతున్న సామాజిక వివక్ష, అంటరానితనం, గ్రామ బహిష్కరణలు, స్మశానల వివక్ష ,దాడులు ఆగలేదని ఆయన అన్నారు. దళిత క్రైస్తవుల సమస్యలపై గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపడం జరిగిందన్నారు. అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కూడా దళిత క్రైస్తవుల హక్కులకు మద్దతుగా అసెంబ్లీలో తీర్మానం చేసిందన్నారు. ఇది సామాజిక న్యాయం పట్ల వారి నిబద్ధతకు నిదర్శనమని ఆయన పేర్కొ న్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా గతంలో దళిత క్రైస్తవులను ఎస్సీ హోదాలకు అనుకూలంగా తీర్మానం చేసిన విషయం రాష్ట్ర ప్రజలకు తెలుసు అన్నారు. ఎన్నిక ల సమయంలో దళితులకు బీసీలకు, మైనార్టీలకు హామీలు ఇచ్చిన చంద్రబాబు నాయుడు ఇప్పుడు దళిత క్రైస్తవుల ఎస్సీ హోదా అంశంపై స్పష్టమైన వైఖరి ప్రకటించాలన్నారు. ప్రస్తుతం ఇండియా ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న ఆయన కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చే ధైర్యం చూపాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షను ప్రతిబింబిస్తూ కేంద్రాన్ని నిలదీయాలని ఆయన డిమాండ్ చేశారు.1931 హాటన్ నివేదిక నుండి జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్ వరకు అన్ని అధ్యయనాలు దళిత క్రైస్తవులపై కుల వివక్ష కొనసాగుతూనే ఉందని తేల్చాయి అన్నారు. అయినప్పటికీ 1950 ప్రెసిడె న్షియల్ ఆర్డర్ పేరుతో కోట్లాది మంది రాజ్యాంగ హక్కులకు దూరమవుతున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.భారత పార్లమెంట్ ఇప్పటికే 1956లో సిక్కు మతాన్ని అనుసరించే దళితులను ఎస్సీ జాబితాలో చేర్చింది అన్నారు. తరువాత 1990లో బౌద్ధ మతాన్ని స్వీకరించిన దళితులకు కూడా అదే హక్కులను విస్తరించింది. అంటే మతం మారినా కుల వివక్ష కొనసాగుతుం దని కేంద్ర ప్రభుత్వం అప్పుడే అంగీకరించింది అన్నారు. అదే న్యాయాన్ని ఇప్పుడు దళిత క్రైస్తవులకు కూడా వర్తింపజేయాలి అని పేర్కొన్నా రు.దళిత క్రైస్తవుల భవిష్యత్తుకు సంబంధించిన ఈ అత్యంత కీలకమైన అంశంపై ఇక ఆలస్యం చేయకూడదు అన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకుని బాలకృష్ణన్ కమిషన్ త్వరితగ తిన తన తుది నివేదికను సమర్పించేలా చర్యలు తీసుకోవాలి ఆయన కోరారు. శతాబ్దాలుగా న్యాయం కోసం ఎదురుచూస్తున్న దళిత క్రైస్తవ సమాజాన్ని ఇక మరింత నిరీక్షింపజేయకూడదు అని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. నరేంద్ర మోదీప్రభుత్వం వెంటనే చట్టసవరణ చేసి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్ట రక్షణలను కూడా వర్తింపజేసే విధంగా చూడాలని ఆయన కోరారు.

# ప్రతిష్టాత్మకంగా హైబ్రిడ్ మహానాడు వేడుకలు

## మున్సిపాలిటీలో టిడిపి జెండా ఎగరవేయడమే మన లక్ష్యం - ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించిన బీటెక్ రవి దంపతులు



ప్రజాభూమి,పులివెందుల

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండు రోజుల పసుపు పండుగ హైబ్రిడ్ మహానాడు వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహభరిత వాతావ రణంలో కొనసాగుతున్న తరుణంలో బుధవారం పులివెందుల టీడీపీ కార్యాలయంలో పార్టీ ఇంచార్జ్ బీటెక్ రవి పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటా నికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహానాడు డిజిటల్ ప్రత్యక్ష ప్రసారాన్ని పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి వీక్షించా రు. పార్టీ అధినేత ప్రసంగం,మహానాడు తీర్మానాల ను డిజిటల్ స్క్రీన్ల ద్వారా ఆసక్తిగా వీక్షించిన పసుపు శ్రేణులు నూతన ఉత్సాహాన్ని కనబరిచా రు.ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ మహానాడు అనేది కేవలం పార్టీ పండుగ మాత్రమే కాకుండా, కార్యకర్తలకు దిశానిర్దేశం చేసే చైతన్య వేదిక అని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతను అనుసంధానం చేసి నిర్వహిస్తున్న ఈ హైబ్రిడ్ మహానాడును ప్రతి కార్యకర్త విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జరగబోయే ఎన్నికల్లో టిడిపి జెండాను ఎగరవేసే విధంగా ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి వెంకటరామిరెడ్డి, మహబూబ్ బాషా, అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి, నల్లగారి భాస్కర్ రెడ్డి, పుష్పనాథ్ రెడ్డి, విశ్వనాధ్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పోరుమామిళ్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నెహ్రూ వర్ధంతి

ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నెహ్రూ వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ పోరుమామిళ్ల మండల అధ్యక్షుడు అన్వర్, జవహర్ బాలమంచ్ జిల్లా అధ్యక్షుడు పుల్లూరు భాష గార్ల ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి ముఖ్యఅతిథిగా పాల్గొని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విజయ జ్యోతి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర సిద్ధించడంలో కీలకమైన పాత్ర పోషించి,అనేక సంవత్సరాలు జైలు జీవితం గడిపి భారతదేశానికి మొట్టమొదటి ప్రధానిగా తన సేవలను అందించి మనదేశాన్ని ప్రపంచ పటంలో ఒక దిక్సూచిగా నిలబెట్టిన ఘనమైన చరిత్ర కలిగిన గొప్ప మహనీయుడు నెహ్రూ అని ఆమె కొనియాడారు. ఆయన సేవలు నేటికీ చిరస్మరణీయమని గొప్ప జాతీయవాదిని ఈ సందర్భంగా ఆయనను గుర్తు చేసుకున్నారు. నివాళులు అర్పించిన అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ నేడు భారతదేశం మత విద్వేషాలతో విలవిలాడుతుందని భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేటికీ వారి పంతా దేశ అభివృద్ధి కాదని విద్వేషాలను రెచ్చగొట్టి ఓటు బ్యాంకు రాజకీయం చేయడమే వారికి పనిగా మారిందని, ఇలాంటి తరుణంలో భావి భారత ప్రధానిగా రాహుల్ గాంధీయే సరైన నాయకుడని ఆయనను ప్రధాని చేసుకునేందుకు ప్రతి ఒక్క భారతీయుడు ముందుకు రావాలని ఈ సందర్భంగా యువతరానికి ప్రతి ఒక్కరికి రాజకీయంగా అవకాశం కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ ఆహ్వానం పలుకుతుందని, వైయస్ షర్మిల రెడ్డి కూడా రాష్ట్ర వ్యాప్తంగా నాయకులకు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో మంచి అవకాశం ఉందని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిస్తూ ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది ఇతర పార్టీలకు చెందిన నేతలను, కార్యకర్తలు వైఎస్ షర్మిలా రెడ్డి సమక్షంలో అన్ని జిల్లాల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారని ఆమె గుర్తు చేశారు. నేడు బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేటి వరకు ఎలక్షన్ల సమయంలో ఏదో ఒక అలజడి సృష్టించడం ఎలక్షన్లు అయిపోయిన తర్వాత ప్రతిసారి ఏదో ఒక రూపంలో ధరలను పెంచడం జరుగుతుందని ఇటీవల ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన వెంటనే పెట్రోల్,





డీజిల్ ధరలు విపరీతంగా పెంచుతూ దాదాపు 8 రూపాయలు పెట్రోల్ పైన 7 రూపాయలు డీజిల్ పైన వారం వ్యవధిలో నాలుగు సార్లు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆమె దుయ్యబట్టారు. కేవలం ఎన్నికల కోసమే భారతీయ జనతా పార్టీ భారతదేశాన్ని పాలిస్తుంది తప్ప ప్రజల శ్రేయస్సు కోసం కాదని ఆమె మండిపడ్డారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా అన్ని స్థానాల్లో పోటీ: స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా అన్ని స్థానాల్లో పోటీ పెట్టబోతున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు విజయ జ్యోతి ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక నాయకత్వాన్ని బల పరచాలని ఉద్దేశ్యంతో షర్మిలా రెడ్డి ఆదేశానుసారం జిల్లాలో ప్రతి ఒక్క స్థానంలో ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు సర్పంచుల స్థానాలకు పోటీ ఉంటుందని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. రాచమల్లు కేవలం సాక్షి పేపర్ చూస్తే సరిపోదు గత మూడు రోజులుగా రాజారెడ్డి, రాజశేఖర్ రెడ్డి పై వస్తున్నటువంటి ఆరోపణలకు జవాబిస్తూ ఎప్పుడో చనిపోయిన వ్యక్తులపైన నిరాధారమైనటువంటి ఆరోపణలు చేయడం కరెక్ట్ కాదని కేవలం నాణానికి ఒకవైపు మాత్రమే చూడటం ఎంతవరకు సమంజసం అని పులివెందులలో, కడప జిల్లాలో రాజశేఖర్ రెడ్డి రాజారెడ్డి వారి హయాంలో అభివృద్ధిని కూడా ఒకసారి చూడాలని తెలుగుదేశం నాయకులంతా కూడా దానిపైన కూడా మాట్లాడాలని ఆమె చెబుతూ, వైఎస్ఆర్సిపి నాయకులు ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మీరు కేవలం సాక్షి పేపర్ చూస్తే సరిపోదని "ఎక్స్" వేదిక ద్వారా నిన్న రాజారెడ్డి, రాజశేఖర్ రెడ్డి పై వస్తున్నటువంటి ఆరోపణలకు వైఎస్ షర్మిల రెడ్డి పూర్తిగా ఖండించారని వాటిని కూడా ఒకసారి గమనించాలని కుటుంబ సమస్యల పైన మీరు మాట్లాడం పక్కనపెట్టి ప్రొద్దుటూరు నియోజకవర్గ సమస్యలపై, రాష్ట్ర సమస్యలపై మాట్లాడితే బాగుంటుందని ఆమె హితవు పలికారు. ఈ విలేకరుల సమావేశంలో కాశినాయన మండల అధ్యక్షులు ఖాజావలి, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ముజాహిద్, సోహెల్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకాలు

## -ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చిన మణికంఠుడు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పార్నపల్లి రోడ్డు కోతి సమాధి సమీపం లో కొలువై ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి విశేష పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయాస్తమ ఆలయ వ్యవస్థాపకులు గురు స్వామి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం,సహస్రనామార్చన, బిల్వ అర్చన,అష్టోత్ర శతనామావళి,తదితర పూజ కైకర్యాల అనంతరం అయ్యప్ప స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గురుస్వామి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో కార్తీక మాసం, 365 రోజులలో ప్రతి నిత్యము బుధవార రోజులలో స్వామివారికి విశేష పూజలు ధూప దీప నైవేద్యాలు భక్తుల సహాయ సహకారాలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రతి మాసంలో అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రంలో విశేష పూజలు కూడా నిర్వహించడం జరుగుతుం దన్నారు. సాయంకాల సమయాన భజన కార్యక్ర మాలు భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను అయ్యప్ప స్వాములకు భక్తులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వా హకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# త్యాగం, మానవత్వానికి ప్రతీక బక్రీద్ పండుగ

## - ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్

ప్రజాభూమి,పులివెందుల



బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ పండుగ త్యాగం, విశ్వాసం, అల్లాహ్ ఆజ్ఞల పట్ల సంపూర్ణ విధేయతకు ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. హజ్రత్ ఇబ్రాహీం (అలైహిస్సలాం) చూపిన సమర్పణ, త్యాగ భావం మానవాళికి ఆదర్శమని అన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే సమాజ శ్రేయస్సు, పరస్పర ప్రేమ, సోదరభావం, మానవతా విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఈ పండుగ సందేశం అందిస్తోందని తెలిపారు. బక్రీద్ పర్వదినం రాష్ట్ర ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, ఆరోగ్యం, సౌభాగ్యాలను నింపాలని ఆకాంక్షించారు. సమాజంలో సామరస్యం, ఐక్యత మరింత బలోపేతం కావాలని అల్లాహ్‌ను ప్రార్థిస్తున్నట్లు అబ్దుల్ అజీజ్ తెలిపారు.

# గోదావరి సహా రాష్ట్ర ప్రధాన నదుల్లో కాలుష్య నివారణకు "ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ టాస్క్ ఫోర్స్" ఏర్పాటు

ప్రజాభూమి, అమరావతి,

గోదావరి పుష్కరాలు--2027 దృష్ట్యా గోదావరి నది సహా రాష్ట్రంలోని ప్రధాన నదుల్లో కాలుష్య నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ చర్యలను సమర్థవంతంగా అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం "ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ టాస్క్ ఫోర్స్"ను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాజమహేంద్రవరం వద్ద గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం తెలిపింది. పర్యావరణ, అటవీ శాఖ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ టాస్క్ ఫోర్స్‌లో మున్సిపల్ పరిపాలన, పంచాయతీరాజ్, పరిశ్రమలు, వ్యవసాయం, మత్స్యశాఖ, పర్యాటక, దేవాదాయ, నీటిపారుదల, గ్రామీణ నీటి సరఫరా శాఖల ఉన్నతాధికారులతో పాటు తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కాకినాడ, కోనసీమ, పోలవరం జిల్లాల కలెక్టర్లు సభ్యులుగా ఉంటారు. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. టాస్క్ ఫోర్స్ ప్రతి పక్షం సమావేశమై గోదావరి మరియు ఇతర ప్రధాన నదుల్లో కాలుష్యానికి దారితీసే అంశాలను గుర్తించి, వాటి నివారణకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి అమలు పురోగతిని సమీక్షించనుంది. పుష్కరాల సందర్భంగా భక్తులకు పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణం కల్పించడమేలక్ష్యంగా ప్రభుత్వం ముందస్తుచర్యలు చేపడుతోందని తెలిపారు.

# ఎన్టీఆర్ స్ఫూర్తితో మహానాడు వేడుకలు ఘనంగా ప్రారంభం

## - పెద్ద సంఖ్యలో కదలిన పసుపు సైన్యం



ప్రజాభూమి, సిద్ధవటం: తెలుగు రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత నందమూరి తారక రామారావు సేవలను స్మరించుకుంటూ సిద్ధవటం గ్రామ శివారులోని ఉషా గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో టిడిపి నేతలు రెండు రోజుల మహానాడు కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించారు. పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి స్థాపించిన తొమ్మిది నెలల్లోనే ప్రజా ఆశీస్సులతో అధికారం చేపట్టి చరిత్ర సృష్టించిన నాయకుడు ఎన్టీఆర్ అని నేతలు కొనియాడారు. మహానాడుకు పెద్ద ఎత్తున కార్యకర్తలు, మహిళలు హాజరై "జై ఎన్టీఆర్" నినాదాలతో సభా ప్రాంగణాన్ని మార్మోగించారు. పేదల సంక్షేమానికి ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన రూ.2 కిలో బియ్యం పథకం చిరస్మరణీయమని పేర్కొంటూ, ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆయన స్ఫూర్తితో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రాజశేఖర్‌తో పాటు పలువురు నాయకులు, మాజీ సర్పంచులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి

## -టిడిపి సీనియర్ నేత పుత్తబాబు పిలుపు

ప్రజాభూమి, సిద్ధవటం:



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త పునరంకితం కావాలని ఉప్పరపల్లె గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు పుత్తబాబు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. పేద, బడుగు, బలహీన వర్గాల సామాజిక, ఆర్థిక అభ్యున్నతి కోసం ఎన్టీఆర్ తన జీవితాంతం కృషి చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి, పేదలకు సంక్షేమ పాలన అందించిన ధీశాలి ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. ముఖ్యంగా వెనుకబడిన తరగతులకు రాజకీయంగా, సామాజికంగా వెన్నెముకగా నిలిచింది కేవలం తెలుగుదేశం పార్టీ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు.సిద్ధవటం మండల కేంద్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివెళ్తున్నట్లు పుత్తా బాబు వెల్లడించారు. ఈ మహానాడు పండుగ ద్వారా పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం, భవిష్యత్తుపై స్పష్టమైన దిశానిర్దేశం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ఆదేశాల మేరకు తామంతా కట్టుబడి ఉన్నామని, గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడానికి నిరంతరం శ్రమిస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీ సాధించబోయే విజయాల్లో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని, అందరూ సమిష్టిగా, సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా పుత్తబాబు కోరారు.

# చెంచులక్ష్మి కాలనీలో పరిసరాల శుభ్రతపై అవగాహన

ప్రజాభూమి, సిద్ధవటం:



పి కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సిద్ధవటం చెంచులక్ష్మి కాలనీలో బుధవారం పరిసరాల శుభ్రత, సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ డాక్టర్ రంగలక్ష్మి సూచనల మేరకు ప్రజలకు పరిశుభ్రత, వ్యక్తిగత భద్రతపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులను నివారించవచ్చన్నారు. ప్రతి శుక్రవారం నీటి తొట్టెలు, డ్రమ్ములు, ట్యాంకులను ఖాళీ చేసి ఆరబెట్టి కొత్త నీరు నింపాలని సూచించారు. ఆరోగ్య సమస్యలు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు

# మనఊరి కోసం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాధవరం-1 గ్రామానికి చెందిన మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యుడు పుత్తా వెంకట సుబ్బయ్య తన తండ్రి పుత్తా వెంకట నారాయణ 13వ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించారు. కుటుంబ సభ్యుల సహకారంతో మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కొత్తమాధవరం సమీపంలోని శ్రీ కాశినాయన వృద్ధాశ్రమంలో వృద్ధులకు మధ్యాహ్నం అన్నదానం నిర్వహించి, పండ్లు, ఎనర్జీ డ్రింక్స్, బ్రెడ్లు, మిక్చర్, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ అవ్వారు రవిశంకర్ మాట్లాడుతూ వెంకట నారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన జ్ఞాపకార్థం వెంకట సుబ్బయ్య ఈ సేవా కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పుత్తా సుధీర్ రాయల్, సామల చెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధవటం మండలంలో 'బడి పండుగ'.. ప్రభుత్వ స్కూళ్ల బలోపేతమే లక్ష్యం!



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని బొగ్గిడి వారిపల్లె, పాలకొండ్రాయుని పల్లె, నేకనాపురం గ్రామాలలో 'బడి పండుగ' కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల నమోదు పెంపు, విద్యా ప్రమాణాల మెరుగుదలే లక్ష్యంగా అధికారులు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు పాఠశాలలను సందర్శించి, విద్య ప్రాముఖ్యతపై విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏంఈఓలు నాగ రత్న, అరుణ, సి ఆర్ పి హిమవతి తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతా చర్యల్లో భాగంగా రూ.15 లక్షల విలువైన రోడ్డు సేఫ్టీ కిట్లను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్, ఎస్పి లు

**బస్ యాత్ర ద్వారా బ్లాక్ స్పాట్ ల గుర్తింపు . . భద్రతా చర్యలకు ఆదేశం -జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**

**రేడియం స్టిక్కర్ లు పంపిణీ -- రాత్రి ప్రమాదాల నివారణకు కీలక చర్య- ఎస్ పి ఎల్. సుబ్బారాయుడు**



ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,

జిల్లాలో రోడ్డు భద్రతా ప్రమాణాల పెంపును దృష్టిలో ఉంచుకుని రహదారిలో విధులు నిర్వర్తించే సిబ్బందికి సేఫ్టీ కిట్లను అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం తిరుపతి పట్టణంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ రహదారి, పోలీస్ సిబ్బందికి రోడ్ సేఫ్టీ కిట్ లను జిల్లా ఎస్పి ఎల్. సుబ్బారాయుడుతో కలసి జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, ట్రాన్స్పోర్ట్, నేషనల్ హై వేస్ శాఖల సమన్వయం తో రోడ్డు ప్రమాదాల నివారణ పై గత కొన్ని నెలలుగా ముమ్మరంగా చర్యలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ లో భాగంగా ఇటీవల బస్సు యాత్ర నిర్వహించి జిల్లా ఎస్పి తో కలసి బ్లాక్ స్పాట్ లను గుర్తించి, ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యల పై సంబంధిత శాఖల అధికారులకు సూచనలు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా 43 బ్లాక్ స్పాట్ లలో పనులు గుర్తించి 20 పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. మిగిలిన పనులను జూన్ నెల లోపు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. జాతీయ రహదారుల పై ఆగి ఉన్న వాహనాలను ఢీకొట్టే ప్రమాదం కారణంగా మరణాలు సంభవిస్తున్నాయన్నారు. అదేవిధంగా ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించే వారి పై చర్యలు తీసుకోవడానికి జాతీయ రహదారుల పై 11 వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రమాదాలకు గురి అయిన వారికి అత్యవసర వైద్య చికిత్స కొరకు ఆసుపత్రికి తరలించేలించేందుకు వీలుగా వాహనాలను ఏర్పాటు చేయడంతో పాటు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రోడ్డు సేఫ్టీ వాహనాలకు అమార్చడానికి రూ.15 లక్షల విలువైన సేఫ్టీ కిట్ లను అందించడం జరిగిందని, ఇందులో రీఫ్లక్టివ్ జాకెట్లు, ట్రాఫిక్ బటన్ లైట్ లు అందించడం జరిగిందని, వాహనాల తనిఖీ, అతి వేగం నియంత్రణకు ఈ పరికరాలు ఇవిఉపయోగపడుతుందన్నారు. అదే విధంగా రహదారుల మరమ్మత్తుల సమయంలో ఉపయోగించడానికి అవసరమైన సేఫ్టీ ట్రాఫిక్ కోన్స్, రీఫ్లక్టివ్ టేప్స్ అందించడం జరిగిందన్నారు. గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం, సరఫరా నిర్మూలన పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి పెట్టారని, ఇందులో భాగంగా తనిఖీల ద్వారా పట్టుబడిన సుమారు 4,500 కేజి ల గంజాయిని ఇటీవల దహనం చేయడం జరిగిందన్నారు. గంజాయిని సరఫరా చేసినా, వాడినా, దాచి ఉంచినా జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు తీసుకుంటుందని, చట్టపరంగా తీసుకోవలసిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో మొట్టమొదటిసారి తిరుపతి జిల్లాలో సుమారుగా పదివేలకు పైచిలుకు గంజాయి ర్యాపిడ్ టెస్టింగ్ కిట్స్ ను వినియోగిస్తునామన్నారు. ఈ కిట్ లను ఉపయోగించి మూత్ర పరీక్ష ద్వారా అనుమానితులకు పరీక్ష చేయడం జరుగుతుందన్నారు. 5 నిముషాల్లో ఫలితాలు రావడం జరుగుతుందన్నారు. సబ్ డివిజన్ ల పరిధిలో ఈ కిట్ లను అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. గత రెండు సంవత్సరాల కాలంలో జిల్లాలో గంజాయి, రౌడీ షీటర్లు, ఎర్రచందనం పై సుమారు 37 పిడి కేసు లు నమోదు చేయడం జరిగిందన్నారు. వీటితో పాటు మహిళల రక్షణ, లా అండ్ ఆర్డర్, ఎర్ర చందనం అక్రమ రవాణా అరికట్టడం పై ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. సాక్షాత్తు శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువైన ఈ జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా యంత్రాంగం అహర్నిశలు పని చేస్తుందన్నారు. జిల్లా ఎస్పి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ ప్రధాన ధ్యేయంగా జిల్లా యంత్రాంగం పని చేస్తున్నదని పేర్కొన్నారు. జిల్లా మీదుగా అనేక ప్రధాన రహదారులు ఉన్నాయని, తిరుమల పుణ్యక్షేత్ర సందర్శనకు దేశవ్యాప్తంగా ప్రతి రోజూ లక్షలాదిగా భక్తులు తిరుపతికి వస్తుంటారని, ఈ కారణంగా రోడ్డు ప్రమాదాల ప్రమాదాల నివారణకు ప్రయత్నాలు చేయడం జరుగుతున్నదన్నారు. ఇటీవల బస్సు యాత్ర చేసి ప్రమాదాలు అధికంగా జరిగే బ్లాక్ స్పాట్ లను గుర్తించడం జరిగిందని, ఇప్పటివరకు గుర్తించిన బ్లాక్ స్పాట్ ల వద్ద భద్రతా చర్యలు పూర్తి చేశామని తెలిపారు. రాత్రి పూట రోడ్డు పై ఆగి ఉన్న వాహనాల ఢీకొట్టే ప్రమాదం ఉన్నందున వీటిని తరలించే కార్యక్రమం చేస్తున్నామన్నారు. తాగి వాహనాలు నడపడం, అతివేగంగా ప్రయాణించే వాహనాలను కట్టడి చేయడం జరుగుతున్నదన్నారు. హెల్మెట్ ధరించాలని, సీట్ బెల్ట్ పెట్టుకుని వాహనాలను నడపాలని సూచిస్తున్నామన్నారు. వాహనాలకు రేడియం స్టిక్కర్ లు లేని కారణంగా రాత్రి పూట ఆగి ఉన్న వాహనాలు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇటీవల శ్రీకాళహస్తి వెస్ట్ బెంగాల్ నుండి వస్తున్న అంబ్యులెన్స్ ఆగి ఉన్న లారీని ఢీ కొట్టడం వలన 5 మంది అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారన్నారు. ఇటువంటివి జరగకుండా పోలీస్ సిబ్బందికి రేడియం స్టికర్ లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అన్ని పెట్రోల్ బ్యాంక్ ల వద్ద కూడా ఆగి ఉన్న ట్రాక్టర్ లకు రేడియం స్టికర్లు ఉన్నాయా లేవా చూసి స్టికర్లు వేయించాలని సూచించామన్నారు. చట్టాలు, జరిమానాల ద్వారా కాకుండా వాహనదారుల్లో మార్పు ద్వారానే ప్రమాదాలను నివారించగలమని తెలిపారు. రోడ్డు ప్రయాణించే ప్రతి వ్యక్తి కుటుంబం సురక్షితంగా గమ్యం చేరాలంటే రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పై, వాహనాలను అతివేగంగా నడిపే వారి పై, లైసెన్సు లేకుండా వాహనాలు నడిపే వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నెంబర్ ప్లేట్ లు సరిగా లేకుండా ఉన్న వాహనాలను గుర్తించామని, ఈ వాహనాలు అపహరణకు గురి అవుతున్నాయని, వీటిని దొంగిలించిన వ్యక్తులు చట్ట వ్యతిరేక చర్యల్లో వాడుతున్నారని పేర్కొన్నారు. ఆర్టిఏ అనుమతించిన విధానంలో మాత్రమే నెంబర్ ప్లేట్లు వాడాలని కోరారు. నిబంధనల ప్రకారం నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి రవి మనోహరాచారి, ఎస్ఈ ఆర్ అండ్ బి రాజానాయక్, డిఎస్పి లు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కేటీ రోడ్డుపై అదుపుతప్పిన భారీ ట్రాలీ లారీ -- తృటిలో తప్పిన పెను ప్రమాదం

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి. ఎన్ కండ్రిగ మండలం వెస్ట్ వరత్తూరు బస్టాండ్ సమీపంలో కేటీ రోడ్డుపై భారీ ప్రమాదం తృటిలో తప్పింది. వేగంగా వెళ్తున్న భారీ కంటైనర్ ట్రాలీ లారీకి అకస్మాత్తుగా బ్రేక్ ఫెయిల్ కావడంతో వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న కల్వర్టును ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన సమయంలో రోడ్డుపై వాహనాల రాకపోకలు తక్కువగా ఉండటంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో లారీ ముందు భాగం తీవ్రంగా దెబ్బతినగా, డ్రైవర్‌కు స్వల్ప గాయాలు మాత్రమే అయ్యాయి. వెంటనే స్థానికులు సహాయం చేసి డ్రైవర్‌ను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. బ్రేక్ ఫెయిల్ కారణంగానే ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా భావిస్తున్నారు. కేటీ రోడ్డుపై తరచూ భారీ వాహనాలు అధిక వేగంతో ప్రయాణిస్తున్న నేపథ్యంలో ప్రమాదాలు పెరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు రోడ్డు భద్రత చర్యలు చేపట్టి, భారీ వాహనాల వేగ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## చిత్తూరు జిల్లా ముస్లిం సోదర సోదరీమనులకు బక్రీద్ శుభాకాంక్షలు

**బక్రీద్ పండుగ త్యాగానికి, మతసామరస్యానికి ప్రతీక.. ఈ పర్వదినాన్ని సుఖ శాంతులతో జరుపుకోండి – చిత్తూరు ఎస్పీ తుషార్ డూడి**

ప్రజా భూమి ప్రతినిధి,చిత్తూరు



బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలు సుఖ శాంతులతో ఈ పర్వదినాన్ని జరుపుకోనేటట్లు చిత్తూరు ఎస్పీఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడమైనది. ప్రత్యేకంగా గత కొన్ని రోజులుగా ముందస్తు భద్రత చర్యల భాగంగా మసీదుల వద్ద, ముస్లిం ప్రజలు నివసిస్తున్న ప్రదేశాల నందు మత పెద్దలతో పోలీసు అధికారులు సమావేశాలు జరుపుతూ బక్రీద్ పండుగ సందర్భముగా ఎలాంటి సమస్యలు రాకుండా ప్రార్ధన సమయములో మరియు ఇతర కార్యక్రమాలు జరుపునప్పుడు ప్రశాంతంగా జరుపుకోవాలని సూచిస్తూ విజ్ఞప్తి చేశారు.కావున ప్రజలు క్రింద కనబరిచిన విషయాలను గుర్తుంచుకొని జిల్లా నందు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు వారికి సహకరించవలసినదిగా కోరారు

## ఎన్.ఆర్.పేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన చిత్తూరు సబ్ డివిజన్ డీఎస్పీ జె. వెంకటనారాయణ

ప్రజాభూమి ప్రతినిధి చిత్తూరు



చిత్తూరు సబ్ డివిజన్ డీఎస్పీ జె. వెంకటనారాయణ ఈరోజు ఎన్.ఆర్.పేట పోలీస్ స్టేషన్‌ను సాధారణ తనిఖీలో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసుల వివరాలను సమీక్షించారు.స్టేషన్ సిబ్బందితో సమావేశమై విధి నిర్వహణలో క్రమశిక్షణ, బాధ్యతాయుత వ్యవహారం, ప్రజలతో మర్యాదపూర్వకంగా మెలగాల్సిన అవసరంపై సూచనలు చేశారు. ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెరిగేలా స్నేహపూర్వక వాతావరణంలో సేవలు అందించాలని తెలిపారు.అలాగే సీసీ కెమెరాల పర్యవేక్షణను మరింత బలోపేతం చేసి, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. మహిళలపై జరుగుతున్న నేరాలు, సైబర్ క్రైమ్‌లపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పిర్యాదుదారుల సమస్యలను ఓర్పుతో విని, త్వరితగతిన స్పందించి పరిష్కరించే విధంగా పనిచేయాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచిస్తూ స్టేషన్ నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరుపై డీఎస్పీ సంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రజా భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ తనిఖీ కార్యక్రమంలో పెనుమూరు ఎస్ఐ మణికంతేశ్వర రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రహరీ గోడ ఎత్తు పెంచండి


**మార్కెట్ ను పరిశుభ్రంగా ఉంచండి**

**-కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి**

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



నగరపాలక సంస్థ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లోకి అపరిచితులు ప్రవేశించకుండా ఉండేలా ప్రహరీ గోడ ఎత్తు పెంచాలని, ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్ ను పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి అధికారులకు, నిర్వాహకులను ఆదేశించారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా నగరంలోని ఇందిరాప్రియదర్శిని కూరగాయల మార్కెట్ లో పారిశుద్య పనులు చెప్పట్టారు. అలాగే తుడా మైదానం వద్ద ఉన్న స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను పరిశీలించారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్ లోకి అపరిచితుల ప్రవేశించకుండా చుట్టూ కాంపౌండ్ వాల్ పెంచాలని కమిషనర్ సూచించారు. అలాగే 24 గంటలు సెక్యూరిటీ ఉండేలా చూడాలని తెలిపారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్ ముందర ఇష్టానుసారం వాహనాలు పార్కింగ్ చేయడం వలన అపరిశుభ్రత ఏర్పడుతోందని, అక్కడ నో పార్కింగ్ బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కాంప్లెక్స్ లో వర్షపు నీరు కారకుండా పరిష్కరించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇందిరాప్రియదర్శిని కూరగాయల మార్కెట్ ను శుభ్రంగా ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చూడాలని తెలిపారు. పారిశుద్ధ్యం పై ప్రతి దుకాణదారుడికి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, రెవెన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, డి.ఈ.రాజు, శానిటేషన్ సూపర్వైజర్ సుమతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## మహా సంకల్పాలకు వేదిక మహానాడు -తెలుగుదేశం పార్టీ, శ్రీకాళహస్తి నియోజకవర్గం

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని దశదిశలా వ్యాప్తి చేసిన మన తెలుగుదేశం పార్టీ నిర్వహించే మహానాడు... మహా సంకల్పాలకు వేదిక అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు కొనియాడారు. ప్రపంచ వ్యాప్తంగా నెలకొని ఉన్న ఆర్థిక సంక్షోభం కారణంగా తెలుగుదేశం పార్టీ ఏటా నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని హైబ్రిడ్ విధానంలో నిర్వహించడం కూడా టిడిపి యొక్క ఆలోచనా శక్తికి నిదర్శనం అని, అందులో భాగంగానే బుధవారం మంగళగిరిలో కేంద్ర కార్యాలయం వేదికగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వేలాది క్లస్టర్ లలోని కార్యకర్తలు వర్చువల్ గా పాల్గొంటున్నారని తెలిపారు. గ్రామ స్థాయి కార్యకర్త కూడా ప్రత్యేకంగా మహానాడులో భాగం కావడం నిజంగా తెలుగుదేశం పార్టీ సాధించిన గొప్ప విషయం అని కొనియాడారు.

**'స్త్రీ శక్తి థీమ్' తో** : స్త్రీ శక్తి ప్రధాన థీమ్ తో మొదలైన మహానాడు వేడుకలు.. ప్రజల నమ్మకాలను నిలబెట్టుకునేలా అనేక తీర్మానాలను పార్టీ ప్రవేశ పెట్టడం జరిగిందని, పార్టీ పైన మహిళలకు ఉన్న నమ్మకాన్ని మరింత పెంచిందని కొనియాడారు. మహిళా సాధికారత సాధించడం ద్వారానే సమాజాన్ని అభివృద్ధి చేయగలమని నమ్మి ఆచరణలో చూపిస్తున్న ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు. గతంలో మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించడం,నేడు సూపర్ సిక్స్ ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం,తల్లికి వందనం,ఆడబిడ్డ నిధి వంటి ఎన్నో పథకాలను అమలు చేస్తున్న గొప్ప రాజకీయ వేదిక తెలుగుదేశం పార్టీ ఒక్కటే అని కొనియాడారు. తెలుగు మహిళల ఆత్మవిశ్వాసానికి అద్దం పట్టేలా స్త్రీశక్తి థీమ్ ఎంపిక చేసిన తెలుగుదేశం పార్టీకి బుధవారం శ్రీకాళహస్తి పట్టణం,మహేష్ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న మహానాడు – 2026 క్లస్టర్ -3 వేదిక వద్ద తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గాదిపాకుల గోపీనాథ్,మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్,పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్,కె.సుధాకర్ రెడ్డి,తిరుపతి పార్లమెంటు నాయకులు వినయ్,లోకేష్, సయ్యద్ చాంద్ బాషా,గాజుల భగత్,నూర్ మొహమ్మద్,తుపాకుల ప్రసాద్,రఫీ, షాహిద్,ఆదిల్,అమన్,పండు,పోలయ్య, రమేష్,మునెమ్మ,పోలమ్మ,రత్నమ్మ, చెంచమ్మ,వెంకటలక్ష్మి,పార్వతమ్మ, గంగమ్మ,గీత,భవానీ,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



భారతదేశ తొలి ప్రధాని, భారతరత్న నెహ్రూ వర్ధంతి సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యం లో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ పంచవర్ష ప్రణాళిక రూపకర్త స్వాతంత్ర్య సమరయోధులు స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ నేటి యువతరానికి ఆదర్శప్రాయులు అని, నాడు పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడినటువంటి ఏకైక వ్యక్తి నెహ్రూ ని, యువకులు విద్యను అభ్యసించాలని బాలలకు నిర్బంధ విద్యను, ఉచిత ప్రాథమిక విద్యను, భారతదేశ భవిష్యత్తు యువకులే అని మెడికల్ కాలేజీలు,ఐఐటి కాలేజీలు రూపకర్త వారేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సీతారాం, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, నాగరాజు, మహేష్, అరుణ్, మాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాలూరులో ఘనంగా టీడీపీ మహానాడు

**కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే పులివర్తి నాని**

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్

చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని తిరుపతి రూరల్ మండలం కాలూరులో నిర్వహించిన టీడీపీ "మహానాడు" కార్యక్రమానికి పులివర్తి నాని ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రధాని నరేంద్ర మోడీ సూచనలు, పార్టీ అధినేత నారా చంద్ర బాబు నాయుడు మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మార్గదర్శకాల మేరకు పొదుపు చర్యలు పాటిస్తూ మహానాడును వర్చువల్ విధానంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని వివిధ క్లస్టర్ల వారీగా కాలూరులో నిర్వహించిన మహానాడుకు హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులను ఆత్మీయంగా పలకరించారు. అనంతరం కీర్తిశేషులు ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న మహానాడును డిజిటల్ డిస్ప్లే ద్వారా కార్యకర్తలు, నాయకులు, అభిమానులతో కలిసి వీక్షించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మహానాడులో ఆమోదించిన తీర్మానాలు అమలయ్యేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.



## వెంకటగిరి నియోజకవర్గంలో ఓటర్ల మ్యాపింగ్ ను తనిఖీ చేస్తున్న జాయింట్ కలెక్టర్

**ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి :జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు**

ప్రజా భూమి ప్రతినిధి వెంకటగిరి.



స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలనీ జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు తెలిపారు. బుధవారం నెంకటగిరి నియోజక వర్గంలో వెంకటగిరి నియోజకవర్గ ఈ ఆర్ ఓ భరత్ నాయక్ తాసిల్దారు శిరీష, మున్సిపల్ కమిషనర్ కిరణ్ తో కలిసి ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు.. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పై బి ఎల్ ఓ లకు సూచనలు ఇస్తూ..ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియ ఎలాంటి తప్పులు లేకుండా పూర్తి చేయాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం, తప్పులు లేని మరియు పారదర్శకమైన ఓటరు జాబితాను తయారు చేయడమే ఈ ప్రక్రియ ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు.

## ప్లాస్టిక్ కవర్లు నివారణ పై షాపుల యాజమాన్యంలతో అవగాహన సదస్సు - మున్సిపల్ కమిషనర్

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి పురపాలక సంఘ పట్టణ పరిధి నందు ప్లాస్టిక్ కవర్లు , సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ఛాంబర్ అఫ్ కామర్స్. స్థానిక వ్యాపారులు, షాప్ యజమానులతో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మునిసిపల్ అధికారులు, వార్డ్ సానిటరీ సెక్రటరీలు మరియు పర్యావరణ పరిరక్షణ బృందాలు పాల్గొని ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే తీవ్రమైన దుష్పరిణామాలపై వివరంగా చర్చించారు. మునిసిపల్ కమీషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు నేలలో త్వరగా కరగవని, వాటి వల్ల భూమి సారవంతత తగ్గిపోతుందని తెలిపారు. వర్షాకాలంలో ప్లాస్టిక్ చెత్త డ్రైనేజీలను మూసివేసి నీటి నిల్వలు ఏర్పడటానికి కారణమవుతుందని చెప్పారు. అలాగే పశువులు ప్లాస్టిక్ తినడం వల్ల అవి అనారోగ్యానికి గురై ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని వివరించారు. ప్లాస్టిక్‌ను కాల్చినప్పుడు వెలువడే విష వాయువులు గాలి కాలుష్యాన్ని పెంచి మనుషుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలియజేశారు. ఈ నేపథ్యంలో ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా జూట్ బ్యాగులు, గుడ్డ సంచులు మరియు పేపర్ బ్యాగులను వినియోగించాలని షాప్ యజమానులకు సూచించారు. జూట్ బ్యాగులు పర్యావరణ హితమైనవి, మళ్లీ మళ్లీ ఉపయోగించుకోవచ్చని, సులభంగా కరిగిపోవడంతో ప్రకృతికి హాని కలగదని చెప్పారు. జూట్ బ్యాగుల వినియోగం పెరగడం వల్ల కాలుష్యం తగ్గడమే కాకుండా స్వచ్ఛమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని వివరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వ్యాపారులు కూడా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి వినియోగదారులకు జూట్ బ్యాగులు అందించేందుకు సహకరిస్తామని తెలిపారు. ప్రజలు కూడా షాపింగ్‌కు వెళ్లేటప్పుడు తమతో పాటు గుడ్డ లేదా జూట్ సంచులు తీసుకెళ్లాలని మునిసిపల్ కమీషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం ద్వారా శ్రీకాళహస్తి ను ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చేందుకు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమము అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోహినీ అవతారంలో భక్తులను మురిపించిన శ్రీ గోవిందరాజస్వామి



## బ్రహ్మోత్సవాల్లో ఐదో రోజు ఆధ్యాత్మిక వైభవం

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి



తిరుపతిలోని గోవిందరాజ స్వామి బ్రహ్మోత్సవాల్లో ఐదవ రోజైన బుధవారం ఉదయం శ్రీ గోవిందరాజస్వామివారు మోహినీ అవతారంలో పల్లకిపై విహరించి భక్తులను కటాక్షించారు. చెక్కభజనలు, కోలాటాలు, మంగళ వాయిద్యాల నడుమ సాగిన పల్లకీ ఉత్సవం భక్తి పారవశ్యంతో నిండిపోయింది. ధుల్లో భక్తులు అడుగడుగునా మంగళ రూపాన్ని వర్ణించిన మోహినీ అవతార భావంలో ముంచెత్తింది. అమృతం కోసం సురాసురులు క్షీరసాగర మథనం సందర్భంలో శ్రీమహావిష్ణువు మోహినీ రూపంలో అవతరించి అసురులను అందించిన ఘట్టాన్ని స్మరించుకున్నారు. ధర్మరక్షణ కోసం దివ్య మాయారూపంలో లోకక్షేమ సందేశాన్ని అందించినట్లు పండితులు వివరించారు. అనంతరం



గోవింద నామస్మరణలతో మారుమోగిన మాడవీ కర్పూరహారతులు సమర్పించి స్వామివారి దివ్య దర్శించుకున్నారు. భాగవత పురాణంలో వృత్తాంతం ఈ సందర్భంగా భక్తులను ఆధ్యాత్మిక చేయగా, అమృత విభజనలో కలహం చెలరేగిన సమ్మోహితులను చేసి దేవతలకు అమృతాన్ని అవతరించిన శ్రీహరి, మోహినీ అవతారంతో ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకాలు నిర్వహించి విశేష పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, టిటిడి డిప్యూటీ ఈవో వి.ఆర్. శాంతి, ఏఈవో ఏబీ నారాయణ చౌదరి, ఏవీఎస్వో ఆర్. శ్రీనివాసరావు, సూపరింటెండెంట్లు శేషగిరి, చిరంజీవి, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు, రంజిత్, ఇతర అధికారులు, శ్రీవారి సేవకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# చంద్రగిరిలో ఘనంగా టీడీపీ మహానాడు

## నిరుద్యోగ యువతకు ఉపాధి, ఎన్టీఆర్ గృహకల్ప ఇళ్లు, బ్రిడ్జిల పునర్నిర్మాణంపై ప్రతిపాదనలు

ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి








చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని చంద్రగిరి పట్టణంలో టీడీపీ మొదటి రోజు మహానాడు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పులివర్తి నాని అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా వర్చువల్ విధానంలో మహానాడును పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మంత్రి నారా లోకేష్, పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రారంభించారు. మండలంలోని క్లస్టర్ల వారీగా నిర్వహించిన మహానాడుకు హాజరైన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పులివర్తి నాని ఆప్యాయంగా పలకరించారు. అనంతరం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. 2026 మహానాడును హైబ్రిడ్ విధానంలో నిర్వహించాలని పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పిలుపునిచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన మహానాడును డిజిటల్ డిస్ప్లే ద్వారా వీక్షిస్తూ చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ తదితర నాయకుల ప్రసంగాలను కార్యకర్తలతో కలిసి తిలకించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే చంద్రగిరి నియోజకవర్గం తరఫున మూడు ముఖ్య ప్రతిపాదనలు మహానాడుకు పంపినట్లు వెల్లడించారు. నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం, ఇళ్లు లేని నిరుపేదలకు ఎన్టీఆర్ గృహకల్ప పథకం కింద గృహనిర్మాణం చేపట్టడం, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో దెబ్బతిన్న మరియు కూలిన బ్రిడ్జిల పునర్నిర్మాణం చేపట్టాలని ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. మహానాడులో ఆమోదించిన తీర్మానాలు నియోజకవర్గంలో అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు.

# కుమ్మరి జాతి సేవాభావానికి హాటకేశ్వరం చరిత్ర సజీవ సాక్ష్యం

## కేశప్ప భక్తి, త్యాగస్ఫూర్తి ప్రతి కుమ్మరి కుటుంబానికి ఆదర్శం -- పొన్న రవికుమార్

## సంఘ బలోపేతానికి ఐక్యతతో ముందుకు రావాలని పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



కుమ్మరి జాతి గొప్పతనం, సేవాభావం, భక్తి పరాకాష్టకు నిలువెత్తు నిదర్శనం హాటకేశ్వరం క్షేత్ర చరిత్ర అని కుమ్మరుల అభివృద్ధి సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పొన్నా రవికుమార్ పేర్కొన్నారు. కర్నూలు జిల్లా శ్రీశైలం సమీపంలో వెలసిన అత్తకేశ్వర దేవాలయం చరిత్ర ప్రతి కుమ్మరి కుటుంబం గర్వంగా చెప్పుకోవాల్సిన ఆధ్యాత్మిక వారసత్వమని అన్నారు. పొన్న రవికుమార్ మాట్లాడుతూ, పూర్వం కుమ్మరి కులానికి చెందిన మహాభక్తుడు కేశప్ప తన జీవనోపాధిగా కుండలు తయారు చేస్తూనే, శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనానికి వచ్చే యాత్రికులకు ఉచితంగా అన్నదానం, వసతి సౌకర్యాలు కల్పించేవాడని గుర్తు చేశారు. తన వృత్తిని సేవామార్గంగా మార్చుకున్న కేశప్ప, సమాజానికి సేవ చేయడమే నిజమైన భక్తి అని నిరూపించాడన్నారు. కేశప్పకు వస్తున్న మంచి పేరు చూసి కొందరు అసూయతో ఆయన కుండలను ధ్వంసం చేసి, జీవనాధారమైన అటికెను కూడా విరగ్గొట్టినా, ఆయన భగవంతుడిపై నమ్మకం కోల్పోలేదన్నారు. మహాశివరాత్రి రోజు యాత్రికులకు భోజనం పెట్టలేనేమోనని ఆవేదనతో పరమశివుడిని ప్రార్థించగా, స్వయంగా పరమశివుడే ప్రత్యక్షమై భక్తుని పరువు నిలబెట్టాడని తెలిపారు. ఖాళీగా ఉన్న కుండలన్నీ ప్రసాదాలతో నింపి యాత్రికులకు అన్నదానం జరిగేలా చేసిన ఈ సంఘటన కుమ్మరి జాతి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిందన్నారు. అటికెపై ప్రత్యక్షమైన శివుడి మహిమతో ఆ ప్రదేశం “అటికేశ్వరం”గా, అనంతరం “హాటకేశ్వరం”గా ప్రసిద్ధి చెందిందని చెప్పారు. కుండ పెంకులో స్వయంభువుగా బంగారు లింగం ఆవిర్భవించడం ఈ క్షేత్ర ప్రత్యేకత అని పేర్కొన్నారు. కుమ్మరి జాతి కేవలం కుండలు చేసే వృత్తి మాత్రమే కాదు, సంస్కృతి, సేవ, భక్తి, మానవత్వానికి ప్రతీక అని పొన్న రవికుమార్ అన్నారు. నేటి యువత కేశప్ప జీవితం నుంచి సేవాభావం, ఐక్యత, ఆత్మగౌరవం నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. కుమ్మరుల అభివృద్ధి, సంక్షేమం కోసం సంఘాలు బలోపేతం కావాల్సిన అవసరం ఉందని, ప్రతి కుమ్మరి కుటుంబం సంఘ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. మన చరిత్రను, ఆధ్యాత్మిక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. హాటకేశ్వరం చరిత్ర కుమ్మరి జాతికి గర్వకారణమని, కేశప్ప వంటి మహాభక్తుల సేవాస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని పొన్న రవికుమార్ పిలుపునిచ్చారు.

# చెన్నూరులో పసుపు పండగ... చెన్నూరు వీధులన్నీ పసుపు మయం

- చెన్నూరు లో పండుగలా మహానాడు ఉత్సవాలు... ● చెన్నూరులో హోరెత్తిన తెలుగు తమ్ముళ్లతో జై టిడిపి నినాదాలు....
- టిడిపి జెండాను ఆవిష్కరించిన.. ● ఎమ్మెల్యే -డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ● గూడూరు నియోజకవర్గంలో 11 క్లస్టర్లలో వర్చువల్ మహానాడు నిర్వహణ ● సీఎం చంద్రబాబు అనుభవంతోనే రాష్ట్రం అభివృద్ధితో గట్టెక్కుతుంది :ఎమ్మెల్యే- డాక్టర్ పాశిం సునీల్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

నెల్లూరు జిల్లా, గూడూరు అర్బన్ పరిధిలోని, చెన్నూరులో గల జీకే గార్డెన్స్ లో నభూతో.. నాభవిష్యత్ అన్నట్లుగా పసుపు మయంగా మారిపోయింది. చెన్నూరు లోని విధులన్నీ, పసుపు తోరణాలు, పసుపు జెండాలతో, ఫ్లెక్సీలతో నిండిపోయి ఒక అద్భుతమైన పసుపు పండుగను తలపిస్తుండుగా గూడూరు శాసనసభ్యులు మరియు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ప్రత్యేక ఆహ్వానితులుగా చెన్నూరుకు విచ్చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే సునీల్ కుమార్ టిడిపి జెండాను ఆవిష్కరించి స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి మహానాడు వేడుకలను అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఈ మహానాడు వేడుకలలో దివి పాలెం లోని గాంధీనగర్ , నెల్లటూరు, మరియు చెన్నూరు గ్రామాలలోని వివిధ క్లస్టర్లలోని నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఈ మహానాడు వేడుకలలో గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ... స్వర్గీయ ఎన్టీఆర్ పురుడు పోసిన టిడిపి ఈ 44 ఏళ్ల మహోన్నత మహానాడు వేడుకలను, నాయకులు, కార్యకర్తలు, మహిళలు నిర్వహిస్తున్నారు. పశ్చిమాసియా యుద్ధం వల్ల ఏర్పడిన పరిస్థితుల నేపథ్యంలో ఇంధన కొరతపై భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుమేరకు, ఏపీ చంద్రబాబు నాయుడు తక్షణమే స్పందించి బాధ్యతాయుతమైన నాయకుడిగా తక్షణమే, నెల్లూరు భౌతిక మహానాడు రద్దుచేసి, వర్చువల్ గా నిర్వహించాలని అసాధారణమైన నిర్ణయం తీసుకున్నారు. గత ప్రభుత్వం తీవ్ర సంక్షోభంలోకి నెట్టి, నిధులు దారి మళ్లించి, వ్యవస్థలన్నీ సర్వనాశనం చేస్తే, సీఎం చంద్రబాబు నాయుడు తన అపార అనుభవంతో ప్రస్తుతం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో చక్కదిద్దుతున్నారని. అదేవిధంగా మంత్రి నారా లోకేష్ అలు పెరగని శ్రమతో దేశానికి తీసుకవచ్చిన వచ్చిన పెట్టుబడుల్లో ఏకంగా 25 శాతం ఆంధ్ర రాష్ట్రానికి రాబట్టి గలిగారని, పరిశ్రమలు రావడం వల్ల 15 లక్షల మందికి నిరుద్యోగులకు ఉపాధి దొరికి, రాష్ట్ర ఆర్థిక ప్రగతి స్థితి మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సీనియర్ నాయకులు నెలబల్లి భాస్కర్ రెడ్డి,గూడూరు 24 సొసైటీ అధ్యక్షులు అల్లూరు కరుణాకర్ రెడ్డి, చెన్నూరు టిడిపి నాయకులు మట్టం మురళి, ఇందుకూరు శ్రీకాంత్ రెడ్డి, చెన్నురు చేనేత సంఘం అధ్యక్షులు కటికాల శ్రీనివాసులు, చెన్నూరు నీటి సంఘం అధ్యక్షులు యారమాపు హేమ కుమార్ రెడ్డి, డివిఎంసీ సభ్యులు ఏసుపాక పెంచలయ్య, గూడూరు డివిఎంసీ డివిజన్ సభ్యులు రావూరు సురేంద్ర, టిడిపి సీనియర్ నాయకులు ఎల్లసరి శ్రీనివాసులు రెడ్డి, చెన్నూరు మాజీ సర్పంచ్ తోడేటి శివకుమార్, శ్రీకిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, అల్లం కృష్ణయ్య, మల్లి శ్యామల, చెన్నూరు అంకమ్మ, కుందకూరు మౌనిక, గోవింధు రాజేంద్ర, హరీష్, చెన్నూరు కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ఆన్ లైన్ లోనే మహానాడు పొదుపు చర్యల్లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం.

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం పాపా నాయుడు పేట చేనేత సంఘం కళ్యాణ మండపంలో క్లస్టర్ =10ఏర్పేడు మండలంలో ఈ రోజు 27-5-2026 తేదీన మొదటి రోజు మహానాడు సందర్భంగా శ్రీ కాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ జెడ్పిటిసి, టిడిపి సీనియర్ నాయకులు పేరం ధనంజ యలు నాయుడు మరియు మాజీ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ప్రతాపనేని మోహన్ నాయుడు ఆధ్వర్యంలో మహానాడు ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం నాయకులు మరియు కార్యకర్తలు గుండ్రాజు మురళి,మాజీ మడిబాక సర్పంచ్ రాయపనేని రవినాయుడు, దక్షిరాజు మాధవ రాజు, కడివెళ్ళ సాంబశివరాజు, కడివెల్ల వరదరాజు, సురపరాజు సుబ్రహ్మణ్యం రాజు, శ్రీనివాసులు రాజు, విమలమ్మ,మణికంఠ రాజు, జగదాభినాగరాజు,రమేష్,దొరస్వామి,దినకర్ నాయుడు,హరిప్రసాద్ మరియు పాపా నాయుడు పేట చుట్టు ప్రక్కల గ్రామస్థులు పాల్గొన్నారు.



# గరుడసేవకు మహా వైభవం

## శ్రీ గోవిందరాజస్వామికి రూ.71 లక్షల విలువైన దివ్యాభరణాల సమర్పణ

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



తిరుపతిలోని శ్రీ గోవిందరాజ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం నిర్వహించనున్న గరుడసేవ మహోత్సవం అపూర్వ ఆధ్యాత్మిక వైభవాన్ని సంతరించుకుంది. ఈ పవిత్ర సందర్భంగా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తరఫున తన అన్నగారైన శ్రీ గోవిందరాజస్వామివారికి సుమారు రూ.71 లక్షల విలువైన నాలుగు దివ్య ఆభరణాలను టిటిడి భక్తిపూర్వకంగా సమర్పించింది. ఈ దివ్య కానుకల్లో సాధారణ రాళ్లు కలిగిన బంగారు గుండు పతకం, ఒక జత సాధారణ రాళ్లు గల బంగారు పతకాలు, బంగారు కాసుల మాల ఉన్నాయి. ఈ అమూల్య ఆభరణాలతో అలంకరించబడిన శ్రీ గోవిందరాజస్వామివారు గరుడ వాహనంపై భక్తులకు దివ్య దర్శనం ఇవ్వనున్నారు. స్థానిక ఈదూరు ఆంజనేయస్వామి వారి దగ్గర నుండి శ్రీవారి ఆభరణాలను తిరుమల ఆలయ డిప్యూటీ ఈవో ఎం. లోకనాథం ఆధ్వర్యంలో మంగళవాయిద్యాలు, వేదఘోషలు, గోవింద నామస్మరణల మధ్య ఘనంగా ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. అంతకుముందు తిరుమల నుండి అలిపిరి, కోమలమ్మ సత్రం మీదుగా బంగారు నగలను శోభాయాత్రగా శ్రీ ఎదురు ఆంజనేయస్వామి ఆలయానికి తీసుకువచ్చారు. ప్రత్యేక పూజల అనంతరం వాటిని శ్రీ గోవిందరాజస్వామి ఆలయానికి తీసుకువచ్చి ఆలయ అధికారులకు అప్పగించారు. ఇదే సందర్భంగా స్వామివారికి నూతన వస్త్రాలు, తిరువడిని కూడా శోభాయాత్రగా ఆలయానికి తీసుకువచ్చారు. ఏనుగులు, గుర్రాలు, రంగురంగుల నృత్య బృందాలు, కోలాట కళాకారుల ప్రదర్శనలు గరుడసేవ వైభవాన్ని మరింత ఇనుమడింపజేశాయి. ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఈవో వి.ఆర్. శాంతి, విజివో గిరిధర్, ఏఈవో ఏబీ నారాయణ చౌదరి, తిరుమల ఆలయ బొక్కసం సూపరింటెండెంట్ వి.ఆర్. గురురాజస్వామి, ఏవీఎస్వోలు శ్రీనివాసరావు, రాజశేఖర్, ఎం.ఎస్. కృష్ణన్, అర్చకులు, అధికారులు, శ్రీవారి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.





# మహిళలకు ప్రాధాన్యత నిచ్చినది టిడిపి పార్టీయే-మహానాడులో వక్తలు వెల్లడి

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,




నందమూరి తారక రామారావు టిడిపి పార్టీ స్థాపించినప్పటి నుండి మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చి ఆస్తిలో సమాన హక్కు కల్పించారని ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పొదుపు సంఘాలు డ్వాక్రా గ్రూపులు ద్వారా మహిళలను ఆర్థికంగా అభివృద్ధిలోకి తీసుకువచ్చారని గూడూరు నియోజకవర్గ మహానాడు అబ్జర్వర్ లక్ష్మి వెల్లడించారు. గూడూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న పీవీఆర్ ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో మహానాడు కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది రెండు రోజులపాటు మహానాడును నిర్వహించనున్నారు పార్టీ అబ్జర్వర్ గా విచ్చేసిన లక్ష్మీ టిడిపి పార్టీ జెండాను ఎగరవేశారు. గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ అబ్జర్వర్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేసి మహానాడు ను ప్రారంభించారు విజయవాడలో జరుగుతున్న మహానాడు ను వర్చువల్ గా నాయకులు వీక్షించారు అబ్జర్వర్ లక్ష్మీ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక సామాజిక రాజకీయ రంగాల్లో రాణించాలని నందమూరి తారక రామారావు టిడిపి పార్టీ స్థాపన నుండి ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని ఆయన బాటలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన సాగిస్తూ మహిళల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని రాష్ట్రవ్యాప్తంగా టిడిపి కార్యకర్తలకు పండుగ రోజు అని పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని కోరారు టిడిపి రాష్ట్ర నాయకులు కిరణ్ కుమార్ మాట్లాడుతూ టిడిపి నాయకులు కార్యకర్తలు ఒక పండుగలాగా మహానాడు ను నేడు రాష్ట్రవ్యాప్తంగా చేసుకుంటున్నారని అనేక అంశాలను చర్చించి నిర్మాణాలు చేసి కష్ట పార్టీకి పంపడం జరుగుతుందని తెలిపారు ఈ సమావేశంలో నాయకులు తానంకి నానాజీ ,బిల్లు చెంచురామయ్య ,రహీం ,పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వరరాజు ,పార్టీ అనుబంధ సంఘ సభ్యులు మహిళా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



# జనసేన అధ్యక్షుడు మరియు మెగా కుటుంబం మీద కావలి మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలును ఖండించిన జనసేన పేటేటి చంద్రనీల్

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ గారు మరియు మెగా స్టార్ చిరంజీవి గార్ల పై నోటికి వచ్చినట్లు అసభ్యకరంగా మాట్లాడుతున్న ఆడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న నేపథ్యంలో వాటిని ఖండిస్తూ గూడూరు నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకుడు పేటేటి చంద్రనీల్ పత్రిక ప్రకటన విడుదల చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... “మీ మాటలే తుస్సనుకున్నాం... ఇప్పుడు మీ ఆలోచనలు కూడా తుస్సేనని ప్రజలు గుర్తిస్తున్నారు. నీచ ఆలోచనలు సవరించుకోండి.“మెగా సోదరులు, జనసేన పార్టీ, పవన్ కళ్యాణ్ పై నోటికి వచ్చినట్టు మాట్లాడితే ప్రజలు సహించరు.”రాజకీయాల్లో విభేదాలు ఉండొచ్చు... కానీ కుటుంబాలను, వ్యక్తిగతంగా దూషించే సంస్కారం జనసేన పార్టీ ఎప్పుడూ నేర్పలేదు, కుక్క కూడా తిన్న ఇంటి విశ్వాసం మర్చిపోదు. కానీ ప్రజారాజ్యం, జనసేన పార్టీల వల్ల గుర్తింపు పొందిన కొందరు ఇప్పుడు అదే కుటుంబాన్ని అవమానించే స్థాయికి దిగజారడం దురదృష్టకరం.” “గత ఐదు సంవత్సరాల వైఎస్సార్సీపీ పాలనలో కావలి ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కన్నా... అవినీతి, భూముల దందాలు, మట్టి -- గ్రావెల్ దోపిడీలే ఎక్కువ జరిగాయి.” “ప్రభుత్వ ఇళ్ల భూముల పేరుతో కోట్ల రూపాయల రియల్ ఎస్టేట్ దందాలు చేసిన వ్యక్తి నువ్వు కదా”. “సామాజిక మాధ్యమాల్లో కావాలనే విషప్రచారం చేస్తూ ఆడియోలు, వీడియోలు వైరల్ చేస్తున్నారు. వాటిని జనసేన పార్టీ బలంగా తిప్పికొడుతుంది.” “జనసేన పార్టీని బలహీనపర్చాలనే కుట్రలను ప్రతి జనసేనికుడు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాడు. “రాజకీయ విమర్శలు హద్దులు దాటితే ప్రజలే తగిన సమాధానం చెబుతారు.” “వ్యక్తిగత దూషణలు, అసభ్య రాజకీయాలు, విషప్రచారాలతో జనసేన పార్టీని బలహీనపరచలేరు. ప్రజల విశ్వాసం, జనసేనికుల అంకితభావం ముందు ఇలాంటి చీప్ రాజకీయాలు నిలవవు” అని జనసేన పార్టీ గూడూరు నియోజకవర్గ సీనియర్ నాయకుడు పేటేటి చంద్రనీల్ తెలిపారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

గురువారం 28 మే 2026

# లో వోల్టేజీ సమస్యను పరిష్కరించండి

### - రెండేళ్లుగా కరెంటు సమస్యలతో...

### - బంగారమ్మ కాలనీ వాసుల నరకయాతన



ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న బంగారమ్మ కాల నీలో లో-వోల్టేజీ సమస్యను తక్షణం పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య డిమాండ్ చేశారు. సిపిఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కమిటీ సభ్యులు బుధవారం బంగారమ్మ కాలనీలో పర్యటించారు. లో-వోల్టేజీ సమస్యపై బంగారమ్మ కాలనీ అభివృద్ధి సేవా సంఘంతో కలిసి నిరసన తెలిపారు. పుల్లయ్య మాట్లాడుతూ 13, 14, 15, 16 వీధుల్లో సుమారు 100 కుటుంబాల వారు లో-వోల్టేజీ సమస్యతో బాధపడుతున్నారని తెలిపారు. బాధిత కుటుంబాల అభ్యర్థన మేరకు కూటమి ప్రభుత్వం కొలువైన 2024 జూన్ 12వ తేదీన కాలనీలో దిమ్మె, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేశారన్నారు. విద్యుత్తు స్తంభాలు కూడా నాటారని గుర్తు చేశారు. అయితే రెండేళ్లు గడిచిపోతున్నా ఇప్పటివరకు తీగలు లాగి సరఫరా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కాలనీవాసులు వేసవికాలం తీవ్ర విద్యుత్ కష్టాలను అనుభవిస్తున్నారని వాపోయారు. ఫ్యాన్లు తిరగక, మోటార్లు పనిచేయక, ఏసీలు కాలిపోతూ ఉక్కపోతల నడుమ మంచినీటి కష్టాలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖాధికారులు స్పందించి తక్షణమే లో-ఓల్టేజీ సమస్యను పరిష్కరించుకుంటే ఏడీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, పెనగడం గురవయ్య, గురునాధం, బంగారమ్మ కాలనీ అభివృద్ధి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు లీలా మోహన్, సభ్యులు హేమాంభరధరరావు, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సత్యవేడు నియోజకవర్గంలో ఘనంగా వర్చువల్ మహానాడు నిర్వహణ



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక మహానాడు కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా కోలాహలంగా ప్రారంభమైన నేపథ్యంలో సత్యవేడు నియోజకవర్గంలోని వలు మండలాల్లో మహానాడు వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జిల ఆధ్వర్యంలో వర్చువల్ విధానంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొని పార్టీ పట్ల తమ ఐక్యతను చాటిచెప్పారు. ఈ సందర్భంగా సత్యవేడు నియోజకవర్గ టిడిపి ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి, పరిశీలకులు మలిసెట్టి వెంకటేశ్వర్లు కలిసి ఒకటవ క్లస్టర్ బుచ్చినాయుడు కండ్రిగ, రెండవ మరియు మూడవ క్లస్టర్ వరదయ్యపాలెం, తొమ్మిదవ క్లస్టర్ రాళ్లకుప్పం ప్రాంతాల్లో నిర్వహిస్తున్న వర్చువల్ మహానాడు కార్యక్రమాలను పరిశీలించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, మహానాడు ద్వారా పార్టీ సిద్ధాంతాలు, భవిష్యత్ కార్యాచరణ ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# తల్లిని హతమార్చిన తనయుడు అరెస్ట్



ప్రజా భూమి ప్రతినిధి దొరవారిసత్రం.

తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలంలోని చందనమూడి గ్రామంలో ఏప్రిల్ 25వ తేదీ రాత్రి 12 గంటల సమయంలో తల్లిని హతమార్చిన తనయుడని పోలీసుల అరెస్టు చేసి రిమాండ్ కు పంపించడం జరుగుతుందని డీఎస్పీ చెంచు బాబు తెలియజేశారు. కుటుంబ కలహాల నేపథ్యంలో ఆంబూరు సుజాత అను ఆమెపై తన పెద్ద కుమారుడు అయిన ఆంబూరు సుధీర్ తల్లి పై పెట్రోల్ పోసి నిప్పు అందించగా కాలిన గాయాలతో నెల్లూరు గవర్నమెంట్ హాస్పిటల్ నందు తెల్లవారుజామున మరణించందని, మృతురాలి కుమారుడు అంబూరు సుధీర్ సాక్షాలను దాచిపెట్టి ఎవరికీ అనుమానం రాకుండా తన తల్లి ప్రమాదవశాత్తు మరణించినట్లుగా అందరినీ నమ్మించాడని, నేర స్థలములు క్షుణ్ణంగా పరిశీలించి క్లూస్ టీం, నేర స్థలములో అందుబాటులో ఉన్న అన్ని ఆధారాలను భద్రపరిచి దర్యాప్తు కొనసాగించి కేసును క్షుణ్ణంగా దర్యాప్తు చేసి ముద్దాయి అంబురు సుధీర్ ని అరెస్టు చేసి రిమాండ్ కు పంపించడం జరుగుతుందని డిఎస్పి చెంచు బాబు మీడియా సమావేశంలో తెలియజేశారు.

# ప్రభుత్వ సమాచారాన్ని ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరవేస్తా

### -అదనపు సంచాలకులు (ఇంచార్జి) గా నియమితులైన పోతుల కిరణ్ కుమార్



ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ,

అధికారులు తనకు కల్పించిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగానని, సమాచార శాఖలో నిర్వర్తించిన ప్రతి బాధ్యత తనకు కొత్త అనుభవాన్ని, విలువైన పాఠాలను నేర్పిందని అదనపు సంచాలకులు (ఇంచార్జి) గా నియమితులైన పోతుల కిరణ్ కుమార్ తెలిపారు. ప్రస్తుతం జాయింట్ డైరెక్టర్‌గా సేవలందిస్తున్న పి.కిరణ్ కుమార్ సేవలను గుర్తించిన ప్రభుత్వం, ఆయనకు అడిషనల్ డైరెక్టర్ (ఇంచార్జి) గా పదోన్నతి కల్పించిన నేపథ్యంలో బుధవారం విజయవాడలోని ఎన్టీఆర్ పరిపాలనా భవనంలో ఉన్న కమిషనర్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు సంచాలకులు (ఇంచార్జి) గా నియమితులైన పోతుల కిరణ్ కుమార్ మాట్లాడుతూ... సమాచార శాఖలో సుదీర్ఘకాలంగా వివిధ హోదాల్లో పనిచేయడం నాకు ఎంతో విలువైన అనుభవాన్ని ఇచ్చిందన్నారు. ప్రతి బాధ్యత నాకు కొత్త పాఠాన్ని నేర్పిందన్నారు. సహచర ఉద్యోగులు, అధికారుల సహకారం వల్లే నేను ఈ స్థాయికి చేరుకోగలిగానని కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగులందరినీ ఒక కుటుంబంగా భావించి, పరస్పర సమన్వయంతో శాఖాభివృద్ధికి పాటుపడుతానని ఆయన స్పష్టం చేశారు.

# అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నారని తన ఇద్దరు కొడుకులను చంపిన తల్లికి జీవిత ఖైదు.



ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు.

వివాహేతర సంబంధంతో ఇద్దరు కొడుకులను చంపిన తల్లికి కోర్టు జీవిత ఖైదు విధించింది. రామకుప్పం మండలానికి చెందిన వేమారెడ్డికి పవిత్రతో వివాహం జరిగింది. వేమారెడ్డి వద్ద ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్న వేమన్నతో ఆమెకు సంబంధం ఏర్పడింది. 2017 సెప్టెంబరులో తమ సంబంధానికి అడ్డుగా ఉన్నారని 6, 3 సంవత్సరాల వయసు ఉన్న ఇద్దరు కుమారులను ఉరివేసి చంపింది. దర్యాప్తు ముగియడంతో చిత్తూరు కోర్టు ఈరోజు తీర్పు వెలువరించింది.

చిత్తూరు జిల్లా పోలీసు

ఆమె అక్రమ సంబందానికి అడ్డు ఉన్నారనే నెపంతో తన 6 మరియు 3 సంవత్సరాల వయస్సు గల ఇద్దరు కొడుకులను చంపిన కేసులో ముద్దాయి సి.పవిత్ర కు జీవిత కాలం ఖైదు మరియు 1000 రూపాయల జరిమాన. ఈ దినం అనగా 26-05-2026 వ తేదీన 09-09-2017వ సం. లో రామకుప్పం మండలంలోని కవ్వంపల్లి గ్రామంలో 6 సంవత్సరాలు మరియు 3 సంవత్సరాలు వయస్సు గల ఇద్దరు కొడుకులను హత్య చేసిన ముద్దాయి సి.పవిత్ర కు జీవిత కాలం జైలు శిక్ష మరియు 1000 రూ.ల జరిమానా విధించిన చిత్తూరు జిల్లా 9వ అదనపు జడ్జ్ శ్రీ ఎన్.శ్రీనివాస రావు.

కేసు వివరాలు : చిత్తూరు జిల్లా రామకుప్పం మండలం, కవ్వంపల్లి గ్రామానికి చెందిన సి.వేమా రెడ్డి కి ఏ 1 ముద్దాయి అయిన సి.పవిత్ర తో వివాహం జరుగగా, వీరికి 6 సంవత్సరాలు మరియు 3 సంవత్సరాలు వయస్సు గల ఇద్దరు కుమారులు కలరు. ఈ క్రమంలో వేమా రెడ్డి ఇంటి నందు ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్న ఏ 2 ముద్దాయి అయిన వేమన్న తో సన్నిహితంగా మెలుగుతూ అతనితో అక్రం సంబంధం ఏర్పరుచుకుంది. ఈ సంబంధం కారణంగా ఏ 2 ముద్దాయి వేమన్నతో కలిసి తిరుమలకు వెళ్ళిపోగా, వాళ్ళ ఇంటి పెద్దలు వారిని పిలిపించి వారికి సర్ది చెప్పి పంపడంతో ఏ 2 ముద్దాయి వేమన్న బెంగుళూరుకు వెళ్ళిపోయి అక్కడ ఉద్యోగం చేసుకునేవాడు. అప్పుడప్పుడు కవ్వంపల్లి కి వచ్చే సమయంలో వారిరువురు కలుస్తూ ఉండేవారు. ఈ క్రమంలో ఏ 1 ముద్దాయికి ఉన్న ఇద్దరు పిల్లలు వారి సంబందానికి అడ్డుగా ఉన్నారని బావించిన ఇద్దరు ముద్దాయిలు వారిని చంపేసి వీరిద్దరూ వేరే జీవితం మొదలుపెట్టాలని అనుకొని ఇద్దరూ దారుణానికి ఒడిగట్టారు. 09-09-2017 వ తేదీన ముద్దాయిలు ఇద్దరు కలిసి ఆమె పిల్లలు చదువుతున్న అంగన్వాడి పాటశాలకు వెళ్లి వారిని తీసుకోని ఏ 2 వారిని ఇంటి వద్ద వదిలి వెళ్ళిపోయాడు. ఏ 1 ముద్దాయి సి.పవిత్ర 6 సంవత్సరాల కొడుకుకు నైలాన్ తాడును ఒక పక్క బిగించి 3 సంవత్సరాల కొడుకుకు మరో వక్క బిగించి ఫ్యాన్ కి ఉరి వేసి అతి దారుణంగా చంపేసింది. అనంతరం వారి తాడును ఒక బ్లేడ్ తో కోయగా ఆమె పెద్ద కుమారుడు కింద పడడంతో వెనుక బాగంలో రక్త గాయం కూడా అయ్యింది. చనిపోయిన ఇద్దరు పిల్లలను మంచం మీద ఉంచి ఇంటి నందు ఉన్న 3000 రూపాయలను తీసుకోని ఏ 2 ముద్దాయితో ఇంటి నుండి పారిపోయింది.అనంతరం ఇంటికి వచ్చిన ముద్దాయి భర్త చూడగా ఇంటి నందు ఒక రూమ్ లో విఘత జివిలై పడిఉండడంతో వెంటనే రామకుప్పం పోలీసులకు ఫిర్యాదు చేయగా అప్పటి రామకుప్పం ఎస్.ఐ శ్రీ సురేష్ బాబు క్రైమ్ నెంబర్ 45/2017 యు / సెక్షన్ 174 సి ఆర్ పి సి కింద కేసు నమోదు చేయడం జరిగింది.

# రహదారి భద్రతా చర్యల్లో భాగంగా రూ.15 లక్షల విలువైన రోడ్డు సేఫ్టీ కిట్లను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్, ఎస్పి లు

### -బస్ యాత్ర ద్వారా బ్లాక్ స్పాట్ ల గుర్తింపు . . భద్రతా చర్యలకు ఆదేశం






ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

జిల్లాలో రోడ్డు భద్రతా ప్రమాణాల పెంపును దృష్టిలో ఉంచుకుని రహదారిలో విధులు నిర్వర్తించే సిబ్బందికి సేఫ్టీ కిట్లను అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం తిరుపతి పట్టణంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ రహాదారి, పోలీస్ సిబ్బందికి రోడ్ సేఫ్టీ కిట్ లను జిల్లా ఎస్పి ఎల్. సుబ్బారాయుడుతో కలసి జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, ట్రాన్స్పోర్ట్, నేషనల్ హై వేస్ శాఖల సమన్వయం తో రోడ్డు ప్రమాదాల నివారణ పై గత కొన్ని నెలలుగా ముమ్మరంగా చర్యలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ లో భాగంగా ఇటీవల బస్సు యాత్ర నిర్వహించి జిల్లా ఎస్పి తో కలసి బ్లాక్ స్పాట్ లను గుర్తించి, ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యల పై సంబంధిత శాఖల అధికారులకు సూచనలు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా 43 బ్లాక్ స్పాట్ లలో పనులు గుర్తించి 20 పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. మిగిలిన పనులను జూన్ నెల లోపు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. జాతీయ రహదారుల పై ఆగి ఉన్న వాహనాలను ఢీకొట్టే ప్రమాదం కారణంగా మరణాలు సంభవిస్తున్నాయన్నారు. అదేవిధంగా ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించే వారి పై చర్యలు తీసుకోవడానికి జాతీయ రహదారుల పై 11 వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రమాదాలకు గురి అయిన వారికి అత్యవసర వైద్య చికిత్స కొరకు ఆసుపత్రికి తరలించేలించేందుకు వీలుగా వాహనాలను ఏర్పాటు చేయడంతో పాటు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రోడ్డు సేఫ్టీ వాహనాలకు అమార్చడానికి రూ.15 లక్షల విలువైన సేఫ్టీ కిట్ లను అందించడం జరిగిందని, ఇందులో రీఫ్లక్టివ్ జాకెట్లు, ట్రాఫిక్ బటన్ లైట్ లు అందించడం జరిగిందని, వాహనాల తనిఖీ, అతి వేగం నియంత్రణకు ఈ పరికరాలు ఇవి ఉపయోగపడుతుందన్నారు. అదే విధంగా రహదారుల మరమ్మత్తుల సమయంలో ఉపయోగించడానికి అవసరమైన సేఫ్టీ ట్రాఫిక్ కోన్స్, రీఫ్లక్టివ్ టేప్స్ అందించడం జరిగిందన్నారు. గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం, సరఫరా నిర్మూలన పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి పెట్టారని, ఇందులో భాగంగా తనిఖీల ద్వారా పట్టుబడిన సుమారు 4,500 కేజీ ల గంజాయిని ఇటీవల దహనం చేయడం జరిగిందన్నారు. గంజాయిని సరఫరా చేసినా, వాడినా, దాచి ఉంచినా జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు తీసుకుంటుందని, చట్టపరంగా తీసుకోవలసిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో మొట్టమొదటిసారి తిరుపతి జిల్లాలో సుమారుగా పదివేలకు పైచిలుకు గంజాయి ర్యాపిడ్ టెస్టింగ్ కిట్స్ ను వినియోగిస్తునామన్నారు. ఈ కిట్ లను ఉపయోగించి మూత్ర పరీక్ష ద్వారా అనుమానితులకు పరీక్ష చేయడం జరుగుతుందన్నారు. చట్టాలు, జరిమానాల ద్వారా కాకుండా వాహనదారుల్లో మార్పు ద్వారానే ప్రమాదాలను నివారించగలమని తెలిపారు. రోడ్డు ప్రయాణించే ప్రతి వ్యక్తి కుటుంబం సురక్షితంగా గమ్యం చేరాలంటే రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పై, వాహనాలను అతివేగంగా నడిపే వారి పై, లైసెన్సు లేకుండా వాహనాలు నడిపే వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నెంబర్ ప్లేట్ లు సరిగా లేకుండా ఉన్న వాహనాలను గుర్తించామని, ఈ వాహనాలు అపహరణకు గురి అవుతున్నాయని, వీటిని దొంగిలించిన వ్యక్తులు చట్ట వ్యతిరేక చర్యల్లో వాడుతున్నారని పేర్కొన్నారు. ఆర్టిఏ అనుమతించిన విధానంలో మాత్రమే నెంబర్ ప్లేట్లు వాడాలని కోరారు. నిబంధనల ప్రకారం నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి రవి మనోహరాచారి, ఎస్ఈ ఆర్ అండ్ బి రాజానాయక్, డిఎస్పి లు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అందరం కలిసికట్టుగా పని చేద్దాం..... పార్టీ అభివృద్ధికి కృషి చేద్దాం - ఎమ్మెల్యే పులివర్తి నాని

### కార్యకర్తలకు ఏ కష్టాన్ని రానివ్వను..... అండగా ఉండి ఆదుకుంటా.... ఆర్ సి పురంలో అటహాసంగా టిడిపి మహానాడు. వేడుకలు.



ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం

తెలుగుదేశం పార్టీలో అందరం కలిసికట్టుగా పని చేద్దాం..... పార్టీని విజయపథంలో నడిపిద్దామని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని) అన్నారు. బుధవారం మండలంలోని మిట్టూరు కమ్యూనిటీ హాల్ నందు మహానాడు2026 వేడుకలను టిడిపి నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అటహాసంగా నిర్వహించారు. మహానాడు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నానికి మండల తెలుగు యువత, మండల పార్టీ ఆధ్వర్యంలో మంగళ వాయిద్యాలు, డబ్బులు వాయిస్తూ, బాణా సంచాలు తెలుస్తూ గజ పూలమాలతో సన్మానించి ఘనస్వాగతం పలికారు. మహానాడు సమావేశంలో ఆయన మాట్లాడుతూ నా విజయానికి కష్టపడి పనిచేసిన టిడిపి కార్యకర్తలకు ఎలాంటి కష్టాన్ని రానివ్వనని..... అండగా ఉండి ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీలో టిడిపి కార్యకర్తలు..... రథసారథులని పేర్కొన్నారు. కూటమి లో చిచ్చు పెట్టేందుకు కొంతమంది కుట్ర రాజకీయాలు చేస్తున్నారని..... వారి ఉచ్చులో పడకుండా మన కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేసి ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు మాత్రమే ఇసుక, మట్టిని యజమానులు, కాంట్రాక్టర్లు తరలించుకుంటున్నారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో లాగా మట్టి, ఇసుక మాఫియా చేయలేదన్నారు. ఇసుక మట్టి అక్రమ రవాణా చేస్తున్నట్లు బ్లూ మీడియా తప్పుడు కథనాలను ప్రచురిస్తున్నదని దానిపై ప్రతి ఒక్కరు ఖండించాలని పిలుపునిచ్చారు. ప్రతి సోమవారం మండల స్థాయి నాయకులు ప్రజా సమస్యల కోసం ప్రజలకు అందుబాటులో ఉంటూ అధికారులతో సమన్వయం చేసుకొని సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎం తిరుమలరెడ్డి, సింగల్ విండో చైర్మన్ చేకూరు జనార్దన్ చౌదరి, ఎమ్ ఎస్ ఎం ఈ డైరెక్టర్ ఎన్ చిన్నబాబు, టిడిపి మాజీ అధ్యక్షులు ఆరి లీలా మోహన్ నాయుడు, ఉమాపతి నాయుడు, తెలుగు యువత అధ్యక్షుడు చేకూరు వెంకట ప్రసాద్, మాజీ ఎంపీపీ టి కేశవుల నాయుడు, నీలకంఠ చౌదరి, బండి విజయ్ కుమార్ రెడ్డి, కోరా హరి ప్రసాద్, కే నరసింహారెడ్డి, గిరిధర్ రెడ్డి, ఢిల్లీ నాథ్ రెడ్డి, కె ధనుంజయ రెడ్డి, సి రవికుమార్, సుగుణమ్మ నాయకులు కార్యకర్తలు, మహిళలు, యువత పాల్గొన్నారు.



# క్లస్టర్ నెంబర్ 8లో పండుగ వాతావరణంలో మహానాడు



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టిడిపి మహానాడు కార్యక్రమాన్ని క్లస్టర్ స్థాయిలో నిర్వహించాలని క్లస్టర్ ఇంచార్జ్ లకు మరియు మండల అధ్యక్షులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం క్లస్టర్ 8 సుబ్రహ్మణ్యం రెడ్డి ఆధ్వర్యంలో మహానాడు కార్యక్రమం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ముందుగా నందమూరి తారక రామారావు ఫోటో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ నేపథ్యంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన డిజిటల్ స్క్రీన్స్ ద్వారా తొలి రోజు మంగళగిరిలో ప్రారంభమైన మహానాడు కార్యక్రమాలను కార్యకర్తలు, అభిమానులు తిలకించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగిస్తూ చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందన్నారు. బీసీలకు విద్యా,ఉపాధి అవకాశాలలో ప్రాధాన్యత కల్పించిన ఘనత టిడిపి పార్టీ నే అని ఈ సందర్భంగా కొనియాడారు. టిడిపిలో ఎమ్మెల్యే నుంచి కార్యకర్తల వరకు అందరూ సమానమే అని తెలిపారు. ఈసారి మహానాడు థీమ్ స్త్రీ శక్తి కావడం అలాగే యువనేత నారా లోకేష్ పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత జరుగుతున్న మొదటి మహానాడు కావడంతో నియోజకవర్గ కేడర్ అంత పండగ వాతావరణం, సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ముని చంద్ర రెడ్డి,ప్రభాకర్ ఆచారి , భాస్కర్ రెడ్డి, మోహన్ రావు , భాస్కర్ యాదవ్,సుబ్రహ్మణ్యం రెడ్డి , బాలకృష్ణ, సుబ్బరాయులు, శోభనాద్రి, మండల టిడిపి నాయకులు , మహిళలు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



# నెల్లూరులో మత్స్యకారుల మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి అచ్చెన్నాయుడు



ప్రజాభూమి, అమరావతి,

నెల్లూరు జిల్లా తీరప్రాంతంలో జరిగిన విషాదకర పడవ ప్రమాద ఘటనపై రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులు మృతి చెందడం అత్యంత బాధాకరమని పేర్కొంటూ, మృతుల కుటుంబాలకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బోగోలు మండలం, జువ్వలదిన్నె గ్రామ పరిధిలోని అలిచెర్ల బంగారుపాళెం హ్యాంలెట్‌కు చెందిన మత్స్యకారులు వేట కోసం సముద్రంలోకి వెళ్లిన సందర్భంగా ఈ విషాద ఘటన చోటుచేసుకుందని అధికారులు మంత్రికి వివరించారు. భారీ ఈదురుగాలులు, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా పడవలు ప్రమాదానికి గురైనట్లు తెలిపారు. సముద్రంలోకి వెళ్లిన ఐదుగురు మత్స్యకారుల్లో ఒకరు సురక్షితంగా తిరిగి రాగా, ఇద్దరు మత్స్యకారులు మృతి చెందినట్లు అధికారులు నిర్ధారించారు. మరో ఇద్దరు మత్స్యకారులు గల్లంతయ్యారని, వారి కోసం ముమ్మర గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. గల్లంతైన మత్స్యకారులను క్షేమంగా గుర్తించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు, జిల్లా అధికారులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తున్నారు. బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున ఒక్కొక్కరికి రూ.10 లక్షల నష్టపరిహారం అందజేస్తామని మంత్రి ప్రకటించారు. బాధిత మత్స్యకార కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారులు వాతావరణ హెచ్చరికలను తప్పనిసరిగా గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. ప్రమాదకర వాతావరణ పరిస్థితుల్లో సముద్రంలోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మరణించిన వారిలో తూపిలి బాలమురళి, కుమారి గోవిందు, కనిపించకుండా ఉన్నవారిలో తులసింగారి గణేష్, తులసింగారి రాజా ఉన్నారని మంత్రి తెలిపారు.

# తప్పులు లేని ఓటర్ల జాబితా తయారు చేయాలి

## -క్షేత్రస్థాయి పర్యటన మరింత మెరుగుపడాలి -ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను పరిశీలించిన జాయింట్ కలెక్టర్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తప్పులు లేని ఓటర్ల జాబితా తయారీకి అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆదేశించారు. బుధవారం హిందూపురం మున్సిపల్ పరిధిలో జరుగుతున్న ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. మున్సిపల్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలు 110, 113 లలో బీఎల్ఓల క్షేత్రస్థాయి పర్యటనను తనిఖీ చేశారు. మున్సిపాలిటీ పరిధిలో పనితీరు మరింత మెరుగుపడాలని ఆదేశించారు. ఓటర్ల మ్యాపింగ్, బూత్ స్థాయి అధికారుల క్షేత్రస్థాయి ప్రక్రియను జాయింట్ కలెక్టర్ స్వయంగా ఇంటింటికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు, విచారణ ప్రక్రియను ఎటువంటి తప్పులు లేకుండా ఎలా పూర్తి చేయాలో బీఎల్ఓలకు పలు కీలక సూచనలు, సలహాలు అందించారు. ఎస్.ఐ. ఆర్. ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, వంద శాతం తప్పులు లేని ఓటరు జాబితా తయారు చేయాలన్నారు. పారదర్శకమైన, వందశాతం తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించడమే ఎస్.ఐ.ఆర్. ప్రధాన ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. అలాగే మరణించిన, వలస వెళ్ళిన ఓటర్ల తొలగింపుకు సిఫార్సు చేయాలని తెలిపారు. ఇంటింటా జరిగే ఈ వెరిఫికేషన్ ద్వారా మరణించిన ఓటర్లను, అలాగే శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళిన వారిని గుర్తించి ఓటరు జాబితా నుండి తొలగించే ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. దీనికి తోడు 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేసేలా బీఎల్ఓలు ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్ కోరారు. అదేశవిధంగా ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లందరికీ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు కల్పించేలా ఎలక్టర్ మ్యాపింగ్ ప్రక్రియను జాగ్రత్తగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలో బీఎల్ఓల క్షేత్రస్థాయి పర్యటన మరింతగా మెరుగుపడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తహసీల్దార్ వెంకటేష్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ మహేష్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, ఇతర రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించాలి

## -వార్డు సచివాలయాలను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



వార్డు సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలను పారదర్శకంగా అందించాలని శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆదేశించారు. హిందూపురం పర్యటనలో భాగంగా బుధవారం మున్సిపల్ పరిధిలోని 8, 9వ వార్డు సచివాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా సచివాలయాలలో ప్రజలకు అందుతున్న సేవలపై నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా సంక్షేమ పథకాల అమలు, ధ్రువీకరణ పత్రాల జారీ, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదుల నమోదు, పరిష్కారం తదితర అంశాలపై సచివాలయ కార్యదర్శులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు మాత్రమే అందేలా చూడాలన్నారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులపై నిర్లక్ష్యం చేయకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు వేగవంతంగా సేవలను అందించాలన్న ఉద్దేశంతో ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేయాలన్నారు. రికార్డులు, రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జాయింట్ కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తదితరులు ఉన్నారు.

# పాకాల మండలంలో మహానాడు సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి....

## మహానాడులో చేసిన తీర్మానాలు అమలు అయ్యేలా కృషి చేస్తాను....టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి :





చంద్రగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక పండుగ'మహానాడు-2026'అత్యంత వైభవంగా బుధవారం ప్రారంభమైంది.పాకాల మండలం లోనిచెన్నుగారిపల్లి,దామలచెరువులో ఉన్న ప్రవేట్ హాల్ లో నిర్వహించిన మహానాడు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి విచ్చేశారు.పులివర్తి సుధా రెడ్డికి మహిళలు,టిడిపి కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు.ముందుగా టీడీపి పార్టీ జెండాను టిడిపి కుటుంబ సభ్యుల సమక్షంలో కలిసి ఆవిష్కరణ చేశారు.జ్యోతి ప్రజ్వలన చేసిన తర్వాత స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి మాట్లాడుతూ పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో ఇంధన పొదుపు పాటించాలన్న ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునకు సీఎం నారా చంద్రబాబు నాయుడు సంపూర్ణ మద్దతు ప్రకటించి,ఈసారి మహానాడును దేశానికే ఆదర్శంగా వర్చువల్,ఫిజికల్ కలయికతో కూడిన'హైబ్రిడ్ పద్ధతి'లో నిర్వహించేలా వినూత్న నిర్ణయం తీసుకున్నారని,ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఒకే చోట భారీగా జనాన్ని సమీకరిస్తే వాహనాల ద్వారా ఇంధనం ఎక్కువగా వ్యయమవుతుందనే ఉద్దేశంతో,ఇంధనాన్ని ఆదా చేసే ప్రధాన లక్ష్యంతోనే ఈ హైబ్రిడ్ నమూనాను ఎంచుకోవడం జరిగిందని తెలియజేశారు.పార్టీ కేంద్ర కార్యాలయంలో పోలిట్‌బ్యూరో సభ్యులు,జాతీయ,రాష్ట్ర కార్యవర్గ నేతలు భౌతికంగా పాల్గొనగా,అధినేత చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో ప్రారంభించిన ఈ మహానాడును రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన1,875 క్లస్టర్ల ద్వారా లక్షలాది మంది కార్యకర్తలు డిజిటల్ పద్ధతిలో వీక్షించారు.చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పిలుపుతో నియోజకవర్గంలోని 6 మండలాల పరిధిలో గల 12 వేదికల లో భారీ ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేయడంతో చంద్రగిరి మొత్తం పసుపుమయంగా మారి పండుగ వాతావరణం సంతరించుకుందిని అన్నారు.ఈ వేడుకల్లో కార్యకర్తలు ఉత్సాహంతో "జై ఎన్టీఆర్ జై జై ఎన్టీఆర్"జై చంద్రబాబు జై జై చంద్రబాబు"అంటూ చేసిన నినాదాలతో పార్టీ కార్యాలయ ప్రాంగణం హోరెత్తింది.రాజకీయాల్లో నాయకులు వస్తుంటారు పోతుంటారు కానీ,పార్టీకి అసలైన బలమైన పునాది,నిజమైన బలం కార్యకర్తలేనని,గత ఐదేళ్ల అరాచక పాలనలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని పార్టీ జెండాను మోసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి భరోసా ఇచ్చారు.మహానాడు విజయవంతం ప్రతి కార్యకర్త బాధ్యత"అని పిలుపునిస్తూ,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే ప్రజా సమస్యల పరిష్కారానికి,ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపించేలా పాలన సాగిస్తోందని స్పష్టం చేశారు. మంగళగిరి పార్టీ ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న మహానాడు ను వర్చువల్ విధానంలో కార్యకర్తలు,నాయకులు అభిమానుల మధ్య కూర్చుని డిజిటల్ డిస్ ప్లే లో పులివర్తి సుధా రెడ్డి వీక్షించారు.మహానాడులో చేసిన తీర్మానాలు అమలు అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు,మహిళలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.



# జూడోలో హిందూపురం విద్యార్థుల ప్రతిభ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ తిరుపతిలో నిర్వహించిన జూడో పోటీలలో హిందూపురం క్రీడాకారులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. జూడో యువ క్రీడాకారిణిలు మసీరా, సానియా కోచ్ ఎన్.ఆర్. ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో శిక్షణ పొంది పోటీల్లో పాల్గొన్నారు. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కార్యాలయం అందించిన సహాయం, మార్గ నిర్దేశకత్వం ప్రోత్సాహంతో క్రీడాకారులు ప్రతిభ కనబరిచినట్లు కోచ్ తెలిపారు. క్రీడాకారులు పట్టుదలతో వివిధ రౌండ్లలో తమ సత్తా చాటుకుని విజయం సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను కోచ్ లు ఎన్.ఆర్. ప్రవీణ్ కుమార్, రియాజ్ భాష, ఖాన్ బాబా ఫక్రుద్దీన్, జనార్ధన్ రెడ్డి, వెంకటేష్ విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# బీటెక్ రవి నీ అవినీతిని నిరూపించేందుకు నేను సిద్ధం నువ్వు సిద్ధమేనా ?

- రాత్రికి రాత్రే కోట్ల విలువ చేసే ముగ్గురాయిని లేపేసిన మాయగాడివి నీవు
- మా తోట దగ్గరికి నువ్వు ఎందుకు వచ్చావు బీటెక్ రవి
- జూదాలతో అందరినీ అప్పులు పాలు చేస్తున్నావు
- ప్రభుత్వం మారితే దోచుకున్నది మొత్తం కక్కిస్తాం
- బీటెక్ రవి పై విరుచుకపడ్డ ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల

ప్రజల సొమ్మును దోచుకునేందుకు కన్నం వేసిన నువ్వు మనిషివేనా, ప్రభుత్వం మారితే దోచిందంతా కక్కిస్తాం, ఎవరబ్బా సొత్తు అని ముగ్గురాయి ఇసుక దోపిడీ చేస్తున్నావని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి బీటెక్ రవి పై విరుచుకుపడ్డారు.బుధవారం బాకరాపురంలోని వైయస్ జగన్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లిలో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ ప్రభుత్వం అమరావతిలో వేల రూపాయలు అనవసరంగా ఖర్చు చేస్తుందని చెప్పడం జరిగిందన్నారు, భవనాలు, అద్దాల కు పెట్టే ఖర్చుతో రాష్ట్రంలోని అన్ని మెడికల్ కళాశాల నిర్మాణ పనులను పూర్తి చేయవచ్చని, తదితర అనవసర ఖర్చుల గురించి ప్రస్తావించడం జరిగిం దన్నారు. చివరలో క్రిమినల్ పాలిటిక్స్ చేయడం తన చేత కాదని దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి బాటలోనే అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ మంచిగా ఉండడం చేతనైతుందని చెప్పడం జరిగిం దన్నారు. రాష్ట్రానికి మేలు చేసే అంశాలను ఏ మంత్రి ప్రస్తావించకుండా కేవలం క్రిమినల్ పాలిటిక్స్ అనే మాటలపై రాద్ధాంతం చేస్తున్నార న్నారు. తాను మొన్న కార్యకర్తల సమావేశంలో మాట్లాడినప్పుడు బీటెక్ రవి విజయసాయిరెడ్డిని కలిశాడు అని చెప్పానని, అయితే విజయ్ సాయి రెడ్డి మిథున్ రెడ్డిని కలిసి వచ్చినట్లు ఒప్పుకున్నట్లు తన్నకపోయి తన్నించుకున్నట్లు బీటెక్ రవి తీరుందన్నారు. అలాగే తాను ఎంపీ కాకముందు తన ఉలిమెళ్ళ తోట వద్దకు బీటెక్ రవి వచ్చి మా గ్రామంలో ఫ్యాక్షన్ ఉండడం వల్ల కసనూరు ఎంపీటీసీని తమ పార్టీకి వదిలాలని, వైకాపాకు హిమగుంటను వదిలేస్తామని ఆనాడు చెప్పడం జరిగిందన్నారు. ఎలక్షన్ల అనంతరం తాను వైకాపా పార్టీలో చేరతానని ఆ రోజు బీటెక్ రవి చెప్పాడని ఆయన గుర్తు చేశారు. తన అబ్బ చిన్న కొండారెడ్డి 1951 లోనే కాంట్రాక్టర్‌గా ఎన్నో పనులు చేశారని ఆయన గుర్తు చేశారు. ఆయనను కూడా రాళ్లకు పెయింట్ వేసుకొని బతుకుతున్నావని బీటెక్ రవి మాట్లాడ డం బాధాకరమన్నారు ఆయన కష్టపడి పైకి వచ్చాడే గాని నీ మాదిరి ప్రజల సొమ్ము ఆస్తులను దోపిడీ చేయలేదని ఆయన బీటెక్ రవి పై మండిపడ్డారు. అన్ని తెలుసుకొని మాట్లాడాలని అనవసరంగా మాట్లాడకూడదని ఆయన బీటెక్ రవికి సూచించారు.





**ఎవరి అబ్బ సొత్తు అని ఇసుక, ముగ్గురాయి దోపిడీ**

తెలుగుదేశం నాయకులు బీటెక్ రవి పులివెందు విజయసాయిరెడ్డిని మిథున్ రెడ్డిని కలిసి వచ్చినట్లు ఒప్పుకొని తన్నకపోయి తన్నించుకున్నట్లు ఉందన్నారు. పులివెందుల ప్రజలను దోచుకుంటున్నారన్నారు. వేముల సమీపంలో ఉన్న టిఫిన్ బైరటీస్ గనులలో 8 ఏళ్లుగా నిలువ ఉన్న మూడు వేల టన్నుల ముగ్గురాయిని దోచుకున్నారని వాటి విలువ దాదాపు 9 కోట్ల రూపాయలు ఉంటుందన్నారు. ముగ్గురాయిని దోచుకున్నారని పోలీసు లకు ఫిర్యాదు చేసిన పట్టించుకునే పోలీసులే కరువయ్యారన్నారు. బీటెక్ రవి కాలుతో చెప్తే చేత్తో చేసే ఒక పోలీస్ అధికారి తెలిపిన లాభం లేదన్నారు. ముగ్గురాయిని దోచుకోవడం తోపాటు అక్రమ మైనింగులు చేస్తూ రోజుకు 60 నుంచి 70 టన్నుల ముగ్గురాయిని వెలికి తీసి ఇష్టానుసారంగా విక్రయిస్తున్నారన్నారు. అలాగే కుమారు కాలువ నుంచి ఇసుకను తరలిస్తున్నారని తన దగ్గర పక్క ఆధారాలు కూడా ఉన్నాయన్నారు. రాబోయే వైకాపా ప్రభుత్వంలో అక్రమార్కులను చట్టం ముందు నిలబెడతామని ఆయన హెచ్చరించారు. ముగ్గురా ఈ గనులలో ఎన్నో ప్రమాదాలు సంభవించిన అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తుండడం గమనార్హం అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేపట్టిన రెండు సంవత్సరాల నుంచి పులివెందులలో విపరీతంగా జూదాలు పెరిగిపోయాయని ఆయన అన్నారు పులివెందులలో సీఐ శ్రీరాం రాకముందు తెలుగు దేశం నాయకులు ఇంటికి ఒక జూదం నడిపిస్తూ ప్రజలను మెజుల పేరుతో దోపిడీ చేస్తున్నారన్నారు. సింహాద్రిపురంలో ఇప్పటికి కూడా భారీగా జూదం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇంత జరుగుతున్నా పోలీసు అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో తెలపాలన్నారు. . దేవుడు సన్నిధిలో ప్రమాణానికి తాను సిద్ధం వైయస్ వివేకానంద రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించేందుకు తాను కష్టపడ్డానని బీటెక్ రవి అవగాహన లేని మాటలు మాట్లాడడం సమంజసం కాదన్నారు. వివేక హత్య, వివేకాను ఓడించేందుకు ప్రయత్నం చేయలేదు, మోసం చేయలేదు అని ప్రమాణం చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి స్పష్టం చేశారు. సమయం నాకు చెబితే తాను కానిపాకం వచ్చి ప్రమాణం చేస్తానని ఆయన బీటెక్ రవికి సవాల్ విసిరారు. బీటెక్ రవి కూడా ముగ్గురాయి దోపిడీలో సంబంధం లేదు అని ప్రమాణం చేయాలన్నారు.

# పలువురిని పరామర్శించిన వైయస్ మనోహర్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటా పురం గ్రామంలో మాజీ కౌన్సిలర్ ఆలమూరు విజయకుమార్ నాయుడు తల్లి ఆలమూరు లక్ష్మీదేవి ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రి చికిత్స చేయించుకుని ఇంటికి వచ్చిన విశ్రాంతి తీసుకుం టున్న ఆమెను బుధవారం మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మాజీ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్లపల్లె కిషోర్ లు వారి నివాసానికి వెళ్లి ఆమెను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలోని అహోబిలాపురం లో నివాసం ఉంటున్న గండి ఆంజనేయులు అనారోగ్యంతో ఆసుపత్రిలో చూపించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను వారు వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిలో అడిగి తెలుసుకుని ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా బాగా విశ్రాంతి తీసుకొని త్వరగా కోలుకోవాలని ఆయనకు తెలిపారు. అనంతరం కచేరి వీధిలో నివాసముంటున్న రామ్మోహన్ మరణించడంతో ఆయన పార్థివదేహానికి వారు పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టుల పురోగతిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వివరించిన సి.ఎస్.

ప్రజాభూమి, అమరావతి,

ముద్ఖేడ్--మెడ్చల్--మహబూబ్‌నగర్--ధోన్ రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ పరిధిలో భూసేకరణ, ప్రభుత్వ భూముల బదలాయింపు తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం వేగవంతమైన చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి వివరించారు. బుధవారం డిల్లీ నుండి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన నిర్వహించిన ప్రగతి వీడియో కాన్ఫరెన్సులో దేశవ్యాప్తంగా వివిధ కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులు, జాతీయ పథకాల అమలు పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ మాట్లాడుతూ ధోన్--మహబూబ్‌నగర్ రైల్వే ప్రాజెక్టుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 23.07 హెక్టార్ల ప్రైవేట్ భూమి సేకరణ అవసరమైందని, దీనికి సంబంధించిన సెక్షన్ 20 నోటిఫికేషన్ 25.09.2025న జారీ చేసినట్లు వెల్లడించారు. కర్నూలు జిల్లాలో 18.21 హెక్టార్ల భూమి 4 మండలాల్లోని 16 గ్రామాల్లో అవసరమైందని, అందులో 8 గ్రామాల్లో రైల్వే అధికారుల సహకారంతో పెగ్ మార్కింగ్ పూర్తయ్యిందని, మిగిలిన గ్రామాల్లో ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. మరో రెండు వారాల్లో 20 నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా నంద్యాల జిల్లాలో అవసరమైన 4.86 హెక్టార్ల భూమికి సంబంధించిన పెగ్ మార్కింగ్ పూర్తి కాగా, 20 నోటిఫికేషన్ ఇప్పటికే జారీ చేసినట్లు ప్రధాన కార్యదర్శి వివరించారు. అలాగే, మొత్తం 4.05 హెక్టార్ల ప్రభుత్వ భూమి బదలాయింపుకు సంబంధించి, రైల్వే అధికారులు అధికారిక రిక్విజిషన్ సమర్పించిన వెంటనే ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టర్లు అడ్వాన్స్ పొజెషన్ ఇవ్వనున్నట్లు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ వివరించారు. ఈ సమావేశంలో బహ్రైచ్--శ్రావస్తి--బలరాంపూర్--సిద్ధార్థనగర్--సంత్‌కబీర్‌నగర్ రైల్వే లైన్, ముద్ఖేడ్--మెడ్చల్--మహబూబ్‌నగర్--ధోన్ రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టు, కోల్‌కతా మెట్రో విస్తరణ పనులు, రాజస్థాన్ పునరుత్పాదక విద్యుత్ సరఫరా వ్యవస్థలకు సంబంధించిన ట్రాన్సుమిషన్ ప్రాజెక్టులు, మహారాష్ట్రలో వధవన్ పోర్ట్ కనెక్టివిటీ రహదారి ప్రాజెక్టు, భారత్‌మాల పరివోజన కింద అమలవుతున్న గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి ప్రాజెక్టులను మరియు స్వచ్ఛ భారత్ మిషన్--అర్బన్ 2.0 అమలు స్థితిపై అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీకి సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో డిల్లీ నుండి కేంద్ర క్యాబినెట్ సెక్రటరీ డా.టి.వి. సోమనాథన్, రైల్వే బోర్డు చైర్మన్ మరియు సి.ఇ.ఓ. సతీష్ కుమార్ తదితరులతో పాటు రాష్ట్రం నుండి రాష్ట్ర రవాణా, రహదారులు మరియు భవనాల శాఖ స్పెషల్ సి.ఎస్. ఎం.టి.కృష్ణబాబు, సి.సి.ఎల్.ఏ. జయలక్ష్మీ, రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిఫల్ సెక్రటరీ ఎస్.సురేష్ కుమార్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎం.డి. అనిల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







# ప్రజాభూమి

జనరల్

గురువారం, మే 28, 2026




## గడువులోగా మెడికల్ కాలేజీ పనులు పూర్తి చేయాలి : కలెక్టర్ డీకే బాలాజి






### వైద్య కళాశాల భవన నిర్మాణ పనుల వేగవంతానికి ఆదేశం

### నాణ్యతా ప్రమాణాల్లో ఎక్కడా రాజీ పడకూడదు

### క్షేత్రస్థాయిలో నిర్మాణాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనుల ను మరింత వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోపు పూర్తి చేయా లని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి సంబంధిత అధికారులను ఆదేశిం చారు. బుధవారం ఆయన మచిలీపట్నం ప్రభు త్వ వైద్య కళాశాలను క్షేత్రస్థాయిలో సందర్శించి, వివిధ విభాగాల భవన నిర్మాణ పనుల పురోగతిని అత్యంత నిశితంగా పరిశీలించారు.క్షేత్రస్థాయిలో ముమ్మర తనిఖీలు:కలెక్టర్ తన పర్యట నలో భాగంగా కళాశాలకు సంబం ధించిన కింది విభాగాలను స్వయంగా పరిశీ లించి అధికారులకు పలు సూచనలు చేశారు:పరిపాలనా విభాగం (అడ్మినిస్ట్రేషన్ బ్లాక్), ప్రిన్సిపాల్ బ్లాక్ ఆధునిక తరగతి గదులు, అత్యాధునిక ల్యాబ్‌లు, లైబ్రరీవిద్యార్థుల వసతి గృహాలు (హాస్టల్స్), భోజనశాల, మరుగుదొడ్లుభవన నిర్మాణ పనుల్లో అత్యున్నత నాణ్యతా ప్రమాణాలు పాటించాలి. పనులను వేగంగా పూర్తి చేసి, విద్యార్థులకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావడమే మన లక్ష్యం.డీకే బాలాజి, జిల్లా కలెక్టర్నిరంతర సమీక్షలు నిర్వహించాలి:పనుల పురోగతిపై అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించుకోవాలని, నిర్దేశిత సమయానికి పనులు పూర్తి కావడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్లక్ష్యానికి తావులేకుండా పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు.ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో కలెక్టర్ వెంట ప్రభుత్వ వైద్య కళాశాల ఇంచార్జ్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆశాలతతో పాటు పలువురు ప్రభుత్వ అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహానాడులో టీడీపీ ఆర్థిక నివేదిక విడుదల

### రూ. 90.64 కోట్ల ఆదాయం.. రూ. 74.25 కోట్ల ఖర్చు కార్యకర్తల సంక్షేమానికే అగ్రతాంబూలం: జాతీయ కోశాధికారి కొనకళ్ల నారాయణరావు



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు వేదికగా పార్టీ వార్షిక ఆర్థిక నివేదిక విడుదలైంది. టీడీపీ జాతీయ కోశాధికారి కొనకళ్ల నారాయణరావు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రాబడి, ఖర్చుల పూర్తి వివరాలను పార్టీ శ్రేణుల సమక్షంలో అధికారికంగా ప్రకటించారు. పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యం, పారదర్శకతకు నిదర్శనంగా ప్రతి ఏటా ఆర్థిక లెక్కలను బహిర్గతం చేసే ఆనవాయితీని ఈ సారి కూడా కొనసాగించామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఒక నోట.. ఒకే చూపులో ఆర్థిక లెక్కలు:వివరాలు మొత్తం (రూపాయలలో)మొత్తం వచ్చిన ఆదాయం (రాబడి) రూ. 90.64 కోట్లుమొత్తం జరిగిన వ్యయం (ఖర్చు) రూ. 74.25 కోట్లుఏడాది ముగింపు నాటికి మిగులు (31 మార్చి 2026 నాటికి) రూ. 16.39 కోట్లుపార్టీ జనరల్ ఫండ్ (మొత్తం నిధి) రూ. 481.81 కోట్లుహైలైట్: కార్యకర్తల సంక్షేమానికే పెద్దపీట!ఈ ఏడాది నివేదికలో అత్యంత కీలకమైన అంశం కార్యకర్తల సంక్షేమం. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే శ్రేణులకు అండగా నిలిచేందుకు టీడీపీ భారీగా నిధులు కేటాయించింది. మొత్తం ఖర్చుల్లో అత్యధికంగా రూ. 46.26 కోట్లను కేవలం 'కార్యకర్తల సంక్షేమ నిధి' కోసమే ఖర్చు చేసినట్లు కొనకళ్ల నారాయణరావు ప్రత్యేకంగా వెల్లడించారు. కష్టకాలంలో ఉన్న కార్యకర్తల కుటుంబాలను ఆదుకునేందుకు ఈ నిధులను వినియోగించినట్లు ఆయన స్పష్టం చేశారు.ఈ నివేదిక సమర్పణతో తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ, ఆర్థిక పారదర్శకత కలిగిన పార్టీగా మరోసారి నిరూపించుకుందని మహానాడుకు హాజరైన ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## గోసంరక్షణ హిందూ సంస్కృతికి ప్రతీక

### గోవధ నిషేధానికి అందరూ సహకరించాలి

**బక్రీద్ సందర్భంగా గోవధ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలి**

**పాడి రైతుల సంక్షేమ సంఘం, వీహెచ్‌పీ డిమాండ్**

**గతంలో పోలీసుల చర్యల వల్ల తగ్గిన ఘటనలు.. అదే నిఘా కొనసాగించాలి**

**రోడ్డు ప్రమాదాలకు కారణం మద్యం మహమ్మారే..**

**ఆవులు కావు సంఘం నేత గణేష్ స్పష్టీకరణ**



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

హిందూ సంస్కృతి, సాంప్రదాయాలలో గోవును దైవస్వరూపంగా భావిస్తామని, ప్రతి ఒక్కరూ గోసంరక్షణను ఒక బాధ్యతగా తీసుకోవాలని పాడి రైతుల సంక్షేమ సంఘం మరియు విశ్వహిందూ పరిషత్ (VHP) నాయకులు పిలుపునిచ్చారు. మచిలీపట్నంలో గోవులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, సంఘ నాయకుడు గణేష్ మీడియాతో మాట్లాడారు.రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకుని జిల్లాలో ఎక్కడా గోవధ జరగకుండా పోలీసు యంత్రాంగం ముందస్తుగా కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. గతంలో పోలీస్ శాఖ తీసుకున్న కఠినమైన నిర్ణయాలు, నిఘా కారణంగా గోవధ ఘటనలు గణనీయంగా తగ్గాయని, ఈ ఏడాది కూడా అదే తరహా నిఘాను కొనసాగించాలని అధికారులను అభ్యర్థించారు.రోడ్డు ప్రమాదాలకు మద్యం నియంత్రణే మార్గం!ఇటీవల రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర గారు ఆవులు, గేదెల వల్లే రోడ్డు ప్రమా దాలు జరుగుతున్నాయి అంటూ చేసిన వ్యాఖ్యలపై నాయకుడు గణేష్ తీవ్రంగా స్పందించారు. రహదారులపై జరిగే ప్రమాదాలకు మూలకారణం మద్యం సేవించి వాహనాలు నడపడమేనని ఆయన కుండబద్దలు కొట్టారు.ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలను అరికట్టాలనుకుంటే.. పశువులను అనడం పక్కన పెట్టి, మద్యం అమ్మకాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మద్యపానం మహమ్మారిని అదుపు చేస్తే ఆటోమేటిక్‌గా రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాడి రైతుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, విశ్వహిందూ పరిషత్ నాయకులు మరియు స్థానిక గోసేవకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం పెడన నియోజకవర్గంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాదు

ప్రజాభూమి పెడన

పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో హైబ్రిడ్ మోడ్‌లో మహానాడు కార్యక్రమం ఘనంగా జరిగింది. నియోజకవర్గంలోని 10 క్లస్టర్లలో టీడీపీ కార్యకర్తలు మహానాడును ప్రత్యక్ష ప్రసారంగా వీక్షిస్తున్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ వర్చువల్‌గా కార్యక్రమాన్ని ప్రారంభించగా, పార్టీ కోసం ప్రాణాలు అర్పించిన అమర కార్యకర్తలకు సంతాపంగా మౌనం పాటించారు. పెడన నియోజకవర్గం బంటుమిల్లి, ముంజులూరు గ్రామలలో ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఎన్టీఆర్, కాగిత వెంకట్రావు గారి చిత్రపటలకి నివాళులర్పించి మహానాడులో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, కార్యకర్తలే పార్టీకి బలమని, ఎన్టీఆర్ ఆశయాలు మరియు సీఎం నారా చంద్రబాబు నాయుడు విజన్‌ను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అమర కార్యకర్తల త్యాగాలు వృథా కాకుండా పసుపు జెండాను ఎగురవేయాలని అన్నారు.పెడన పట్టణం, రూరల్, గూడూరు, పెడన, బంటుమిల్లి, p కృత్తివెన్ను మండలాలలోని ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 10 క్లస్టర్లలో డిజిటల్ స్క్రీన్లు, భోజనం, మజ్జిగ, స్నాక్స్ వంటి సౌకర్యాలు



## ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శకత, ఖచ్చితత్వం ఉండాలి...

### రాష్ట్ర ఎన్నికల కమీషనర్ కు వైఎస్ఆర్ సిపి వినతి



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ( సర్ 2026) కార్యక్రమ అమలుపై సచివాలయంలో రాష్ట్ర ఎన్నికల కమీషనర్ తో అన్ని పార్టీలతో సమావేశం జరిగింది. మిగతా రాష్ట్రాల్లో వచ్చిన అనుమానాలు, ఒక వర్గానికి సంబంధించిన ఓట్ల తొలగింపు పు విధానం పై సుదీర్ఘంగా చర్చించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శకంగా, ఖచ్చితత్వం ఉండాలని వినతి పత్రం సమర్పిం చారు. ఈ కార్య క్ర మంలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, మాజీ మంత్రి పేర్ని నాని, ఎం ఎల్ సి లేళ్ల అప్పిరెడ్డి, వైఎస్ఆర్ సిపి రాష్ట్రలీగల్ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జల్లా సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన రేపటికోసం సామర్థ్య నిర్మాణం

**- అధికారులు, సిబ్బందికి ప్రత్యేక సెషన్లు**

**- హెచ్ఆర్‌డీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహణ**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ప్రభుత్వ సేవల్లో నాణ్యత పెంపు, సమర్థవంతమైన పరిపాలన లక్ష్యంగా అధికారులు, సిబ్బందికి ప్రత్యేక సామర్థ్య నిర్మాణ (కెపాసిటీ బిల్డింగ్) సెషన్లు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఒత్తిడి లేని పనివాతావరణంలో నైపుణ్యాల సమర్థ వినియోగం ద్వారా మం చి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. ఎన్‌టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం-మానవ వనరుల అభివృద్ధి (హెచ్ఆర్‌డీ) సెల్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో స్ట్రెస్ మేనేజ్‌మెంట్ పై వర్క్‌షాప్ జరిగింది. సైకాలజిస్టులు డా. జి.శంకర్ రావు, డా. టీఎస్ రావు, బి.నవితశ్రీ, వై.జ్యోతికృష్ణ బృందం రోజువారీ విధుల నిర్వహణలో ఒత్తిడిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు.

ఒత్తిడికి కారణాలు, భౌతిక లక్షణాలు, ఉద్వేగ లక్షణాలు, ప్రవర్తనలో వచ్చే మార్పు, పని ఒత్తిడికి కారణాలు, స్ట్రెస్ మేనేజ్‌మెంట్ టెక్నిక్స్‌పై సెషన్ ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అధికారులు తమ సామర్థ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ విధానాల అమలు, ప్రజా సేవల మెరుగుదల, కార్యనిర్వహణలో సమన్వయం, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం వంటి అంశాలపై శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సిబ్బందిలో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత పనితీరు, సమస్య పరిష్కార నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం, డిజిటల్ స్కిల్స్ తదితరాలను పెంపొందించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.



## 20 గంటలు గడిచినా విద్యుత్ సరఫరా పునరుద్ధరించ పోవటం అధికారుల వైఫల్యమే

### అధికారులను నిలదీసిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు

### మహానాడు వేడుకల్లోఅధికారపక్షం ఇబ్బందుల్లో ప్రజలు పట్టించుకునే వారెవరు తన్నీరు ఆగ్రహం

జగ్గయ్యపేట, ప్రజా భూమి ప్రతినిధి

జగ్గయ్యపేట మున్సిపాలిటీ పరిధి, మరియు చిల్లకల్లు పలు గ్రామాల్లో గత 20 గంటలుగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు_బుధవారం కురిసిన అకాల వర్షం ఈదురు గాలులతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడి 20 గంటలు గడిచిన అధికారులు స్పందించిన తీరు దారుణమని నాగేశ్వరరావు అన్నారు. బుధవారం సాయంత్రం విద్యుత్ స్టేషన్లో విద్యుత్ ఉన్నతాధికారులను కలిసి తన అసంతృప్తిని, ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరిస్తూ ఆవేదనను తన్నీరు నాగేశ్వరరావు వ్యక్తం చేశారువిద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు.ప్రజలు వంట చేసుకోవటానికి త్రాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు చేయడానికి నీరు లేక ఇబ్బందులు పడుతున్నారనీ తక్షణ చర్యలు తీసుకుని విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్న ఈ సమయంలో చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మహానాడు ప్రోగ్రాం లో సరదాగా గడుపుతున్నారే తప్ప ప్రజలకు ఇబ్బందులు పట్టీ పట్టనట్టు ఉన్నారు అని అన్నారు.ప్రకృతి వల్ల జరిగింది తెలిసిన విషయమే, అధికారులు దానికి తగ్గ మ్యాన్ పవర్ ని పెట్టుకొని తక్కువ సమయంలో విద్యుత్తు పునరుద్ధించాలి, కానీ ఇలా గంటల తరబడి వేసవికాలంలో ప్రజల ప్రాణాలతో చెలగాటాడటం దారుణం అని తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. ప్రజల సమస్యలపై ప్రభుత్వంఅధికారులు రాత్రి 8 గంటలకు విద్యుత్తు అందిస్తామని అధికారులు తెలియజేశారు . ఎనిమిది గంటలకు కరెంటు అందించ లేకపోతే వైఎస్ఆర్‌సీపీ తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని తన్నీరు హెచ్చరించారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడం ప్రభుత్వ బాధ్యత అని, నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, జిల్లా కార్యదర్శి మాతంగి నాగబాబు, పట్టణ కార్యదర్శి దార్ల ప్రసన్నకుమార్, పట్టణ 26 వార్డు అధ్యక్షులు రుంజ నాగేశ్వరరావు, షేక్ గౌస్, షేక్ అల్లా బక్షు, కంబాల బెంజిమెన్, తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీల బలోపేతమే లక్ష్యం

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

డివిజనల్ అభివృద్ధి అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన ముగింపుమచిలీపట్నం జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో ముగిసిన ఏపీఎస్ఐఆర్‌డీ (APSIRD) ఫౌండేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఫేజ్-2 ఫీల్డ్ విజిట్గ్రామ పంచాయతీల పరిపాలనా వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, పారదర్శకతను పెంపొందించడమే లక్ష్యంగా డివిజనల్ అభివృద్ధి అధికారులకు (డీడీఓలు) నిర్వహించిన క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఐఆర్‌డీ) ఆధ్వర్యంలో కొనసాగుతున్న డివిజన ల్ అభివృద్ధి అధికారుల (డీడీఓలు) ఫౌండేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఫేజ్-2 లో భాగంగా బుధవారం కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మి (డీపీఓ) కార్యాలయంలో ఈ ఫీల్డ్ విజిట్ కార్యక్రమం జరిగింది.8 బ్యాచ్‌లుగా విభజన – రికార్డుల లోతైన అధ్యయనంఈ శిక్షణ కార్యక్రమం కోసం మొత్తం 24 మంది డివిజనల్ అభివృద్ధి అధికారులు కృష్ణా జిల్లా కార్యాలయానికి డిప్యూట్ చేయబడ్డారు. వీరిని 8 ప్రత్యేక బ్యాచ్‌లుగా విభజించి, గ్రామ పంచాయతీ పరిపాలనకు సంబంధించిన అత్యంత కీలకమైన ఫైళ్లు, రికార్డుల పరిశీలన బాధ్యతలను అప్పగించారు. అధికారుల అధ్యయనంలో ప్రధానాంశాలునిధుల దుర్వినియోగ ఫైళ్లు (మాల్ అడ్మినిస్ట్రేషన్) పంచాయతీల్లో జరిగే నిధుల దుర్వినియోగం, అవకతవకలను ఎలా గుర్తించాలి, వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశాల పై అధికారులు లోతైన పరిశీలన చేశారు.కోర్టు కేసులు & లోకాయుక్త ఫిర్యాదులు ఉన్నత న్యాయస్థానంలో (హైకోర్టు) దాఖలైన వివిధ కేసుల ఫైళ్లు, లోకాయుక్తకు అందిన ఫిర్యాదులపై జరుగుతున్న విచారణల తీరును క్షుణ్ణంగా అధ్యయనం చేశారు.ఉద్యోగుల సర్వీస్ మ్యాటర్స్ పంచాయతీ సిబ్బంది సర్వీసు నిబంధనలు, పరిపాలనాపరమైన ఫైళ్లను పరిశీలించి అవగాహన పెంపొందించుకున్నారు.శిక్షణ ముఖ్య ఉద్దేశంఈ క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా డివిజనల్ అభివృద్ధి అధికారులకు (డీడీఓలు) క్రింది అంశాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించడం జరిగిందిగ్రామ పంచాయతీ పరిపాలనలో పారదర్శకత, బాధ్యతాయుతమైన విధా నాలు అమలు చేయడం.న్యాయపరమైన చిక్కులు ఎదురైనప్పుడు చట్టపరమైన అవగాహనతో వ్యవహరించడం. క్షేత్రస్థాయిలో పరిపాలనా సామర్థ్యాన్ని మెరుగుపరుచుకోవడం.ఈ కార్యక్రమంలో శిక్షణ పొందుతున్న అధికారులు చురుగ్గా పాల్గొని, కేటాయించిన ఫైళ్లను సమగ్రంగా పరిశీలించి, పంచాయతీ రాజ్ చట్టాలు-పరిపాలనా విధానాలపై పూర్తి పట్టు సాధించారు. ఈ మేరకు కృష్ణా జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మి (డీపీఓ), జిల్లా ప్రజా సంబంధాల అధికారి (డీపీఆర్ఓ) ఒక ప్రకటనలో ఈ వివరాలను వెల్లడించారు.






Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo. "APTEL/25/A2316,Phone No. Cell : 9502116677

# గృహాలు గణనను 24 గంటల్లోగా పూర్తిచేసి, పూర్తిస్థాయిలో నివేదిక అందించాలి

**జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి.**

ప్రజాభూమి ప్రతినిధి–పెదవేగి.

పెదవేగి మండలం జగన్నాధపురం గ్రామంలో బుధవారం జనగణన ఇంటింటికి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి స్వయంగా వెళ్ళి వెరిఫై చేశారు. అనంతరం స్వర్ణగ్రామ సచివాలయంలో సంబంధిత అధికారులు, స్వర్ణగ్రామ ఉద్యోగులతో జిల్లా కలెక్టరు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసుకున్న వారు, మేము ఇంటికి వెళ్ళినప్పుడు ఐడి నెంబరు ఇవ్వక పోవడంతో, మేము నార్మల్ సెన్సస్ చేశామని, ఇప్పుడు ఐడిలు తక్కువగా ఉన్నాయని చెప్పడంతో జిల్లా కలెక్టరు ఆగ్రహం వ్యక్తం చేశారు. 24 గంటల్లో ఇంటింటికి వెళ్ళి పూర్తి చేసి, పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రి సెల్వి మాట్లాడుతూ జాతీయ జనగణన ప్రక్రియలో అత్యంత కీలకమైన హౌస్ లిస్టింగు జనగణన ప్రక్రియను వెంటనే నూరుశాతం పూర్తిచెయ్యాలని ఆదేశించారు. జనగణన నుండి ఏఒక్కరూ మిస్ కాకుండా అందరినీ సమగ్రంగా నమోదు చెయ్యాలని, మరణాలను క్షేత్రస్థాయిలో ధ్రువీకరించి పేర్లను తొలగించాలని అన్నారు. మండల స్థాయి అధికారులు, సిబ్బంది చొరవచూపి వెంటనే పూర్తిచెయ్యాలని ఆదేశించారు. జనగణన అనేది దేశభవిష్యత్తు ప్రణాళికలకు దిక్సూసి వంటిదని అన్నారు. ఇందులో ఎలాంటి అలసత్వానికి తావు ఇవ్వరాదని, 24 గంటల్లో అన్ని గృహాలు నమోదు



ప్రక్రియను పూర్తిచెయ్యాలని అన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు ఎప్పటికప్పుడు డేటాను ఆన్‌లైన్‌లో నమోదు చెయ్యాలని, మండల అధికారులు ప్రగతిని పర్యవేక్షించాలని అన్నారు. జనగణన సిబ్బంది తమ ఇంటికి వచ్చినప్పుడు ప్రజలు సరైన సమాచారం అందించి సహకరించాలని కోరారు. తప్పుడు సమాచారం ఇవ్వడం గాని, వివరాలు దాచడం గాని చేయవద్దని విజ్ఞప్తి చేశారు. లక్ష్యాలను సకాలంలో చేరుకోని వారిపై, విధుల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై నిబంధనలు ప్రకారం కఠినచర్యలు తప్పవని జిల్లా కలెక్టరు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు కె.భాస్కర్, జిల్లా స్వర్ణగ్రామ, స్వర్ణవార్డు అధికారి జి.వెంకటనాయుడు, తహశీల్దారు యస్.డి.భ్రమరాంబ, యంపిడివో టి.నాగేంద్రకుమార్, డిప్యూటీ యంపిడివో లు షేక్ మీరా షరీఫ్, కె.రత్నాకరరావు, పంచాయతీ కార్యదర్శి బి.పవన్ హరీష్, సంబంధిత అధికారులు, స్వర్ణగ్రామ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## త్యాగం, విశ్వాసం, సౌభ్రాతృత్వానికి ప్రతీకే బక్రీద్ పండుగ- రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు



ప్రజా భూమి ప్రతినిధి–అమరావతి

ఈద్ అల్–అజ్హా (బక్రీద్) పర్వదినం త్యాగం, భక్తి, మానవతా విలువలకు ప్రతీకగా నిలిచిన మహత్తర సందర్భంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పేర్కొన్నారు. పవిత్ర బక్రీద్ పండుగను పురస్కరించుకుని రాష్ట్రంలోని ముస్లిం సోదర సోదరీమణులకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో సానా సతీష్ బాబు మాట్లాడుతూ, ప్రవక్త ఇబ్రాహీం చూపించిన త్యాగనిరతి, దేవునిపై అచంచల విశ్వాసం ప్రపంచ మానవాళికి ఆదర్శమని అన్నారు. బక్రీద్ పండుగ మనుషుల మధ్య ప్రేమ, సౌభ్రాతృత్వం, పరస్పర సహకారం వంటి విలువలను మరింత బలపరుస్తుందని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఐకమత్యంతో, పరస్పర గౌరవంతో జీవించాలని ఈ పండుగ మనకు సందేశం ఇస్తోందని పేర్కొన్నారు. దేశంలో శాంతి, సామరస్య వాతావరణం నెలకొని ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ, ప్రతి ఇంట ఆనందాలు వెల్లివిరియాలని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కోరుకున్నారు.

## కలపర్రులో సామూహిక ప్రకృతి వ్యవసాయ విధానంలో మెలుకువలు

ప్రజా భూమి ప్రతినిధి–పెదపాడు



పెదపాడు మండలం కలపర్రు గ్రామంలో బుధవారం రైతులు చేత ప్రకృతి వ్యవసాయ విధానంలో సామూహికంగా విత్తన గుళికలు (సీడ్ పెలెటైజేషన్) తయారీ కార్యక్రమం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజరు బి.వెంకటేష్ ఆదేశాలు మేరకు డివిజనల్ ఇన్చార్జి ఎన్ఎఫ్ఏ నవీన ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రస్తుత ప్రభావంతో అధిక ఉష్ణోగ్రతలు, వర్షాలు అనిశ్చిత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులకు ముందస్తు జాగ్రత్తలుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నవధాన్యాలు, సాగులో విత్తనాలు పాడవకుండా ఉండేందుకు గోమయం, మట్టి మిశ్రమం మరియు బూడిదతో విత్తన గుళికలు తయారు చేసి పొలాల్లో వెదజల్లవచ్చని తెలిపారు. ఈ విత్తన గుళికలు సుమారు ఆరు నెలల పాటు సురక్షితంగా నిల్వ ఉండటమే కాకుండా భూమి 365 రోజులు జీవవైవిధ్య పంటలతో కప్పబడి ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడతాయని వివరించారు. అలాగే ఈ విధానం ప్రధాన పంటలకు అవసరమైన పోషకాలను అందించి భూసారాన్ని మెరుగు పరుస్తుందని తెలిపారు. గోమయం, మట్టి మరియు బూడిదతో తయారుచేసే ఈ సీడ్ పెలెటైజేషన్ బాల్స్ విత్తనాలను పక్షులు, చీమలు వంటి వాటి నుండి రక్షించడమే కాకుండా నేలలో తేమను నిల్వ ఉంచి మొలక శాతాన్ని పెంచుతాయని తెలిపారు. రైతులు 25 నుంచి 30 రకాలు నవధాన్యాలు విత్తనాలను పచ్చిరొట్ట ఎరువుగా సాగు చేయడం ద్వారా భూసారాన్ని పెంచుకోవచ్చని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏ నవీన, రైతు సాధికార సంస్థ ఫీల్డ్ లెవల్ కేడర్ సభ్యులు మరియు గ్రామ రైతులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**నులుకుర్తి వెంకటేశ్వరరావు**

ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి మరియు ప్రజా సమస్యల పరిష్కారం దిశగా అంకితభావంతో పనిచేస్తోందని, ఈ అభివృద్ధి ప్రయాణాన్ని క్షేత్రస్థాయి వరకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని కాకినాడ రూరల్ టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ నులుకుర్తి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. కాకినాడ రూరల్ మండలంలో నిర్వహించిన క్లస్టర్ మహానాడు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టి, అద్భుతమైన పరిపాలనా దక్షత, ప్రజల అపారమైన నమ్మకం వల్లే



తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించిందని కొనియాడారు. నేడు రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమపాళ్లలో అమలు చేస్తూ, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఫలాలను ప్రతి ఇంటికి, ప్రతి లబ్ధిదారునికి చేరవేయడంలో కార్యకర్తలు చొరవ చూపాలని సూచించారు. పార్టీ బలోపేతానికి, రాబోయే కాలంలో మరింత మెరుగైన ఫలితాల కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని ఆయన ఉద్బోధించారు. క్లస్టర్ల వాసంశెట్టి అంజిబాబు, కర్రి వెంకటరాజు, పేరాబత్తుల లోవబాబు, కొల్లబత్తుల అప్పారావుల సమన్వయంతో జరిగిన ఈ కార్యక్రమంలో క్లస్టర్ మహానాడు ఉత్సాహంగా సాగింది. ప్రభుత్వం చేపట్టిన వినూత్న కార్యక్రమాలను ప్రజలకు వివరించడంలో అనుసరించాల్సిన వ్యూహాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో మాసుమేను గంగయ్య, పితాని అప్పన్న, గీసాల శ్రీను, కొండ వినాయక్, కాకరపల్లి చలపతిరావు, టేకుమూడి శ్రీను, మోసుమేను శ్రీనివాస్, యూనిట్ ఇంచార్జిలు, బూత్ కన్వీనర్లు, కుటుంబ సాధికార సారథులు పాల్గొని పార్టీ పటిష్టతకు తమ సంపూర్ణ సహకారం అందిస్తామని పునరుద్ఘాటించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగుజాతికి గర్వించదగ్గ వ్యక్తి అన్న ఎన్టీఆర్ : మంత్రి సుభాష్

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

తెలుగు జాతి గర్వించదగ్గ వ్యక్తి దివంగత నేత డాక్టర్ నందమూరి తారకరామారావు అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం రామచంద్రపురంలో క్లస్టర్–1, క్లస్టర్–2 అధ్వర్యంలో నిర్వహిస్తున్న "మహానాడు " కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ తన స్వగృహం నుంచి సైకిల్ తొక్కుతూ మహానాడు వేదిక వద్దకు పార్టీ శ్రేణులతో చేరుకున్నారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి జ్యోతి ప్రజ్వలన చేసి నందమూరి తారక రామారావు విగ్రహానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ మహానాడు అనేది కేవలం రాజకీయ సభ మాత్రమే కాదని, తెలుగు జాతి ఆత్మగౌరవానికి



ప్రతీక అని పేర్కొన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలి . పేద ప్రజల సంక్షేమం, తెలుగు వారి గౌరవం కోసం ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ముఖ్యమం త్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం లో రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగంగా ముందు కు సాగుతోందని తెలిపారు. సంక్షేమం, అభి వృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ ప్రజల



జీవితాల్లో మార్పు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. యువతకు ఉద్యోగావకాశాలు, రైతులకు ప్రోత్సాహం, మహిళల సాధికారత, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని వివరించారు. మహానాడు కార్యక్రమాలు పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయని, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. మంత్రి లోకేష్ యువగళం పాదయాత్రతో రాష్ట్ర రాజకీయాలను మార్చేశారని ప్రశంసించారు. యువతకు స్ఫూర్తిగా, ప్రేరణగా నిలుస్తూ అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. గత వైసిపి పాలన అంతా చీకటిమయం, ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం చేశారని విమర్శించారు. ప్రతి అంశాన్ని రాజకీయం చేసి లబ్ధి పొందేందుకు ప్రయత్నం చేశారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు విజన్, పరిపాలన దక్షత, అపారమైన నమ్మకంతో తెలుగుదేశం పార్టీకి విజయం చేకూర్చారన్నారు. అభివృద్ధి సంక్షేమశీ సమపాళ్లలో నిర్వహిస్తూ రాష్ట్రాన్నే అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారన్నారు. చివరగా పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు.

## జిల్లాలో 22 ఏ భూ సమస్యలపై అధికారులు అర్జీల పరిశీలన వేగవంతం చేయాలి

–జిల్లా జాయింట్ కలెక్టర్ డా" ఎం జె అభిషేక్ గౌడ్



ప్రజాభూమి ప్రతినిధి–పెదపాడు.

జిల్లాలో 22ఏ భూ సమస్యలపై అందిన అర్జీలను పరిశీలించి నిబంధనల మేరకు ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ అధికారులను ఆదేశించారు. పెదపాడు తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం జేసీ ఆకస్మికంగా తనిఖీ చేసి పిజిఆర్ఎస్ , 22ఏ భూ సమస్యలపై అందిన అర్జీల పరిష్కారం, రీసర్వే, జనగణన, పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, తదితర అంశాలను తీసుకున్న చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ మాట్లాడుతూ 22ఏ భూ సమస్యలపై అందిన అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. జూన్ నెలలో పంపిణీ చేయవలసిన పట్టాదార్ పాస్ పుస్తకాలకు సంబంధించి రైతుల వివరాలు, విస్తీర్ణం, తదితర అంశాలపై సమాచారం సిద్ధం చేసుకుని, పట్టాదార్ పాస్ పుస్తకాల ప్రచురణకు ముందు వివరాలను సరిచూసుకొని, జూన్ నెలకు సంబంధించి పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీకి చర్యలు తీసుకోవాలని జేసీ మండల సిబ్బందిని ఆదేశించారు. ఇండ్లగణన కార్యక్రమాన్ని వెంటనే పూర్తిచేయాలని, పిజిఆర్ఎస్ లో అందిన అర్జీలను క్షేత్రస్థాయిలో పర్యటించి, అర్జీదారులను కలిసి వివరాలు తెలుసుకుని నిబంధనల మేరకు నిర్దేశించిన సమయంలోగా అర్జీలను పరిష్కరించాలన్నారు. తహసీల్దార్ కె. కృష్ణ జ్యోతి, డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐ , రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తొందరపాటు నిర్ణయాలు తీసుకుని ప్రాణాలు తీసుకోవద్దు

ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం



మహిళలు తొందరపాటు నిర్ణయాలు తీసుకుని ప్రాణాలు తీసుకోవద్దని, ఏవైనా సమస్యలు లేదా ఇబ్బందులు ఎదురైతే నేరుగా పోలీసులను సంప్రదించాలని వి.ఆర్. పురం ఎస్సై సాదిక్ సూచించారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల మండల పరిధిలో చోటు చేసుకుంటున్న బలవన్మరణాల ఘటనల నేపథ్యంలో చింతూరు ఎస్పీ అమిత్ బర్ధార్, ఎస్డీపీఓ బొడ్డు హేమంత్, చింతూరు సీఐ కృష్ణ ఆదేశాల మేరకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రెండు రోజుల క్రితం వి.ఆర్. పురం మండలంలోని క్రైమ్ నెంబర్ 17/26 దేరా దుర్గా సౌజన్య, చింతరేగుపల్లి గ్రామానికి చెందిన ముత్యాల హర్షవర్ధన్ అనే వ్యక్తి రెండు సంవత్సరలుగా ప్రేమించి మోసగించి ఘటన లో సదరు మహిళా బలవన్ మరణానికి పాల్పడిందని, తక్షణమే సదరు ముద్దాయిని అరెస్ట్ చేసి రిమైంది కు పంపించడం జరిగిందని ప్రస్తావిస్తూ , యువత మరియు మహిళలు మానసిక ఒత్తిడికి లోనై ఆత్మహత్యలకు పాల్పడకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు. మహిళల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించినా, వేధింపులకు గురిచేసినా అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సాదిక్ హెచ్చరించారు. మహిళలు భయపడకుండా తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

## జన గణనకు మూడు రోజులే గడువు



ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

జన గణనకు ఇంకా మూడు రోజులు మాత్రమే మిగిలి ఉందని ప్రజలు సహకరించాలని తహసిల్దార్ లక్ష్మీ లావణ్య తెలిపారు. బుధవారం సూపర్వైజర్లకు జనగణన నమోదు చేసే అధికారులకు తాసిల్దార్ సూచనలు చేశారు. అధికారులు తరగతి గతన జనన ఘన నమోదు చేస్తే చేయాలని కోరారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జవహర్ లాల్ నెహ్రూ 62వ వర్ధంతి కార్యక్రమం



ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా.

స్వతంత్ర భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 62 వ వర్ధంతి ఏలూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రాజనాల రామ్మోహనరావు అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాజనాల రామ్మోహన్ రావు మాట్లాడుతూ తన సర్వస్వాన్ని ఈ దేశ స్వతంత్ర పోరాటానికి అర్పించి ఎన్నోసార్లు జైలు శిక్ష అనుభవించి స్వతంత్రం సిద్ధించిన తరువాత ఈ దేశానికి అత్యంత అవసరమైన జల వనరుల, విద్యుత్, వివిధ పరిశ్రమలు ,పేదల అభ్యున్నతి కొరకు శ్రమించిన ఆధునిక భారత రూపశిల్పి స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూఅని ,ఆయన ఆశయసాధనకు ప్రతీ భారతీయుడు కృషి చెయ్యాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దండుబోయిన చంద్రశేఖర్, సేవాదళ్ సుబ్బారావు, భూషణం ,రాజారావు, రత్నం,పోతురాజు, కె ఎస్ ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు

## ముందుస్తు సాగు నీటి విడుదలతో ఖరీఫ్ కి సిద్ధం కావాలి

**రామచంద్రపురం ఏవో మణిదీప్.**

ప్రజాభూమిప్రతినిధి–రామచంద్రపురం

రామచంద్రపురం మండల పరిధిలో రైతాంగం ఖరీఫ్ 2026 సన్నద్ధత కావాలని రామచంద్రాపురం మండలం వ్యవసాయాధికారి టి.వి.ఆర్. మణిదీప్ కోరారు . ఈ మేరకు బుధవారం ఆయన ఆధ్వర్యంలో మండలంలో ఉండూరు ,కందులపాలెం, హాసనాభాధ ,గ్రామాల్లో రైతులతో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఏవో మణిదీప్ మాట్లాడుతూ వరి ,ఇతర పంటల సాగుకు అవసరమైన నీటిని జూన్ 1 నుండి ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుని రానున్నదని రైతులు సమయానికి సాగు పనులు ప్రారంభించేందుకు ఇది సహాయపడుతుంది న్నారు. తగిన నీటి సరఫరా వల్ల పంటల దిగుబడి మెరుగు పడుతుందనో. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి తోడ్పడుతుందన్నారు.

రైతులు నీటిని పొదుపుగా వినియోగించాలని ఈ సందర్భంగా మణిదీప్ సూచించారు. సాగునీటి నిర్వహణలో వ్యవసాయ మరియు నీటిపారుదల శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. పంటల విత్తనాలు సమయానికి వేయడానికి సహకారం, రైతులపై ఎండబారిన పరిస్థితుల ప్రభావం తగ్గింపు,అధిక దిగుబడి మరియు రైతుల ఆదాయం పెరుగుదలకు దోహదం పడుతుందని పేర్కొన్నారు. స్థిరమైన నీటి వినియోగాన్ని ప్రోత్సహించడంలో ముందస్తు సాగు ద్వారా తుఫానుల నుండి రక్షణ,సాగునీరు త్వరగా విడుదల కానుండటంతో, రైతులు ముందస్తుగా ఖరీఫ్ పనులు ప్రారంభించాలని కోరారు. దీనివల్ల పంట కాలం త్వరగా పూర్తయి, కోతల సమయంలో వచ్చే తుఫానుల ముప్పు నుండి పంటను కాపాడుకోవచ్చుఅని తెలియజేశారు . ముందస్తుగా విత్తనాలు చల్లుకోవడం ద్వారా ఎల్ నినో వాతావరణ మార్పుల ప్రభావాన్ని





తట్టుకోవచ్చుఅని,ఎరువులు మరియు విత్తనాలు సిద్ధంరామచంద్రాపురం మండలంలో ఈ ఖరీఫ్ సీజన్‌కు కావలసిన అన్ని రకాల విత్తనాలు, ఎరువులు పురుగుల మందులు సిద్ధంగా ఉన్నాయి. రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలి ఆయన కోరారు. వ్యవసాయ శాఖ సూచనల ప్రకారం రైతులు ఈ సీజన్‌లో దీర్ఘకాలిక పంట రకాలను సాగు చేయవద్దని హితవు పలికారు. తక్కువ లేదా మధ్యస్థ కాల పరిమితి గల రకాలను ఎంచుకోవడం ఉత్తమం. అన్ని ఈ సదస్సులు లో రైతులకు వివరించారు. పంట వ్యర్థాల్ని తగలబెడితే.. అందులో నుంచి గ్రీన్‌హౌస్ వాయువులు విడుదలవుతాయి. మీథేన్, కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్లు, నైట్రస్ ఆక్సైడ్, ఇతర హైడ్రో కార్బన్లు అందులో ఉంటాయి. వరిగడ్డిని కాల్చివేస్తే అందులో 70% కార్బన్‌డై ఆక్సైడ్, 7% కార్బన్ మోనాక్సైడ్, 0.66% మీథేన్ విడుదలవుతాయి. గడ్డిలోని నత్రజని నైట్రస్ ఆక్సైడ్‌గా వెలువడుతుంది. పొగ నుంచి వెలువడే కాలుష్యం ద్వారా క్యాన్సర్ కారకాలు వెలువడుతున్నాయని అనుమానిస్తున్నారు. ఊపిరితిత్తుల వ్యాధులు, ఇతర అనారోగ్య సమస్యలకు దారి తీస్తుందినితెలియజేసారు.

ప్రజాభూమి
జనరల్ 14
గురువారం 28, మే 2026

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

పేకాట, కోడిపందాలు వంటి జూద కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆగిరిపల్లి ఎస్సై శుభశేఖర్ హెచ్చరించారు. ఆగిరిపల్లి మండల పరిధిలోని ఒట్టిగుడిపాడు గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వారిపై పోలీసులు దాడి నిర్వహించి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.4,100 నగదు, మూడు బైకులు, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మండలంలో చట్ట విరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

## మహానాడు వేడుకలు ఘనంగా నిర్వహణ

### అభివృద్ధి, భవిష్యత్ ప్రణాళికలపై మంత్రి పార్థసారథి వివరణ



ప్రజా భూమి ప్రతినిధి–నూజివీడు

నూజివీడు నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో 10 క్లస్టర్లలో తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి నూజివీడులో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి, వివిధ ప్రాంతాల్లో జరిగిన మహానాడు కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహానాడు పార్టీకి పండుగలాంటిదని, రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్ తరాల సంక్షేమంపై ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తోందన్నారు. పరిశ్రమల స్థాపన ద్వారా యువతకు భారీ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. అభివృద్ధిని అడ్డుకునే వారిని ప్రజలే తగిన విధంగా సమాధానం చెబుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ కోదండరామాలయం నిర్మాణానికి రూ.3 లక్షల చెక్కు అందజేత.



ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు.

రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండలం ఆంద్రంగి గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ కోదండరామ దేవాలయం అభివృద్ధికి మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం రూ.3 లక్షల రూపాయల చెక్కును దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు. దేవాదాయ శాఖ ద్వారా మంజూరైన ఈ నిధులతో దేవాలయ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి వినియోగించాలని సూచించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు దేవాలయాలు ప్రతీకలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దేవాలయాలు ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు సామాజిక ఐక్యతకు కేంద్రాలుగా నిలుస్తాయని అన్నారు. శ్రీ కోదండ రామాలయం నిర్మాణం పూర్తయితే గ్రామ ప్రజలకు మరింత ఆధ్యాత్మిక వాతావరణం కలుగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం దేవాలయాల పరిరక్షణ, అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన ఆలయాల పునరుద్ధరణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, హిందూ ధార్మిక సంస్థల అభివృద్ధి కోసం మరిన్ని నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆకాంక్షిత మండలంలో ఆదర్శ కార్యక్రమం

- మానసిక ఆరోగ్య సేవలను జిల్లా వ్యాప్తంగా విస్తరించాలి
- ఆత్మనిర్భరతకు నైపుణ్య శిక్షణలే బాట
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి–విజయవాడ

ఇబ్రహీంపట్నం ఎంపీడీవో కార్యాలయంలో నైపుణ్య శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేసి, జీవనోపాధి సహాయాన్ని అందించే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ, ఈ ఆకాంక్షిత (ఖంజూఅతీఖ్అశీఅ ఎశ్రీశీఎ) మండలంలో కమ్యూనిటీ మెంటల్ హెల్త్ కార్యక్రమాలను అమలు చేయడం ఎంతో ప్రయోజనకరంగా ఉందన్నారు. కేవలం ఇబ్రహీంపట్నం, జి.కొండూరు మండలాలే కాకుండా జిల్లా మొత్తం మానసిక ఆరోగ్య కార్యక్రమం సేవలు అందించాలని కోరారు. మానసిక సమస్యలకు మందుల ద్వారానే కాకుండా నైపుణ్య శిక్షణలు త్వరగా కోలుకునే దానికి మనసు దృష్టి మళ్లించడానికి ఉపయోగపడతాయని, ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి లో ఏర్పాటు చేసిన =×ూజు సెంటర్ నందు అందించే శిక్షణలు కూడా వినియోగించుకోవాలని సూచిస్తూ, ఇది మానసిక ఆరోగ్యంపై ఉన్న అపోహలను, మూఢనమ్మకాలను తొలగించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

తదుపరి బేసిక్ టైలరింగ్ లో నైపుణ్య శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ప్రాజెక్టు లబ్ధిదారులకు రూ. 2,40,000 విలువైన తోపుడు బండ్లు, టీ స్టాల్, కూరగాయల వ్యాపారం, పండ్ల వ్యాపారం, ఫ్యాన్సీ వస్తువుల వ్యాపారం, టైలరింగ్ మెటీరియల్, వంటి జీవనోపాధి సామగ్రిని అందజేశారు.

డా. బొల్లినేని కీర్తి మాట్లాడుతూ, వాసవ్య మహిళా మండలి ద్వారా లివ్ లవ్ లాఫ్ ఫౌండేషన్ సహకారం తో 28 మంది సభ్యులకు జీవనోపాధి అవకాశాలు కల్పించామని తెలిపారు. వీటితోపాటు ప్రభుత్వం నుండి అందించే బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల రుణాలు కుటుంబాలకు ఎంతో ఉపయోగపడతాయని ఆమె పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం (ఇవీన్యూ) టీం జిల్లాలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో క్యాంప్ నిర్వహించడం ప్రాథమిక స్థాయిలోనే గ్రామ ప్రజలకు మానసిక ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంటాయని అది చాలా ప్రయోజనకరమని అన్నారు. ప్రాజెక్టు పని చేసిన రెండు సంవత్సరాలలో ప్రజల ఆలోచనా విధానంలో మార్పు వచ్చిందని, మూఢనమ్మకాలు తగ్గి ప్రజలు ఇప్పుడు ఆరోగ్య సేవలను వినియోగిస్తున్నారని ఆమె అన్నారు.

ఈ కార్యక్రమంలో పాలడుగు జ్యోత్స్న (ఎంపీపీ), డి. శకుంతల (ఎంపీడీవో), వై. వెంకటేశ్వర్లు (ఎంఆర్వో), డాక్టర్ ఆర్. రామారావు (ప్రాజెక్ట్ డైరెక్టర్, వాసవ్య మహిళా మండలి), వీఎంఎం వాలంటీర్లు, సపోర్టు గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

# త్రాగు నీరు సమస్యలపై అధికారులు దృష్టి పెట్టాలి

- కాజులూరులో త్రాగునీటి సమస్యలతో ప్రజలు ఆందోళన.
- నిమ్మకు నీరు ఎత్తినట్టు ప్రవర్తిస్తున్న అధికారులు.
- తీరు మారకుంటే జనతా వారిధి ద్వారా ఏకకాలంలో ఫిర్యాదులకు సిద్ధం.
- కోనసీమ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు.



ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు.

కాజులూరు మండలంలో మంచినీటి సమస్య తారాస్థాయిలో ఉందని దీనిపై సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి, యుద్ధ ప్రాతిపదికన మంచినీరు ప్రజలకు అందించే ఏర్పాట్లు చేయకపోతే, జనతా వారది ద్వారా ఏకకాలంలో బిజెపి తరఫున ఫిర్యాదులు చేయనున్నట్లు కోనసీమ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మండల కేంద్రమైన కాజూలూరులో పలువురు బిజెపి శ్రేణులతో సమావేశమై మండలంలో త్రాగునీటి సమస్యపై సుదీర్ఘంగా చర్చించారు. అయితే మండలంలో తాగునీరు సమస్య తారస్థాయిలో ఉందని దీనిపై అధికారులు సైతం నిమ్మకునీరెత్తినట్లు ఉంటున్నారే తప్ప ప్రజలకు సకాలంలో నీరు అందించే ప్రయత్నం మాత్రం చేయడం లేదని అసంతృప్తిని వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా త్రాగునీటి సమస్యను దృష్టిలో పెట్టుకుని కోట్లాది రూపాయలు తో పలు ప్రాజెక్టులు ఇంటింటికి కులాయి అనే పేరుతో చేస్తున్నప్పటికీ త్రాగునీరు అందించడంలో ఆయా చోట్ల అయితే మాత్రం అధికారులు నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని పేర్కొన్నారు . ఇప్పటికే జిల్లాలో పలుచోట్ల త్రాగునీటి సమస్యపై పరిశీలించమని ముఖ్యంగా కాజులూరు మండలం గొల్లపాలెం నందు భారీ ప్రాజెక్టు వినియోగంలో ఉన్నప్పటికీ ప్రజలకు అందించే త్రాగునీరు విషయంలో అధికారులు నిర్లక్ష్యం ద్వారా సకాలంలో మంచినీరు అందించలేక పోతున్నారని వీరబాబు ఆరోపించారు. గత రెండు సంవత్సరాలుగా త్రాగునీర విషయంలో తాను ప్రత్యేకించి అధికారుల దృష్టి తీసుకెళ్లినప్పటికీ అదిగో ఇదిగా అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప స్పష్టంగా త్రాగునీరు విషయంలో ప్రజలకు తృప్తిని ఇవ్వలేకపోతున్నారని ఆయన పేర్కొన్నారు. నిత్యం ఏదోచోట త్రాగునీటి సమస్యపై ప్రజలు గగ్గోలు పెడుతున్నారని ప్రధానంగా అధికారులు వేసవి దృష్టిలో ఉంచుకుని ఏ విధమైన ప్రత్యామ్నాయమా ఏర్పాట్లు చేయక పోవడం విచారకరమన్నారు. కాజులూరు మండలంలో పలు గ్రామాల్లో మంచినీటి సమస్యలపై అధికారులు తీరు హాస్యాస్పదంగా ఉందని వీరబాబు పేర్కొన్నారు. ప్రజల్లో ఇప్పటికే మంచినీటి సమస్యపై ఒక అలజడి మొదలైందని త్వరలో సమస్యను పరిష్కరించకపోతే మాత్రం కాకినాడ జిల్లా కలెక్టరేట్, అమలాపురం జిల్లా కలెక్టరేట్, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులకు, స్థానిక శాసనసభ్యులు వాసంశెట్టిసుభాష్ కి ,ఒకేసారి జనతా వారధి ద్వారా ఫిర్యాదులు పంపవలసి ఉంటుందని ఈ సందర్భంగా వీరబాబు హెచ్చరించారు.

# అట్టహాసంగా ప్రారంభమైన మహానాడు వేడుకలు

## క్లస్టర్ల వారీగా ఘన నిర్వహణ – ఏర్పాట్లపై మంత్రి పార్థసారథి ప్రశంసలు





ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

మండల కేంద్రమైన ఆగిరిపల్లి, కొత్త ఈదర గ్రామాలలో పసుపు పండుగగా భావించే మహానాడు వేడుకలు బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. చరిత్రలో తొలిసారిగా క్లస్టర్ల వారీగా అత్యంత వైభవంగా మహానాడు కార్యక్రమాలు నిర్వహించడం ఆనందదాయకమని తెలుగుదేశం మండల అధ్యక్షుడు నక్కనబోయిన వేణు తెలిపారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, యువనేత లోకేష్ పిలుపు మేరకు మంత్రి పార్థసారథి సారథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేపట్టామని పేర్కొన్నారు. ఆగిరిపల్లి పొన్నం కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పామర్తి నరసింహారావు, నక్కనబోయిన వేణు ఆధ్వర్యంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి, స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మహానాడు కార్యక్రమాలలో తెలుగు తమ్ముళ్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. సాయంత్రం మంత్రి పార్థసారథి మహానాడు ప్రాంగణాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానాడు కేవలం పార్టీ కార్యక్రమం మాత్రమే కాకుండా తెలుగుదేశం పార్టీ ఆత్మగౌరవానికి ప్రతీక అని, కార్యకర్తల సమన్వయం, క్రమశిక్షణ అభినందనీయమని తెలిపారు. ప్రతి వర్గంలో ఉత్సాహభరిత వాతావరణం కనిపించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టినేని శివరామకృష్ణయ్య, మాదల బుజ్జి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మిన్నంటిన 'మహానాడు' సంబరాలు... జనసంద్రంగా మారిన పసుపు పండగ



ప్రజాభూమి ప్రతినిధి–ఏటపాక

మహానాడు కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా 1875 క్లస్టర్ పరిధిలో జరిగింది. అందులో భాగంగా ఎటపాక క్లస్టర్ పరిధిలో ఎటపాక క్లస్టర్ ఇంచార్జ్ వల్లభనేని చందు ఆధ్వర్యంలో మరియు మండల పార్టీ అధ్యక్షులు బొల్లా పుల్లయ్య పర్యవేక్షణలో ఈరోజు అక్షయ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాలతో అంగరంగ వైభవంగా కోలాహలంగా మహానాడు కార్యక్రమం జరిగింది. ముందుగా దీప ప్రజ్వలన చేసి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి నాయకులందరూ నివాళులర్పించి కార్యక్రమాన్ని వర్చువల్‌గా ప్రారంభించడం జరిగింది.

నాయకులు మాట్లా డుతూ తెలుగుదేశం పార్టీ అనేది ఒక చరిత్ర అని తెలుగుజాతి అభ్యున్నతికై తెలుగుదేశం పార్టీ చేసిన కృషిని వివరించారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ నాయకులు ముప్పా శ్రీనివాస్ , వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వర రావు అన్నవరం పాలకమండలి సభ్యురాలు గోడేటి భగవతి , మాజీ జెడ్పిటిసి గోడేటి రవి కుమార్ , ఎటపాక సొసైటీ అధ్యక్షులు మాచి నేని రాజేష్ తెలుగు యువత నాయకులు నల జాల శ్రీకాంత్ చౌదరి , పాటి సంపత్ కో క్లస్టర్ ఇంచార్జ్ విజ్జగిరి రవితేజ మండల ప్రధా న కార్యదర్శి కనితి మధు , అరకు పార్లమెంట్ ఎస్టీ సెల్ నాయకులు పెనుబల్లి సాయిబాబు, మాజీ మండల అధ్యక్షుడు పుట్టి రమేష్ సీనియర్ నాయకులు కిలారు వెంకన్న మరియు 21 పంచాయతీల గ్రామ కమిటీ అధ్యక్షులు 42 బూత్‌లకు సంబంధించిన కన్వీనర్లు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## నెల్లూరులో మత్స్యకారుల మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి అచ్చెన్నాయుడు



ప్రజాభూమి ప్రతినిధి–అమరావతి

నెల్లూరు జిల్లా తీరప్రాంతంలో జరిగిన విషాదకర పడవ ప్రమాద ఘటనపై రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులు మృతి చెందడం అత్యంత బాధాకరమని పేర్కొంటూ, మృతుల కుటుంబాలకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బోగోలు మండలం, జువ్వలదిన్నె గ్రామ పరిధిలోని అలిచెర్ల బంగారుపాళెం హ్యాంలెట్‌కు చెందిన మత్స్యకారులు వేట కోసం సముద్రంలోకి వెళ్లిన సందర్భంగా ఈ విషాద ఘటన చోటుచేసుకుందని అధికారులు మంత్రికి వివరించారు. భారీ ఈదురుగాలులు, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా పడవలు ప్రమాదానికి గురైనట్లు తెలిపారు. సముద్రంలోకి వెళ్లిన ఐదుగురు మత్స్యకారుల్లో ఒకరు సురక్షితంగా తిరిగి రాగా, ఇద్దరు మత్స్యకారులు మృతి చెందినట్లు అధికారులు నిర్ధారించారు. మరో ఇద్దరు మత్స్యకారులు గల్లంతయ్యారని, వారి కోసం ముమ్మర గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. గల్లంతైన మత్స్యకారులను క్షేమంగా గుర్తించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు, జిల్లా అధికారులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తున్నారు. బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున ఒక్కొక్కరికి రూ.10 లక్షల నష్టపరిహారం అందజేస్తామని మంత్రి ప్రకటించారు. బాధిత మత్స్యకార కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారులు వాతావరణ హెచ్చరికలను తప్పనిసరిగా గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. ప్రమాదకర వాతావరణ పరిస్థితుల్లో సముద్రంలోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మరణించిన వారిలో తూపిలి బాలమురళి, కుమారి గోవిందు, కనిపించకుండా ఉన్నవారిలో తులసింగారి గణేష్, తులసింగారి రాజా ఉన్నారని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

# పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు మంజూరు

- ప్రతి కుటుంబం నుంచి ఒకరిని మాత్రమే పారిశ్రామికవేత్తను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- పరిశ్రమల స్థాపన వల్ల వచ్చే రాయితీలు పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- ఎస్సీ ఎస్టీ నిరుద్యోగ యువతకు పరిశ్రమల స్థాపనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి
- పారిశ్రామిక ప్రాజెక్టులకు భూములు కేటాయింపు అత్యంత ప్రాధాన్యంగా పరిగణించడం జరుగుతుంది
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి–చిత్తూరు

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తల నుంచి అందిన దరఖాస్తులకు పారదర్శకంగా త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటి సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఏకగవాక్ష విధానం కింద గడచిన త్రైమాసిక కాలంలో అందిన ధరఖాస్తుల పరిష్కారం, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహనికి వివిధ రాయితీల మంజూరు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్.. పరిశ్రమలు, ఫ్యాక్టరీస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, గ్రౌండ్ వాటర్, సాంఘిక సంక్షేమం, అగ్నిమాపక, ఏపీఐఐసీ తదితర శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహకాల మంజూరుజిల్లా స్థాయి ప్రీ–స్క్రూటిని కమిటీ ఆన్లైన్ ద్వారా అందిన క్లెయిమ్లను పరిశీలించి, మొత్తం 15 క్లెయిమ్లను మంజూరు చేయడం జరిగిందని, జనరల్ –12, ఓ బి సి–1, ఎస్సీ–2, కేటాయించడం జరిగింది. పరిశ్రమల స్థాపన వల్ల వచ్చే రాయితీలు పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి పేర్కొన్నారుఎస్సీ ,ఎస్టీ యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి గ్రామ మండల స్థాయిలో విస్తృతంగా పరిశ్రమల స్థాపన వల్ల వచ్చే సబ్సిడీ పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. ప్రతి కుటుంబం నుంచి ఒకరిని మాత్రమే పారిశ్రామికవేత్తను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని, త్వరలో నగిరి, పూతలపట్టు, జీడి నెల్లూరు నియోజకవర్గాలలో పలు పరిశ్రమల స్థాపనకు భూసేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారుమహిళలు, యువత, చిన్న వ్యాపారస్తులకి, వ్యాపార మార్గంలో తొలిసారి ప్రయత్నించే వారికి ఎక్కువ అవకాశాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సూరిబాబు, జెడ్ ఎం సుబ్బారావు, ఎల్ డి ఎం హరీష్, స్కిల్ డెవలప్మెంట్ అధికారి గుణ భూషణ్ రెడ్డి, డిఆర్డీఏ పిడి శ్రీదేవి, గ్రౌండ్ వాటర్ అధికారి గోవర్ధన్ రెడ్డి, డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ పెద్దిరెడ్డి,ఎస్సీ , ఎస్టి చాంబర్ నేషనల్ చైర్మన్ డేవిడ్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.